Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

Narasiṃhamu, Kūci

Vanavāsi

Yalamañcili, 1922

Record no. 458

నరసింహాము, కూచి

వనవాసి

యలమంచిలి, 1922

Record no. 458

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

నరసింహము, కూచి.

వనవాసి / కూచి నరసింహముచే రచింపఁబడిన తెలుఁగు నాటకము. - 2. కూర్పు.- యలమంచిలి : పార్వతీశ్వరాముద్రాక్షరశాల, 1922.

4, 100 p. ;19 cm.

Record no. 458

Narasiṃhamu, Kūci.

Vanavāsi / Kūci Narasiṃhamucē racimpam̐baḍina Telum̐gu nāṭakamu. - 2. kūrpu.- Yalamañcili : Pārvatīśvarāmudrākṣaraśāla, 1922.

4, 100 p. ;19 cm.

Record no. 458

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం.

పుస్తకము పేరు [illegible]

గ్రంథకర్త [illegible]

పుస్తకము సంఖ్య 9737

రాజారామ మోహనరాయ్ లైబ్రరీ ఫండు

వారి గ్రాంటుతో బైండింగ్ చేయబడినది.

[illegible]ము బైండింగు నర్సు[illegible] రెడ్డిగారి మేడవద్ద చీరాల.

శ్రీరామా. /

వనవాసి.

కూచి నరసింహముచే

రచింపఁబడిన

తెలుఁగు నాటకము.

9737

రెండవకూర్పు 1000 ప్రతులు.

Acc. No.

యలమంచిలిలో

శ్రీ పార్వతీశ్వరాముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

కాపీరైట్టు] 1922. [వెల 12 అణాలు.

శ్రీరామా.

పీఠిక.

9737

ఆంగ్లేయకవి యగు 'టామస్‌పార్నెల్' ఆంగ్లపద్యరూపముగా రచించిన 'హర్మిట్' లోనికథఁ దీసికొని, మనదేశాచారసంప్రదాయముల కనుకూలించునట్లు మార్పులు చేసి యీ 'వనవాసి' యను తెలుఁగునాటకమును నే వ్రాసినాను.

నాకు నాటకరచనాభిరుచిఁ గలిగించి నాప్రథమనాటకమగు 'రూపలత' కువలె దీనికిని దయతో నాందీప్రస్తావనలు వ్రాసిననామిత్రవర్యు లగు మ.రా.శ్రీ పానుగంటిలక్ష్మీనరసింహారావుపంతులుగారికి నాయనేకకృతజ్ఞతాపూర్వక వందనములు.

ఇందు రసమేమైన నున్నది గ్రహించి లోపములు మన్నింపుఁ డని విద్వాంసులఁ బ్రార్థించుచున్నాను.

పీఠపురము.
10-9-1918.

కూచి నరసింహము.

శ్రీరామ.

ఈనాటకమున వచ్చుపాత్రములు.

పురుషపాత్రములు.

1. పావకుఁడు—వనవాసి యగునొక యతి.
2. ధేనుకుఁడు—
3. ఇందుపాలుఁడు— } అరణ్యప్రాంతమందలి జానపదులు.
4. శంబరుఁడు—
5. దారకుఁడు—మనుష్యరూపధారి యగునొక దేవదూత.
6. యశోభాగుఁడు—ఇందుపురములోనియొక దంభదాత.
7. తుషాదుఁడు—మరుపురవాసి. మహాలుబ్ధుఁ డగుధనవంతుఁడు.
8. నారాయణశర్మ—తుషాదునియొద్దఋణము పుచ్చుకొనినవాఁడు.
9. ముక్తవర్మ—రంతిపురములోనియొక మహాధనికుఁ డగు భక్తుఁడు.
10. నముచి—
11. ముంజుకుఁడు— } ముక్తవర్మపరిచారకులు.

స్త్రీపాత్రములు.

12. పద్మిని—యశోభాగునిభార్య.
13. వసుంధర—తుషామనిభార్య.
14. మంజువాణి—ముక్తవర్మభార్య.

శ్రీరామ.

ప్రస్తావన.

నాంది.

శా. సత్యార్థం బెఱుఁగంగఁజాలక, మహా ◆ సందేహఖిన్నాత్ములై
వ్యత్యస్తం బగుబ్రహ్మసృష్టియనుచున్ ◆ భావించుకించిజ్జ్ఞులన్
శ్రీత్యంతప్రస్థితిపాద్యుఁ డీశుఁడు దయా ◆ ప్రోత్తకటాక్షాళిచే
నిత్యస్వీయపదాబ్జభక్తినిడి శాం ◆ తిం గూర్చి రక్షించుతన్.

(నాంద్యంతమున)

సూ—నటీ! అలంకరించుకొనుట యైనయెడలఁ ద్వరగరమ్ము.

నటి—(ప్రవేశించి, నమస్కరించుచు) "అలంకరించుకొనుట యైనయెడల" నని నాటకమర్యాదకొఱకంటిరి కాని మెడను బొందుతప్ప నా కేయలంకార మున్నది? అలంకారశూన్యతకు విచారమొందుచుండుట లేదు కానికట్టుకొనుట కొడలునిండగుడ్డయైన లేకపోయెనే యనియనుకొనుచున్నాను.

సూ—అయ్యో! చిన్నఁగులగుడ్డఁగూడఁ గట్టుకొంటివే!

సీ. తెల్లనియారూపాయఁ ◆ దిలకించుటకు మోము,
వాచ్చియుండనియట్టి ◆ వాఁడు లేఁడు
కొత్తవస్త్రంబులు ◆ కొనలేము పాపితవే
ధరియింపుమననట్టి ◆ నరుఁడు లేఁడు
పాలాస్త్రిపెట్టికై ◆ పావులాకాసంత,
కాగిదం బున్నట్టి ◆ ఘనుఁడు లేఁడు
రూపాయ కెదుసే ◆ రులనూక లీయంగ,
[illegible]జా వెప్పడననిసం ◆ సారిలేఁడు

గీ. సంచిలో మాత్ర లున్న[illegible] లేఁడు
[illegible]దస్తుస్తులు గలజమీం ◆ దారు లేఁడు

ధర్మపాలకుఁ డగుజార్జి ♦ ధరణిపతికిఁ
గైజరునితోడఁ గల్గు సం ♦ గరముకతన.

న—(నవ్వుచు) మీమాటలవలన నాకు నవ్వువచ్చుచున్నది.

సూ—నటీ! నవ్వేల? అతిశయోక్తి యనియా?

న—అతిశయోక్తి యనియే కాదు. అనవసరోక్తి యని- అపృష్టోక్తి యని.

సూ—నేఁ జెప్పినదానిలోఁ దప్పేమియు లేదే. ఒడలు నిండ గుడ్డయైన లే దని నీ వనఁగ, నన్నవస్త్రక్షామమూల మైనయుద్ధముమాట చెప్పితిని.

న—కాదు. అన్నవస్త్రక్షామమూల మైనపరమలోభివానిభార్యవేసము నే నీ రాత్రి యభినయింపవలసివచ్చుటచే నొడలునిండ గుడ్డయైన నాకు లేదంటిని. అంతేకాని మఱియొకటికాదు. ఆమె వేసము నేధరించి యుండఁగఁ బిలిచితిరి. మీరు పారిపార్శ్వుని బిలుతు రని నే ననుకొంటిని గాన, నటీవేషము వేయులేదు.

సూ—పోనిమ్ము. ప్రియురాలా! అప్పుడే వసుంధరావేషధారణ మొనర్చి సిద్ధముగ నుంటివా!

న—ఇది వేషధారణమో, వేషమారణమో! సిద్ధముగనే యున్నాను. అందఱుఁ గూడ సిద్ధముగ నున్నారు.

సూ—సంతోషమే. నాటక మింక శీఘ్రముగా నారంభింపవలసినదే. విద్యావంతులు, రసగ్రహణపాండితీమంతులునగుసామాజికులు, మననరసింహకవి ప్రణీతమగు ‘వనవాసి’ యనురూపకమును జూడ వేడుకపడుచున్నారు.

న—నరసింహకవి యనఁగ నెవ్వరు? మనము నలుగురైదుగురు నరసింహకవులను వినియున్నాము కదా! వారిలో నేనరసింహకవి?

సూ—శ్రీరామచంద్రపాదారవింద భక్తుఁడగునరసింహకవి.

న—అందఱు నట్టివారేమో? అపరిత్యక్తవస్తువుతో నానవా లెట్లు?

సూ—అలాగా? రామకృష్ణచరిత్రము నొనర్చి రాముని కర్పించుకొనినయానరసింహకవి. కలియుగకృష్ణభగవానునిచరిత్రమును రచించి రాముని కర్పించుకొనినయానరసింహకవి.

న—అలాగునఁ జెప్పుఁడు. రూపలత వ్రాసినవారా? ఆయన నెఱుఁగుదును. రూపలతలో రూపలత నభినయించినదానను నేనే కానా? కాని, అప్పుడు రూపలతను ; ఇప్పుడు కురూపయుతను.

సూ—అది శృంగారరసప్రధానము కావున నప్పటిజగ్గుతో నవ్వు డుంటివి. ఇది శాంతరసప్రధానము కావున నిప్పటితగ్గుతో నిప్పుడుంటివి.

న—ఇది యాయనరెండవనాటకమా?

సూ—ఔను. ‘పార్నెల్’ అనునొకయాంగ్లేయకవి సంక్షేపముగ వ్రాసిన ‘హర్మిట్’ అనుపద్యకావ్యమునందలికథను గ్రహించి యీయన విపులమగురూపకమును గావించినారు.

న—కాని, యీయన వ్యాసభట్టారకుని మాని, పార్నెల్ మహర్షికి భిక్షావందన మేలచేయవలసివచ్చెను?

సూ—పరిహాసమువలదు..

గీ. ప్రభుని గూరిచి, కవిఁ గూర్చి ♦ భక్తుఁ గూర్చి
పండితుని గూర్చి సన్న్యాసి ♦ వరుని గూర్చి
గురుని గూరిచి మృతుఁడైన ♦ నరుని గూర్చి
స్వల్పపరిహాసరచనయు ♦ వలనుపడదు.

న—క్షమింపుఁడు. తెలియ కటులంటిని.

సూ—మననరసింహకవి పీఠికాపురోన్నతపాఠశాలాప్రథమోపాధ్యాయుఁడు. ఈయన “పార్నెల్సుహర్మిట్” అనుగ్రంథము నెన్నిపర్యాయములో పాఠశాలలోని పైతరగతిబాలురకు బోధించినారు. దానిలోనియమూల్యమగు నీతిసారమును బాలు రింకను బాగుగాఁ దెలిసికొనుటకై, దాని ననుభవములోనికిఁ దెచ్చుకొనుటకై యీకథను దృశ్యప్రబంధముగా రచియించినారు.

న—అందువలన నీగ్రంథము బాలురకే కాని పెద్దల కనావశ్యక మని తేలుట లేదు గద!

సూ—ఉన్ను! మాట కడ్డువచ్చెద వేల? [illegible] ఈనాటకములోని నీతిని గవియే యిట్లు పాత్రముఖమున వెల్లడించినాఁడు.

సీ. అన్ని కార్యంబుల ♦ కాద్యకారణము స
ర్వేశ్వ రేశ్వరుఁడే, యైనన ♦ ట్లెఱుకపడక

యాతఁడు సర్వభూ • తాళిచర్యలచేతఁ
దనసృష్టికృత్యంబు • లొనరుచుకొనుఁ
బ్రబలద్వితీయకా • రణము లియ్యవి యని
చక్కఁగా నెఱుఁగుము • సంయమీంద్ర!
... త్రులఁ జేసియును దత్త...
దఖిలకర్మవల్లి • నాత్మలోక
గీ. పాలనకు వ్రతఁడనుకూల • పఱచుకొనును.
సజ్జనులకృత్యములుఁ గూర్చి • జారచోర
కృతము లౌదుష్క్రియ లేవు • సృష్టికార్య
...ఁ బొడ్వడి, యుపయుక్త • ము లగు నవియె.
గీ. వెజ్జిసం దేహములు మదిఁ • బెట్టుకొనక
...యాశు దృఢభక్తి ...బజలుభ • జింత్రు గాక!
ఏది యుక్తము నీకది • యాశ! చేయు"
మనెమనుముఖుల నగుఁగాక • ప్రార్థనములు.

దూర మాలోచించినయెడల మిగులసమంజస మెనసీతి యిది కాదని యెవరుచెప్పఁగలరు? మనపెద్దలగ్రంథములు బోధించునీతిపూర్వ స్థల భేదముల్లో నిర్ణీతయై యున్నదికాదా! అందువలన నీరూపకము సర్వజనసమాదరణీయమని నావిశ్వాసము. నీవు చెప్పినట్లు బాలురకే కాదు. విద్యాభ్యాసయోగ్యమైనబాల్యము మొదలు విపినవాసావస్థ— (సేవధ్యమున)

విద్యాభ్యాసయోగ్యమైన బాల్యముతరువాత విపినవాసావస్థ.

సూ—అదిగో! బావ, శ్రావకునిపాత్రము ధరించి రంగమునకు వచ్చి మాటలాడుచున్నాఁడు. రమ్ము—పోవుదము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

శ్రీ

రామచంద్రా!

వన వాసి

ప్రథమాంకము.

ప్రదేశము—అరణ్యము.

ప్రవేశము—పావకుఁడు.

పా—విద్యాభ్యాసయోగ్యమైన బాల్యము తరువాత విపినవాసావస్థ! ... దూరస్థలిచే యౌవనవార్ధకములుపోయినవి. ...

(1) సీ. దుర్వాసతోఁ దలి • తొలి దుష్కృతుల కాని
జట్టునవ్వల నోరు • లున్నట్టు లేదు,
వేషఁ బెట్టెదమ్మ • పెదవి ముద్దులె కాని
యనేకోక్షములు పీని • నంటలేదు,
కన్నతండ్రి! యని • కౌఁగిలించుటె కాని
యితరపరిరంభ • మెన లేదు,
చిన్ననాఁ డాడిన • చినుగుడాటలె కాని
యన్యమాజంటన • యాట లేదు,
గీ. బాల్యకలహంబులను సహ • పాఠిపాళిఁ
జేరి పైఁబడి గోళ్లతోఁ • జేసినట్టి

చెప్ప నక్కఱ లేదు కాని మతి త్రొక్కఁ జేయు
నితరమైనట్టి చిట్టంటు లేమి లేవు.

చిదానందగురువుగారియాశ్రమపవనము విస్తరించినది. ఇఁక భయము లేదు.

(2) ఆ. జీవయాత్ర నడిమి యాపవనపథ మతిని
పంకిలంపు జాడ బాట యొందు;
గండు నడపకుండ నావలి కేగిత్రి;
హర్తి గడచినట్టి పాటి [illegible]

ఏగితిని గాని; యెన్ని యో చిక్కులు పడి పడి; ... నరణ్యప్రయాణము ... ముందు ... మహానుభావులగు గురువుగారిట్లు సెలవిచ్చినారు గదా!

3 ఉ. "పావకు! పెద్దపట్టణము చూసి వనంబున కేగుచుంటి; దు
ర్భావపు మల్ల బాహ్యమష యపరికరంబని యెంచి, యెంచి దే!
నీ వెటు లంతరంగమును నిల్పెదో! లోపలి శత్రువర్గ; దు
ర్భావపు టాటలార్పనొక భక్తియె సాధనమం చెఱుంగుమా!"

అనుభవమునుబట్టి చూడఁగా, తియ్యనివాక్యము లన్నియు వేదవాక్యము లైనవి.

ఆ. కీరయుగళములును యశోకయుగళంబులు
హరిణదంపతులును నాటపక్షి యు
గములు గలిసి గురువు గారన్న యట్లీవ
నమున నేయున్నట్టి నములు చేసె.

ఆహా! ప్రశాంతమైన వనభూమి! ... [illegible] ... గాని శైత్యమేమి లేదు. [illegible]

ఓ సేవా! ... [illegible] ... తరంగముల చెంత దంపతుల బయలుదేఱెను. ఎప్పటికప్పుడు దేవదేవసాగరాంతమున ... పుట్టుచున్న ... ఏదేండ్లకుఁ జెక్కి కాంతి నందిన గురువుగారిచెంత ... సదానందమనుభవించు ... కొంటిని, గాని యీకాలిక్షుద్రబాధ యేమి? సద్గురుసేవాపదేశ ... కేనమిత్రి వేళాకళరింత!

5 క. అది ధర్మము గెల్చు ననియు;
నిది గెల్చు నధర్మమంచు, నెల్లజగతికిన్
గుదురఁగ బుణ్యంబని యది;
యిది పాపార్థినమెల్లయుల యని, నుమపుర్జా.

గీ. పావనగ్రంథబోధము ప్రజల యనుభ
వములఁ గాంచిన వ్యాఖ్యాస పడియు సార!
కుడియెడమపఱికి ... మయ్యు గుడియుఁ గాఁగ
వస్తువులు దర్శనీయులఁ జూ పట్టుపగిది.

వనవాసి నైననాకుఁ బౌరజనసంగము లేదు కదా! జానపదవృత్తాంతము లే యొక్క సమస్తలోక వృత్తాంతములు.

(ముగ్గురు జానపదులు ప్రవేశింతురు.)

... నుకుఁడు—మహానుభావా! మా క్షేత్రములు తమకుక్షులో నేసికొని ... ని చేయవలెను. (నమస్కరించును.)

... దుపాల్యుడు—మహాత్మా! ఈ క్షేత్రగ్రామణి తెచ్చినవుండ్లానాడగించి ... పాటు మనుగ్రహింపవలెను. (మ్రొక్కును.)

... చకుఁడు—మాయింటిది శ్రీ ద్వాభక్తులతోనల్లి నా చేఁబంపిన ... మీఁద దయనించి మమ్ము ... పవలెను. (మ్రొక్కును.)

మా—... కో! ... పంటలు ... మాత్ముఁడు ... ముగా ... [illegible] ... ! ఈ ... కొని ... [illegible]

యెదు. తలలు ముగ్గుబుట్టలవలె నున్నవి. శరీరము గడ్డమును బలిత పాండురములే కాని నల్లతువ్వెలమీఁద ముగ్గు చల్లినట్లుమాత్రము నున్నవి. మీశరీరము లప్పుడే యెండుఖర్జూరఫలములవలె ముడుతలు వడనున్నవి. నాదింకను గచ్చుచేసినచావడివలెనే యున్నది. మీచెక్కులధోముఖములై యున్నవి, నావింకను సడలలేదు.

ఇం — అనిమీయుకలాక బ్రహ్మచర్యవ్రతప్రభావ మని యనుకొనుచున్నాము.

పా — నిజమే! కాని మితాహారాదులు లేకున్న నాబ్రహ్మకూడ నిలువదు.

శం — మీవాక్యములకు, మీరన్నట్లు, మేము ప్రబలనిదర్శనములుగా నున్నాము.

ఇం — వాక్యమంటేఁ బట్టనపాఠశాలాబాలు రమోఘతరదృష్టాంతములు.

చ. ఇరువది రాకముందె యొక • యింతిని బెండ్లియాట, సంతతిన్
భారయుట, కంటియద్దములు • ముక్కుపయిన్నిలకొల్పుట, వెంట్రుకల్
నెరయుట, బజీర్ణ ప్రాంశువు గ • నంబడుట, టిన్నియు సంభవించు, నీ
వరుస నెలంగువారు వడి • ప్రాయమ్ముఁ బూతురో మూడరో కటా!

పా — నాగరకజనసంసర్గము నన్ను వదలినను నాకుమీసంగతి దప్పకున్నది. ధేనుకా! మీరందరు క్షేమముగా నున్నారా?

ధే — మిగిలినవారు.

పా — ఇట్లనుచున్నా వేమి? నీవంటియుత్తమున కేమికష్టము వచ్చినది?

ధే — రానికష్టము లేమియు లేవు. ఉన్న యొక్క కొడుకు నుసుఱులువాసెను. యాఱుమాసములవెనుక నిటకు వచ్చినప్పుడు మనవి చేసితిని.

పా — ఔనౌను. జ్ఞప్తికి వచ్చినది. శ్రీహరీ! శ్రీహరీ!

11 ధే — ఆ. పిలుక పోయె నంచు • విలపించుచుండఁగాఁ
జెట్టుమూలమే న • శించె నయ్యొ!
గేహదీప మైన • గృహిణి నన్నొడఁబాసి
కన్నప్రేమ, బిడ్డ • కడకుఁబోయె.

పా — వర్ణాశ్రమా! పరమయోగ్యుని కన్ని కష్టములు తెచ్చిపెట్టితివి?

ధే — వర్ణాశ్రమనిరీక్షకుఁ డాతుప్రాడనేవాఁడు పాపాత్ముఁడుగాని (పరమయోగ్యుఁడు గాఁడు! అంతటిలోఁ గూడ నాకష్టము లంతరింపలేదు.

12 ఆ. అన్న! యన్న! యంచు • నతిభక్తియును బ్రేమ
వఱలఁ, దాను రోగ • పడియు నాకు
నమగు లొత్తకుండఁ • బనుల కేగనిచ్చియు
సోదరుండు దివిని • జొచ్చె నయ్యొ!

దెబ్బమీఁద దెబ్బ! పెద్దవాండ్రయెదుటఁ గుఱ్ఱవాండ్రు కూలిపోవుట కంటెఁ గష్ట మేమున్నది! నాసంసారవిచ్ఛిత్తికే నవసిపోవుచుండఁ దమ్ముఁడు మాసపుచ్చి పోవుట, యతనిసంసారభారము నాయొద్దనే కుక్కట తటస్థించిన దేమి చెప్పుదును మహాత్మా!

పా — జగద్రక్షకా! యీతనికష్టపరంపరలు విన్నకొలఁది నాకడుపు దరికొని పోవుచున్నది. ధేనుకా! యింకఁ జెప్పుము.

ధే — అడిగిన దేదో సాంతముగాఁ జెప్పనిండు. మీరును, భగవంతుఁడును గాక మఱియెవరు నా మొఱ్ఱలు వినువారు?

13 గీ. చచ్చిపోయినసుతునకు • జాయ [illegible]
జనకు భావిసుఖంబులు • పనుపను నని
మండ నున్న ప్రశస్తగో • బృందములను
భూసురుల కేను దానంబు • చేసికొంటి.

పా — మంచిపనియే చేసితివి. దానికి [illegible] బనిలేదు!

ధే — లేదు. కాని

14 ఉ. ఇచ్చిన గోప్రకాండములు • నీల్గిన వారికి మేళ్లుగల్గునే [illegible]
వచ్చెనొ సేగి వేమఱుఁగ; • వానినొసంగిన వెంట దొమ్మచే,

వెం ౹ కటపంపరి.

ఇచ్చెను మందయెల్లఁ దొలి ♦ సంపద నిత్యమునాకు జప్తికిన్
దెచ్చి మనంబు నేచుటకు ♦ నిల్చెను జావక యేమధేనువుల్.

వానిపాలు పిదికి మీకిచ్చి యించుక పుణ్యము సంపాదింపవలె ననిచూచి
తినిగాని యాయుద్యమమును విఫల మయ్యెను.

పా—అయ్యో! నిన్నిప్పు డింటియొద్దఁ జూచువా రెవరు?

ధే—పరమాత్ముఁడు.

ఇం—ఇంత ధైర్యశాలి నెక్కడను జూడము.

శం—ధైర్యము లేకున్న నన్నియు కట్ల కట్లు నిల్చును?

ధే—అండజును దిగమ్రింగి చావక నిలఁబడినవానికి ధైర్యలోపమేమియు నుండ
దు. సాహసత్తమా! నాకాపాణ్మాతురుఁడుగూడఁ జూలఁడు. అతని
కాఱుగురుతల్లులే కాని నాకు మఱియిద్దఱు. గోమతల్లులేనపాలతల్లు
లేడుగురు. అన్నము పెట్టు వంటవలఁతి యొకతల్లి.

పా—బిడ్డలారా! మీస్థితి యెట్లున్నది?

ఇం—నేను నొకచింతలో మునిఁగియున్నాను.

15 గీ. పాపులెండటా యించుక ♦ బాధలేని
చా వెనయుచుండ, దీర్ఘ రు ♦ జాశ్రమంబు
సంది కనలేని మరణంబు ♦ నందె, నార్య
వినుత విమలచరితుఁడు నా ♦ జనకుఁ డకట!

శం—మాపాలి కొకరాక్షసుఁడు దాపురించినాఁడుగాని నాసంసారము సుఖ
ముగా సాగవలసినసంసారమే. అయిననేమి? దేవదొయుకకష్టము.
తప్పవ్యాక్యము తీసుకొని వచ్చి మాటపాత్యముతో వాఁడు నాకొంప
గుల్లచేసినాఁడు.

16 గీ. గుహాను గాఁపురముండి యీ ♦ గహనసవిధ
జానపదులను సదుపదే ♦ శములచేత
మీరు సుఖపెట్టుచుండ, నూ ♦ రూరఁ దిరిగి
కయ్యములఁ బెంచి కుశికుఁడు ♦ కష్టపెట్టు.

ధే—కూడెఱుఁగనివారైన నున్నారుగాని కుశికు నెఱుఁగనివా రీచుట్టుఁబట్ల
లేరు.

17ఇం— గీ. జ్ఞానసూర్యుఁడ వగునీప్రి ♦ శస్త్రబోధ
కాంతి,మాపైని బడకుండఁ ♦ గాలమేఘ
మట్టు లడ్డెను గుశికుఁ; డీ ♦ యంబుదమును
విరియఁగొట్టెడుగాలి గా ♦ న్పింప దకట!

పా—అయ్యో!అందఱుఁ గలిసి యతని నిట్లు దూఱుచున్నారేమి? సర్వరక్షకుని
సృష్టిలో నింతజనకంటకముగా నున్నవాఁ డెంతకాల ముండఁగలఁడు!

శం—సృష్టికర్త యున్నంతకాలము. అటు గానిచో సూర్యచంద్రులుండునంత
కాల మైన నుండక మానఁడు.

18ధే— గీ. సమ్మెటను గొట్టుకొలఁదిని ♦ సాఁగు నినుము
వెడఁదయగు నొత్తుకొలఁది న ♦ వ్వడపుఁబిండి,
యయ్యయో! దీర్ఘమగుచున్న ♦ దాయు వతని
కట్టె బాధితులౌప్రజ ♦ లిట్టుకొలఁది.

19 అఱువదిమైదువత్సరము ♦ లయ్యెను నిండిన, యౌవనాఢ్యు లి
ద్దఱుదినఁజాలునన్నమును ♦ దానొకఁడున్భుజియించుఁ; జక్కిలా
ల్గు లఱకఁ జక్కఁగానమలఁ ♦ గల్గును;బూర్వముగ్రుడ్డులాటలో
విఱిగినపల్లు గాక బిగి ♦ వీడవు తక్కినవజ్రదంతముల్

శా—యుక్తాహారవిహారములతో యువారోగ్యజవసత్వములు కాపాడుకొన్నాఁడు కాఁబోలు! దానికేమి?

శం—అట్లు చేసిన నాశ్చర్య మేమున్నది? యుక్తప్రవర్తకులకు దెబ్బలాటలోఁ బల్లువిఱుగుట యెట్లు సంభవించును?

20 సీ. పాపి దుండగముల ♦ వలవలయేడ్వని
సుకృతి యీపట్టుల ♦ నొకఁడు లేఁడు
వాఁడు కల్పింపని ♦ పత్రంబొకటి లేదు
కల్లలు వలుకని ♦ గడియ లేదు
నమ్మించి చెఱుపని ♦ నరసత్త్వముఁడు లేఁడు
చూఱాడి మ్రింగని ♦ సొమ్ము లేదు
వెదకి పట్టనియొక్క ♦ వెలిచవిచెలి లేదు
కదురని యంటురో ♦ గంబు లేదు
గీ. క్రూరుఁ డయి వాఁడు గూల్పని ♦ కొంప లేదు,
కితవచోరసురాపాయి ♦ వితతియందు
నితరదుర్జనపాళియం ♦ దతనిస్నేహి
తుండు గానట్టివాఁ డొక్క ♦ రుండు లేఁడు.

అయిన నేమి? మిలమిలలాడు మేనితో నలువదియాఱవయేఁట నిత్యనిషేకప్రియుఁడై యున్నాఁడు. ప్రజలకు వానియందు భయము పరమేశ్వరునియందైన లేదు. సమస్తవైభవముల శచీకాంతునితోఁ దులదూఁగుచున్నాఁడు.

పా—(స్వ) ఆహా! ఎట్లున్న దీప్రపంచపరిపాలనము! ఇక్కడ నిట్లున్నప్పుడక్కడమాత్ర మన్యథా యుండునా? అయ్యయ్యో! పుట్టినసందేహ మంతకంతకుఁ బుష్టమగుచున్నది గాని విచ్ఛిన్నమగుట లేదు. ఇంతవ

ఱకుఁ బరిశాంతిసుఖ మనుభవించుచున్న చిత్త మిప్పు డెంతక్షోభపడుచున్నది!

21 తటగతభూజము ల్నభము ♦ తారలు మున్నగు సృష్టియెల్ల వి
స్ఫుటముగ లోనఁ దోఁచుచెలు ♦ వుప్పరుడించెను తేటచిత్తమ
క్కట! యొకచాఁపలాయివడఁ ♦ గా, బెగడొందిక లంగుసీరము
ల్లొటుకలగుంటు చెందె నిపు ♦ డీవికటోత్కటసంశయంబునన్

ఈ పరిజావాక్యములు సందిగ్ధములో నాపూర్వపుజ్ఞానము సందిగ్ధమో యెట్లు తెలిసికొనఁగలను?

22 క. కాసారంబులఁ దలక్రిం
దై సర్వప్రతిఫలనము ♦ లగపడునుగదా!
యీసృష్టియు నామానస
కాసారములోన నట్లె ♦ కనఁబడెనేమో!

సత్యాసత్యములు స్వయముగాఁ బోయి స్వానుభవమునఁ బరీక్షించి తెలిసికొనవలెను. అంతవఱకుఁ జిత్తస్వాస్థ్యసుఖము సున్న. ఇంద్రియనిగ్రహము కష్టసాధ్యమైనది గాని యీసందేహనివారణ మసాధ్యమేమో! (ప్ర) బిడ్డలారా! నేనొకసారి మరలఁ బ్రపంచము చూచి వచ్చెదను.

ధే—ఒకసారి యనుభూతమైనదానిని మరలఁ జూచిన లాభ మేమి?

ఇం—పావనమై పరిజారంజకమైన యీగుహ కొంతకాలమువఱకుఁ బాడువడవలసి యున్నది కాఁబోలు!

శం—ఈకులిక పురాణము నేవిప్పక పోయిన నీవిరాగవిపత్తు మాకుఁ దటస్థించక పోవునేమో గదా!

శా—ధేనుకా!

ఉ. చిన్నటనాఁడు గాంచుటను ♦ సృష్టిరహస్య మెఱుంగనైతి నేఁ
డిన్నగ; నిప్డు దానిఁ గని ♦ తృప్తినిగాంచఁగ నెంచుకొంటి; వి
ద్వన్నుత దివ్యభావకలి ♦ తంబగు కావ్యము చిత్రపాకమున్
గన్న వయస్సున న్గనినఁ ♦ గాని రసానుభవంబు గల్గునే?

ఇందుపాలా!

గీ. ఎంతకాలమొ వ్యాఘ్రాది ♦ జంతువులకు
నునికిపట్టగునీగుహ ♦ నుంటి నేను,
గుశికువలెఁ గాక, దీనిని ♦ గొన్నినాళ్లు
వీడి వాని కొసంగుట ♦ పాడి గాదె?

ఇం—అయ్యయ్యో! మమ్ముఁ గుశికుపాలు చేసి గుహను గహనసత్త్వాలపాలు చేసి పోవఁదలఁచుకొన్నారా! శిష్యులు సమర్పించు ఫలాదులతో నుండు గహ్వరము క్రూరమృగఘాతము లైనసాధుజంతువుల కళేబర ఖండములతో మరల నిండియుండుటకు నోఁచుకొన్నదా?

పా—ఇక్కడనుండి మాత్రము మిమ్ముఁ గుశికుబాధనుండి రక్షింపఁగలిగితినా? ఈయెడఁబాటుఁ గష్టము మనకందఱకు సమమే. దైవకృపవలన కార్యము నెఱవేఱిన, శీఘ్రముగాఁ దిరుగ వచ్చెదను.

శంబరా!

క. ఇం దీవు వచ్చి కుశికుని
చందం బెఱిఁగించు మున్నె ♦ సందేహార్తిన్
జెంది, తలకొంటి శాంతిం
బొందుటకై నేఁ బ్రయాణ ♦ మును జేయంగన్.

కనుక దానికి నీవు కారణమని దుఃఖింపఁగూడదు.

శం—మీశుభదర్శనము శీఘ్రముగా మాకుఁ దిరుగ లభించునట్లు భగవంతుఁడనుగ్రహించునుగాక! (అందఱు నిష్క్రమింతురు.)

శ్రీ

రామచంద్రా.

వనవాసి.

ద్వితీయాంకము.

ప్రదేశము—అరణ్యమార్గము.
ప్రవేశము—పావకుఁడు.

26 సీ. కెంజడ లట్టిన ♦ కేశభారంబుతోఁ
దొమ్మంట వెలుఁగ ♦ డమ్ముతోడ
నొడలిపై వలెవాటు ♦ యోగపట్టంబుతో
నల్లాఘునిమంగావి ♦ యంగితోడ
భూతలేపనసిత ♦ ముఖమండలంబుతోఁ
గేలను రుద్రాక్ష ♦ మాలతోడఁ
గక్షంబునను గ్రాలు ♦ కకపాలతో యతి
తతి కగుపాట్టిలా ♦ తాముతోడ

గీ. నడవి నెంతయుభులతో నొక్క ♦ యడవి మొకము
నోజ నే నెల్లప్రియమ్మురు ♦ చుంటి నిప్పు!
మంత్రఁగాలము కొంతిగు ♦ మోంతరమున
[illegible] దు ♦ క్షంకనొదము?

సంతోషానివృత్తి యైనవో, బడిసపాట్లకు దగినఫలము లభించును. అహో!

గీ. సదమలబ్రహ్మచర్యని • ష్ఠాగరిష్ఠ
కలన, మితపానభుక్తుసు • ప్తుల, సజప
మెంతజాగ్రత్తతో నున్న, • నీశరీర
ధర్మమునకు నడబడ్డతిక • తప్పదయ్యె.

జాతరలోని ప్రమోదము. ఓహో! వనశోభ! ఏమిచిత్రము!

గీ. చెందిరపుటందమునఁ గను • విందుసేయు
చరణసముదయపూర్వది • శాభ నొప్పు
నలయడవిగుజ్జుఁ లేమామిడి • నిలువుఁదోసుగు
తలిరుటాకులనో కల్గు • నలరుగమినో!

ఆముద్దుగున్న పేరేమో! ఎవ రెఱుఁగుదురు?

ఆ. తల్లిపాలు లేవు, • తలయంట్లు లే, వూయ
లలును బొట్లుఁ గాటు • కలును లేవు;
నామకరణవిధి నో • నర్చుట కీవన
వృక్షశిశుచయమున • కెవరు గలరు?

కింకిణీక్వాణములవలె. నాచెట్టుపై నున్న పిట్టలరుతము లెట్లు
చున్నవి! కాని

చ. మెలికలుచుట్టుకొంచు మెయి • మేఁగదియించిసితప్రసూనమం
జులబహుళస్మితంబులను • జూచుచు నిన్నలరించి నీదుకౌఁ
గిలి విడఁజాల దాలతిక • గట్టియు, నీపయిప్రేమ! నీగతిం
గలకలనవ్వ దేల నతి • కై విలపింపవె వృక్షరాజమా!

ఇదిగో! ఇదొక వింత!

31 ఉ. పండిగ రత్నభూషణవి • తానపరిష్కృత లౌనువాసినీ
మండలి యుండ, వారి నను • మన్గతభర్తృక, నిష్కలాపమై
ముండితశీర్షయై నిలుచు • పోలిక, సుందరభూజమధ్యమం
దుండెను బోడిగుట్టఁ గన • నుమ్మలికంబును నవ్వవచ్చెనున్.

ఈపూ వేపూవో! చేయెత్తుకొఁడతో, బుష్పము పైకెత్తిచినది! ఓపుష్ప
నిమూజమా! అంజలిఁ బట్టి పైకెత్తి దేవునా ప్రార్థించుచున్నావ? నీ
కేమి కావలెను? విపరీతప్రపంచాధిపతిని వేఁడుచున్నావు, వెఱ్ఱివానవు
సుమా!

32 ఆ. అక్షిపర్వమైన • యందంబు గలదు నీ,
కది ప్రశంసపకుండ • నవనినుంచు
నల్లు చేసె నేని • యంతియ చాలును,
గ్రొత్తదీయఁ డన్న • గోము వలదు.

జగత్పితా! దయాసముద్రా! నీసృష్టిలో నెన్నెన్ని చిత్రవిచిత్రము
లగపడుచున్నవి! కాని వాని రూపుమాపుటవలన నీ కేమిలాభమయ్యెనో?

33 సీ. పువ్వునవ్వులు నవ్వు • బొండుమల్లెను జూచు
చుండఁగా నూతెంద్లు • నిండనేల?
సిగ్గుకెంపులు చెంప • చెలువఁ బోలుగులాబి
చిటికలో వాడి న • శింపనేల?
బహువర్ణబర్హశో • భాయుక్త మగు కేకి
కూళబోయనికోలఁ • గూలనేల?
చక్కెరపలుకుల • శారికాకీరముల్
పడి బిడాలమునోట • పడియనేల?

గీ. కనులు దిరిగెడు నున్నతి ♦ గలగజంబు
హరికిశోరంబుచే మృతి ♦ నందనేల?
సుందరాంగులు ధీయుతు ♦ ల్సుగుణమణులు
చిన్ననాఁటనె పెద్దలఁ ♦ జేరనేల?

అన్యాధీనకము లగువాని కనంతమైనయాయువును, మనోహరమైనదాకి మాటలో మరణమును గదా!

34 ఆ. ననిచి పూచి కాచు ♦ నఱికినకొలఁదినీ
బొమ్మజెముడు; దాని ♦ పొంతఁ గమ్మ
తావి చిమ్ముతీఁగ ♦ తాఁకుట తడవుగాఁ
గంది చచ్చు నేమి ♦ కారణంబొ!

త్రిలోకాధినాథా! నీవిపులసృష్టిలో శాశ్వతనివాసమునకై సుందరవస్తులకుఁ జోటే లేకపోయెనా? లేకున్నచో నింతభూమి సృజించినమహానుభావుఁడ వీకిఁ గొంతప్రదేశము కల్పింపలేకపోయితివా?

35 ఆ. చేయుకుంత తృప్తి ♦ సేయుమి నది మాపి
వెండి దాన మఱొక ♦ కుండ సేయు,
మండకుంభకారు ♦ చందంబునను నీవు
సృష్టి చెఱిపి సృష్టి ♦ చేయుచుందె?

తల్లిదగ్గఱ కోటరములోఁ దనయునితనునిర్మాణము? ఓ! అనంతబ్రహ్మాండభాండనిర్మాత వగుకుంభాలచక్రవర్తికి నీకుఁ గ్రొత్తమట్టి యేదొరకదా! ఊహించినకొలఁది నున్న మనస్థైర్యముకూడ సడలిపోవుచున్నది. చిక్కుపడిన బ్రహ్మసూత్రము సవరింపఁజూచినకొలఁది ముళ్లుపడునట్లు, సందిగ్ధమానసమును శాంతిపఱుపయత్నించుకొలఁది సందేహములు పెక్కులగుచున్నవి.

నాబడలిక వాపుకొనుట కిది మంచిప్రదేశము. సృష్టికర్మమును దెలుపుటకు వేదాంతులకుఁ జక్కనిదృష్టాంతమును బ్రసాదించినయోవటభూజమా! నీఛాయ నే నించుక విశ్రమించెదను.

36 గీ. తృప్తిలేనట్టినృపురాజ్య ♦ తృష్ణవోలె
నెడ తెఱపిలేనిపిసినారి ♦ గడనవోలె
బారలను జాఁచి యూడల ♦ బలముతోడ
నెంతదూరము వ్యాపించి ♦ తే! వటంబ!

క్రింద నొకగడ్డిపరకైనను బెరుఁగనీయనిమహాత్మురాలవు నాకు నిలువనీడయిచ్చెదవా? అట్లనుట యపచారము.

37 మ. గృహదానాతిథిసత్క్రియానిలయమ ♦ న్కీర్తి న్సమార్జింపఁగా,
బహుచిత్రోడవిహంగపాళులకు నీ ♦ పై నున్కిపట్టిచ్చి, నీ
వహిభూతాళికిఁ గూడ నాదట శర ♦ ణ్యంబౌదు, న్యగ్రోధభూ
రుహమా! యింకొకపేదప్రాణిపయిఁగా ♦ రుణ్యంబు రాకుండునే!

ఏనుఁగుతొండములవలె వ్రేలాడునీయూడ లేమి! అల్లిబిల్లిగా నల్లుకొని యనంతవిచిత్రాకారములు గలయీవేరు లేమి! ఇన్ని లంగరులతోఁ శాఖలఁ బట్టుకొని పాదుకొన్నయీపెద్దనావను మహాబలుఁడుమాత్ర మేమి చేయఁగలఁడు?

వనకుటుంబమున కంతకు నీమఱ్ఱిచెట్టే వయోవృద్ధునివలెఁ గాన్పించుచున్నది. ఓమహావృక్షమా! నీకన్నులముందటఁ బుట్టినయెన్ని తురాయిపిట్ట, లెన్ని పచ్చనిలపురిసెమలినక్షకు, లెన్ని సుందరకురంగము, లెన్ని గాననాస్థానగాయకులగుకోకిలలు, చచ్చిపోయెనవో చెప్పఁగలవా? రాలిపోయినవాయాకులుఁ బండ్లు నెన్నో యన్ని [illegible] వచ్చును. నామనస్సులోనిసంశయము లెన్నో యున్నియని నేననుకొనుచున్నాను. ఎట్లైన నేమి, నీక్రిందఁ గొంతసేపు కూరుచుండి ప్రయాణ

శ్రమ మపనయించుకొనెదను.

గీ. వెనుక విదళించి సందేహ • వితతినెల్ల
నంచితజ్ఞానభిక్ష ర • క్షించినావు,
మరల దివి వీడి, వచ్చినా • మనసు కుదురు
ఫలుకు మిపు, ఓ చిదానంద • గురువరేణ్యా!

(అని మ్రొక్కి కూర్చుండును.)

(దారకుఁడు ప్రవేశించి)

మహాత్మా! నమస్కారము.

పా—(స్వ) దీవింతునా! దివ్యతేజమునకు మ్రొక్కుదునా? (ప్ర) ఊఁ లెమ్ము. వర్షము లేనియీయకాలపు మెఱుఁగిక్కడ నెట్లు పడినదో!

దా—మెఱుఁగుమాట లేమికాని, చిదానందా! యని చెవులు చిల్లులువోవ నఱచిన యాక్రందమే యుఱుము. ఎడతెఱపిలేక కాఱుచుండు నీ బాష్పములే వర్షధారలు. ఏకాకిగా నున్నమి మ్మెవరిప్పుడు బాధపెట్టినారు?

పా— ఆ. నిమ్మపండుచాయ • నెమ్మోముననును, గుటి
లాలకములకప్పు • టంగమునను
ప్రేమలూరఁ జేయు • నోముద్దుబాలక!
బాధకములు బుద్ధి బైట లేవు.

దా—అంతకాలము గడచినయతీంద్రుఁ డడఁగింప లేనియంతశ్శత్రు వెవఁడో?

పా—ఒక్కఁడు గాఁడు, పెక్కురు. సందేహపరంపర. సృష్టియసందర్భము. ఏమని చెప్పుదును?

దా—ఏదో యొక్కటి సెలవిచ్చెదరా? నేఁ గూడ వినెదను.

పా—ఆ! వినునోపిక యున్నఁ గాకలసినన్ని! ఇప్పుడే యుదయించుచున్న సందేహము చెప్పుదునా?

దా—మంచిది!

పా—కోదకీశబళనోద్ధతితో నున్నయాదయ్యాపుఁజెట్టేమి? దానికడుపున నీ చిన్నపగడపుఁబూస యేమి?

ఇది యిట్లుంచి యటు చూడుము. ఆకుల నోడలు గప్పుకొని క్రీడావినమ్రితలతో ఆగుమ్మడితీఁగ యెట్లు ప్రాఁకుచున్నది! దృష్టిదోషము తగులునేమో యని తల్లి తనయాకుఁబచ్చచీరచెఱఁగుమఱుఁగున దాఁచుకొన్న యాముద్దుబిడ్డను జూడుము. ఆబ్దికమునుండి యప్పుడే లేచినమృస్మరబ్రాహ్మణాని బానకడుపు వసి జ్ఞప్తికిఁ దెచ్చుచుండుటలేదా? ఆహా! సర్వజ్ఞునివివేక మెంతస్తవనీయము! మఱ్ఱికి మణిపూస! గుమ్మడికిఁ గుంభసంతతి!

దా—యతివర్యా! మీకు వచ్చినబాష్పములు పరితాపబాష్పములు గాక, హాసబాష్పములుగ నున్నవే!

పా—కొన్ని యవ్వి, కొన్ని యివ్వి.

దా—మఱ్ఱిచెట్టునుండి గుమ్మడిపండు రాలిన మనపని యేమగునో!

పా—శిరస్సు భిన్నమగును.

దా—దానితో నందుజనించిన సంశయములుం గూడ విచ్ఛిన్నములు గావా?

పా—కుమారా! వయసునకు మీఱినప్రజ్ఞాసంపత్తి నీమాటలలో నగపడుచున్నది. ఇంత తేజస్వంత మగుదేహములో నజ్ఞానతిమిర మెట్లుండును? నాయనా! నీపేరేమి?

దా—దారకుఁడు.

పా—దారకుఁడవు గావు. బృందారకుఁడవు. సంశయవిదారకుఁడవు. నీ యూరేది? ఇచటి కేల వచ్చితివి?

దా—ద్వారక మా గ్రామము. పూజ్యు లగుతండ్రిగారి లోకవనిమిత్తఁ బంపఁగా నిటు వచ్చినాను. తమనామధేయము?

పా—పావకుఁడు. నీగమ్యస్థానము?

దా—అది చెప్పుటకిప్పుడు వీలు లేదు,

పా—నాయొద్ద కేల వచ్చితివి?

తా—నే నటుపోవుచుండఁగాఁ జిదానందగురువరేణ్యా! యను నార్తరవము వినఁబడినది. అదేమో కనుఁగొందమని శబ్దమునుబట్టి యిటకు వచ్చితిని. మీ రెటకుఁ బోవుచున్నారు?

పా—ప్రపంచమును జూచుటకు.

తా—ఇదివఱ కిన్నియేండ్లనుండి చూచినప్రపంచము చాలదా? ఈవార్ధకతీర్థయాత్రలేల?

పా—ఇంతదాఁకఁ జూచినది విపినప్రపంచము. ఇప్పుడు చూడఁదలఁచుకొన్నది విచిత్రనాగరకప్రపంచము.

తా—సామాన్యముగా బుద్ధిమంతులైనమనుష్యులు పట్టనములందుఁ బ్రవృత్తిమార్గములలోఁ బూర్వవయస్సు గడపి యుత్తరవయస్సులో నివృత్తిసుఖమునకై వనవాసము చేయుదురు గాదా!

పా—ఔను. నాది యామార్గమునకు వ్యత్యస్తమైనది. నివృత్తినుండి ప్రవృత్తిలోనికి దిగుట కిదిక్క మారినసందేహములే కారణములు. ఓ! దారకబాలకా! పూర్వము సైన్య, సుగ్రీవ, మేఘపుష్ప, వలాహకములను నాల్గువశముచేసికొని శతానందమును దారకుఁడే కదా తోలినవాఁడు. నీవును దారకుఁడవే కనుక ఒకానొకదుష్టసందేహాశ్వములు వానిమనసువచ్చినట్లీడ్చుకొనిపోవుచున్న యీరథమును గడపి చింతలఁ గడతేర్చి నామనోరథము నెఱవేర్పుము.

తా—అనఁగా మీకుఁ బ్రయాణములోఁ దోడుగా నుండుమన్న మాటయే కాదా? అట్లే చేసెదను. వృద్ధపరిచర్య బాలురకు శ్రేయస్కరము.

పా—దీర్ఘాయుష్మంతుఁడవు! నిన్నుఁ జూచుటతోడనే నాశ్రమలన్నియుఁ బటాపంచలైనవి. సంతోషముగానున్నది. కాని—

తా—'కాని' యేమి?

పా— గీ. శస్త్రసునసోమనోజ్ఞలాం ♦ ఛనవితాన
పూత మానీదుచిన్నారి ♦ లేఁతవయసు
శాశ్వతంబుగ నుండక ♦ చచ్చుముదిమి
బారి దిగజారుననియేమొ ♦ వచ్చు నాకు!

తా—మీకుఁ గాని నాకుఁ గాదు. మీవలె వయోవృద్ధుఁడనై పండితులచేతవంది సర్వజనాదరణసౌఖ్య మనుభవించు టెప్పుడుందునా యను తహతహతో నేనున్నాను. లేచి పోదమురండు. ప్రయాణము చేయుచుఁ బ్రసంగము సాగించుకొనవచ్చును.

పా—సరే! (నడచుచు) దారకా! వార్ధకమునకై తహతహపడు వెఱ్ఱియుఁ గలఁ డుండునా?

తా—వీఁడున్నాఁడని తెలిసికొంటిరిగదా! నావయసులో నున్నవారికనులు పెట్టికొని చూడుఁడు. మీకు జ్ఞప్తిలో లేదు కాని మీరుమాత్రము కొన్నాళ్ళట్లుండలేదా! ఉండకున్న నీజడలు గడ్డము కావిగుడ్డలెట్లు వచ్చినవి?

పా—(స్వ) ఈతనివ్యుత్పత్తి లోకాతీతముగ నున్నది. ఇట్టిసాంగత్యము మహాభాగ్యము. (ప్ర) వార్ధకములో బాల్యావస్థయే మంచిదనితోఁచునే!

తా—బాల్యములోఁ బెద్దతనము మంచిదని తోఁచినట్లే.

సీ. తిండి లేదని పేద ♦ తికమకలాడును
దిన తృప్తి లేదని ♦ ధనికుఁ డేడ్చు
కాన లేదని బ్రహ్మ ♦ చారి తల్లడమందుఁ
భార్య కంటకమని ♦ భర్త మూల్గు,
సంతతేది? యని యర్థ ♦ వంతుఁడు విలపించుఁ
గాసేల యని బిచ్చ ♦ గాఁడు వనరు,

నుద్యోగి తెలిపిలే ♦ దో! యని మొఱపెట్టు
నుబుసుపోదని నిరుద్యోగుఁ డడలు,
ఆ. వేయివాఁడు రెండు ♦ వేలవానిని జూచి,
మొగముసౌరుదాని ♦ మగఁడు, బొమ్మ
పొంగుబెమ్మెలాఁడి ♦ పురుషుని జూచి, ని
ట్టూర్పులూర్చుచుండు ♦ రుసిఱి యుసిఱి.
గీ. అర్థపూర్ణుఁడు భూమి లే ♦ దనుచుఁ బొక్కు;
భూవిశాలుఁడు ఋణభార ♦ మునను గ్రుక్కుఁ;
గొడుకు లుండినఁ గూఁతుల ♦ కొఱకు వంత;
కూఁతు లుండిన నల్లుగ ♦ కొఱకుఁ జింత.
గీ. కలది యెప్పుడు సుఖకారి ♦ గాదు భువిని;
లేని దానందదాయిగాఁ ♦ గానిపించు;
వారుఁ గోరనిమనుజుఁ డీ ♦ మహిని లేఁడు,
చూడఁ దృప్తాత్ముఁ డొక్కఁడే ♦ సుఖ యతీంద్ర)

పా—కుమారా! చక్కని మాటలే యాడినావు, కాని తృప్తికి నతృప్తికి జీవించి యుండినఁగదా యవకాశ ముండుట?

దా—జీవనము లేకేమి?

పా—అయ్యో! అల్పాయుష్యు లెంతమంది! వారు చచ్చినపిమ్మట—జీవనము—అదే సందేహము.

దా—మరణానంతరజీవనము.

పా—జీవననాశమే మరణమైనయెడల, మరణానంతరజీవనము మరీచికాంతర జీవనమువలె నభావపదార్థము గాదా?

*

దా—మరణానంతరస్థితి తత్పూర్వము తర్కించుట కెట్లు వీలుపడును? మరణించుదాఁక నోపిక యైన నుండవలెను. పెద్దలు చెప్పినమాటయందు విశ్వాసమైన నుండవలెను.

పా—వారు చెప్పినదియు మరణపూర్వమే కాదా?

దా—కౌను గాని, యామాటలు జరామరణరహితుఁడు వారిచే బలికించినవి కావచ్చును. పనికిమాలినప్రసంగములు కట్టిపెట్టి, మీ రెక్కడకు దృష్టిఁదలఁచుకొంటిరో యక్కడకుఁ ద్వరగా వెళ్లుదము రండు.

పా—మంచిది, అజరామరణరహితుఁడో, నీవో, యెక్కడ కిచ్చకొనిపోయిన నక్కడకుఁ బోదును. ఇది యేదో గొప్పమహాపాంతారణ్యముగాఁ గన్పట్టుచున్నది.

ఉ. ఇంతకుఁ బూర్వ, మేఁ గనిన ♦ యెల్లమెకంబులు మేఁతలాఁపి, న
న్నింత స్మృగంబు మాడ్కిఁ గని ♦ నిల్చె నొకింతయు భీతిఁ జెంద; కీ
ప్రాంతను మేయుజంతువులు ♦ వోయెడుఁ బర్విడి మాచునంతనే!
యెంతటివైరియో మనుజుఁ ♦ డిక్కడి ముగ్ధమృగాళి కక్కటా!

దా—గతికకుఁ గంధమున్న, ముగ్ధమృగములకుఁ గూడ మనుష్యుని యపకీర్తి తే వచ్చును.

పా—దానికి దీనికి భేదమున్నది.

శా. దూర్వాపత్త్రములు గ్రసించిరియొ, ఫల ♦ స్తోమంబు భక్షించిరో
పుర్వల్మీకము మ్రింగిరో, మాంసము న్దినిరో, యె ♦ ప్పుల్లానికియో
[కాల మీ
యుర్విం ద్రక్కినజంతువు ల్గడప, నయ్యో! నిర్ణయామస్థితి
న్సర్వంబు న్గబళించు మానవుని జ♦న్మం బెట్టిజన్మంబొకో!

దా—సర్వజనులను క్షణములో దిగమ్రింగు రోగములు, సంగ్రామములు, భూకంపములు మున్నగు విప్లవములున్నవి—వేఱిలు పెట్టి మా పుణ్యసీబల్లులేమి?

ప్రొల్లనాసక్తి షాళిపత్రిక మీఁది పద్యగానానుమంతరి కల్లుకొనకపై పక్షేదతో వ్రాసినయక్షరము లెట్లున్నవో చూతుము.

పా— చదువుము.

పా—ఇంధుపురపూర్వము. యశోభాగ్యుడు—వ—చ ; ని—ప్ర—ని ; అ—జ—పా—

పా—ఇందుపురమున కిది త్రోవ యగునే—అక్షరసమూహ్నము మేమి ?

పా—అది మంత్రసిద్ధు లగుతమవంటివారే చెప్పలేనప్పుడు నే నెట్లు చెప్పఁగల నుఁ? ఈదారి నెదురుపడువారెవరినైన నడిగి తెలిసికొందము, రండు.

పా—ఇదిగో! ఎవరో యిటువచ్చుచున్నారు. అయ్యా! ఇందుపుర మెంత దూర మున్నది?

పాంథుడు—(ప్రవేశించి) ఎంతో దూరము లేదు. ఆచెట్లయావలిదే యిందు పురము. మీరక్కడకే పోవుచున్నారా యేమి?

పా—ఆ.

పా—ఎవరింటికి వెళ్లుచున్నారు?

పా—మాకాయూరు క్రొత్త! ఎవరైన నిద్దఱుబాటసారులకు బస్తీయిడన్నము పెట్టువా రున్నారా?

పా—లేకేమి? యశోభాగ్యుడుగా రుండఁగా నన్నమున కేమిక్కొదవ? అక్కడ బల్ల చూడలేదా?

పా—చూచితిమిగాని కొన్నియక్షరముల కర్థము తెలియలేదు. వ—చ— అనఁగా నేమి?

పా—వదాన్యచక్రవర్తి.

పా—ని— ప్ర—ని—అదేమి?

పా—నిత్యాన్నప్రదాననిరతుఁడు.

పా—చివర. అ—జ—పా?

పా—అజపామంత్రము పునశ్చరణము చేసినాయన యేమో!

పా—కాదు. అర్థిజనపారిజాత మని యాయనయనంతబిరుదములలో నొకటి. మీయుక్కుచాచికాండ్రోలు, మీకర్త్యపాద్యాదు తిప్పుట కాయనదానిజనము లోనివారు వచ్చుచున్నారు.

పా—వారి నాయనపెట్టుకేల? మేము పోయెదము,

(అందఱు నిష్క్రమింతురు.)

శ్రీ

రామచంద్రాయ.

వ న వా సి.

తృతీయాంకము.

ప్రదేశము—ఇంద్రపురభవనము.

ప్రవేశము—యశోభాగుఁడు, పద్మిని.

ప—నాథా! నిన్న మనయింటి కతిథులుగా వచ్చినవారు మహానుభావులుగా నున్నారు.

య—ఔను. ఒకఁడు సాధుసత్తముఁడు—ఒకఁడు సర్వాంగసుందరుఁడు.

ప—ఆహా! అట్టిబాలుఁడు నాకడుపునఁ బుట్టిన నే నెంత ధన్యురాలనగుదును?

య—ఇప్పుడుమాత్రము నీవు ధన్యురాలవు కావా?

గీ. ఎందఱో యోగిపుంగవు • లెందఱో మ
హాత్ము లెందఱో మంచిమ • హైదువలును
బంగు లంధులు దుర్గతుల్ • వట్టి పేద
లెందఱో మనయింట భు • జింపలేదె?

గీ. సర్వకులజులు, సదసదా • చారపరులుఁ,
బాలురును, వృద్ధులును, స్త్రీలుఁ, • బురుషజనులుఁ,
బ్రియతమములై సమ్మడపో • పేతభోజ
నములు గావింతు రిచట ని • త్యము మృగాక్షి!

సీ. అభ్యంజనంబుల • నలరించి మృష్టాన్న
వివిధపాయసభక్ష్య • వితతిఁ దనిపి
ఘనసారపన్నీరు • గంధచర్చ నమర్చి
పుష్పహారంబుల • ముదముఁ గూర్చి
గుమగుమలాడువి • డ్యములఁ దృప్తినిఁ గొల్పి
సద్యగీతామృతా • నందమిచ్చి
గాలిపయిపులపై • గాథనిద్రను దొల్పి
యావల మృదుఫలా • హారమొసఁగి

గీ. తెరలుగా నిటువచ్చిన • యతిథిజనంబు
నింద్రభోగంబులను దేల్చు • నీపగంత
యాశ్రయశురాణియే ధన్య • రాలుగాని
యెడల నీభాత్రియం దింక • నెవతె యగును?

నన్ను నేను బొగడుకొనఁగూడదు కాని, యెన్నిపూర్వజన్మములం దె
న్నినోములు నోఁచిన నిట్టిపురుషుని జెట్టవట్టుట యింతికి లభించును?

ప—(స్వ) అర్థము తగ్గినకొలఁది నాత్మస్తుతి హెచ్చగుచున్నది. నామొదలి
మీఁదియాభరణములుగూడ నయిపోవచ్చినవి. ఆజ్యధారలు పడ్డకొలఁ
ది నగ్నిజ్వాలలు విజృంభించునట్లతిథిజనులవాకఁకలు వచ్చి మేసినకొలఁ
దిని యశస్స్పృహ యధికమగుచున్నది. నే నేమి చేయుదును?

య—మూఁగదానివలె మాట్లాడకే యున్నావేమి? మననిత్యవైభవము నీ మన
సున కెక్కుచుండలేదా యేమి?

ప—అవిచ్ఛిన్నాన్నదానము కై విస్తరాకులు గోయించుటకే సమస్తవృక్షము
కులన్నియు మోడ్లైనవి యెఱుఁగవా? మనుష్యజాతియే కాక పశ్వాదిన
ము పుణ్యములు మేసియు నుచ్ఛిష్టము భుజించియు నెన్నిపసువు లెన్ని

ఇతరజీవరాసులు బ్రతుకుచున్నవో చూచుటలేదా?

తినఁగా మిగిలినపుల్లెలగుట్టలు మార్గనిరోధకము లగుటచే నున్నవా దగులఁబెట్టింపఁగా నూరంతయు రాత్రి పగలైనవి చూడలేదా?

ధ—ఔనౌను. ఎఱుఁగుదును. ఆ కాగిదపడి పల్లెగూడెమంతయుఁ బరశురామప్రీతి యైనది. మఱచిపోలేదు.

య—అయిన నేమి? చిప్పపోయి చేట వచ్చినది. పాకలకొంపలు పోయి మంచియిండ్లు దొరకినవి. విశ్వామిత్రుఁడు త్రిశంకుస్వర్గము ప్రతిభతో సృష్టించిన ట్లూరిగూడెముల గూడెమంతయుఁ దిరుగఁ గట్టించితిని గాదా!

ధ—ఆ యిల్లు గుల్లచేసి—ఇల్లాలియొడలు దూసి—ఋణపత్రములతోఁ దాళపత్రములు గొని గృహదహనానంతరము గృహదానములు చేసితిరి.

య—పద్మినీ! ఎంతఋణమైనను విత్తార్జిత మింకను గావలసినంత యున్నది. అదియుఁ గాక యశస్సూరక వచ్చునా? వట్టిమూఢురాలవు సుమా!

ధ—నాథా! ధర్మశాస్త్రములైనను దనకుంచుకొని యితరుల కుపకారము చేయుమనుచున్నవి, గాని భార్యాపుత్రులఁ బస్తుపెట్టి పరులకుఁ బంచభక్ష్యపరమాన్నములు పెట్టుమని చెప్పవే! పతి కెదురాడఁగూడదని యింతకాలము నోరుమూసికొని యుంటిని. ఊరకున్న కొలఁది నాతిథ్యోన్మాద మతిశయించుచున్నది. ఇఁక మూకీభావము తగదని తెగించి మనసులో నున్నది వెడలఁగ్రక్కుచున్నాను. క్షమింపుఁడు.

య—వినయవతివైన నీ విట్లు మాటలాడుట మిక్కిలి వింతగా నున్నది.

ధ—పతి యంధుఁడై యంధ్వాంతరమునఁ గూలనున్నవాఁడైనను బతివ్రత యగు పత్ని వినయము నవ్వలఁ ద్రోసి జాగరూకతతో నుండుఁడని విన్నవించుకొనవలదా! మీరుచేయు దానములో నపాత్రిక మువ్వీసము పాత్రదానము.

య—నీ వుపదేశమున కపాత్రురాలవుగాఁ గనిపించుచున్నావు. ఏమిటికి నా పాత్రాపాత్రతలు తెల్వు.

గీ. పంట పైరుల నుద్యాన • వీథులందు
నేకవిధముగ వెన్నెల • యెండగాయు ;
లేడి బెబ్బులి నొక్క • పోలికను జూచి
చల్లనీడల నిచ్చును • క్ష్మారుహములు.

ధ—ఆతపచంద్రాతపములవలెను, అడవి చెట్లవలెను, మనుష్యుఁ డవివేకజడపదార్థము గాఁడు. అది గాక ఛేత్తకు నీడ యిచ్చుచెట్టున కాత్మవినాశమే తటస్థించును. పాలనులను బహూకరించుట పాముకుఁ బాలుపోయుట.

య—వారు నాకుఁ జేసినది గాని చేయునది కాని చెడు గేమియు లేదు.

ధ—మీ కేకాదు. మీకుటుంబమునకు—ప్రపంచమున కంతకుఁ గీడు చేయుదురు. పాటుపడి బ్రతుకవలసినవాఁ డలసుఁడై యాఁబోతు చేనిపైఁ బడి మేసినట్లన్యకష్టార్జితము లంతరింపఁ జేయును. అప్రవాహోదక మనేకదుష్క్రిమిజాలముల కాకరమైనట్లతని చిత్త మనేకపాపచింతలకు జన్మస్థానమగును. జారచోరులు యథేచ్ఛముగా వారివారివృత్తులు సాగించుకొనుటకు వలసినంత జవసత్త్వసంపద సంపాదించుకొందురు.

య—పోనీ! వారిపాపము వారిది. నా యశోధన మభివృద్ధినొందుచున్నదిగద! అంతే చాలును.

గీ. వయసు సౌందర్యమును ధన • వైభవములు
శాశ్వతంబులు గాకుండ • జారిపోవుఁ;
జచ్చువెన్కను మనవెంట • వచ్చునద్ది
క్లేశపడి గడియించిన • కీర్తి యొకటె.

మరణానంతరము మనుజునికీర్తి యెంతవఱకు భూలోకమున వినఁబడునో యంతవఱకతఁడు స్వర్గసౌఖ్య మనుభవించుచుండునను మాట విద్యావతివి నీ వెఱుఁగవా?

అందు మశాశ్వతమని పాణిగ్రహణమునాఁటిపద్మినిని బతిని దెప్పి పొడుచుచున్న యీనాఁటిపద్మినిని జూచిన స్పష్టమగును గదా!

ప—ధనక్షణభంగురత్వము తమ్ముఁ జూచిన స్పష్టమగునట్లే! క్లేశపడి గడియించినసత్కీర్తి మీరన్నట్టిది కావచ్చునేమో కాని క్లేశపెట్టి గడియించినదుష్కీర్తి యట్టిది గాదని నేఁ జెప్పఁగలను.

య—పాకము ముదురుచున్నట్లున్నది. నేనెవరిని క్లేశపెట్టితినో చెప్పుము.

ప—కోపపడకుండిన మనవిచేసికొనెదను. అనుదినక్షైణ్యము నొందుచున్న దైదుగ్రామములును బూజ్యులగు మామామగారు సంపాదించి యిచ్చినవే కదా! ఇప్పటికినయేఁటివలె నున్న యొడలు వేల్పుద్రవ్యము నేడువాగములనగలును తండనీయు లగుమాతండ్రిగా తీయఁగా నేఁ దెచ్చినవే కదా! ఇఁక మీరు పడుచున్నశ్రమయంతయు వాని వ్యయముచేయుటకే!

కూఁతురు, కోడలు, మనుమలు, మనుమరాండ్రు సుఖపడుదురని స్మరణీయులైన పెద్దలట్లు చేసిరి కాని, మీవలె యశస్కాములై, యున్నదంతయు వ్యయముచేసినయెడల, మీవంటిపరోపకారపరాయణులెవ్వరైన లోకమందు మఱియొకరున్న భయము లేదేమో కాని, లేకున్నఁ దినుటకుఁ దిండియేది? అట్టియదృష్టమే యున్నచోఁ, గలుగుసంతానమునకు గతి యేది?

అర్థమంతయు సంహరించి కుటుంబము కుంగి కుదికిలఁబడినప్పుడు కడుపునిండ మెక్క గట్టునని తోఁచి వెళ్లినశతసహస్రసంఖ్యాకులగు నతిథిసత్తములలో నొక్కఁడైన, నొక్కఁడైనవచ్చి కష్టములకడ్డుపడి మీకు నాకు బాసట యగునా? పుస్తెగట్టినముద్దరాలు మెట్టు మొగ మెఱుఁగని దూరదేశపుటతిథిపాటి దైనఁ గాదేమి? యశస్సు యశస్సందురు కదా! మీకు వచ్చినయశస్సేది?

య—సన్నలమెలఁగుజాయాతిలకము కుప్పసము విడిచినకుండలికాంతవలె నిట్లు బుస్సుమనుచుంటివని నే నెన్నఁ డనుకొనలేదు. ఎఱుఁగనిదానివలె నాయశో

భాగ్య మడుగుచున్నావు గనుకఁ జెప్పెదను విను.

సీ. వారు వీరును మెచ్చి • బహుమాన మిచ్చిన
బహుళమౌ బంగారు • పతకములును
బలినృపుండ డీ యశో • భాగుఁ డంచు విదేశ
పతు లంపు సమ్మాన • పత్రికలును
ప్రభువులుఁ బ్రజలును • బళి! యని సభలందుఁ
దోరంబుగాఁ జేయు • స్తోత్రములును
ప్రతిఫలమీయ లే • కతిగౌరవంబున
దొర లిచ్చు నకుర • బిరుదములును

గీ. బ్రిమదభరితాత్ములై రత్న • వణిజులైన
వారు తొమ్మండ్రు నేకమై • పంపిన వర
వర్ణ నవరత్న ఖచిత సు • వర్ణపాత్రి
పద్మినీ! యెరులెవ్వరే • పడసినారు?

ఇంతయేల! నీవు పెండ్లియాడినప్పుడు నేను శ్రీధరుఁడనా యశోభాగుఁడనా? ఇప్పటికే రెట్లువచ్చినదో కొంచెము జ్ఞప్తికిఁ దెచ్చుకొని చూడుము.

ప—వయస్సౌందర్యధనవైభవములవలె నివ్వియు నశాశ్వతములే కావచ్చును.

(సేవకుఁడు ప్రవేశించును.)

సే—మహాప్రభూ! నిన్నను దీసినపానపాత్రి యేమైనదో కనఁబడుట లేదు.

య—అయ్యో! అయ్యో! చెదపురుగులవలె వీరంతమంది యుండి యేమైనదో యనుచున్నారా!

సే—మేము జాగ్రత్తతో నేయున్నాము. తమ రంతమర్యాదచేసినయతిథుల నడిగినఁ దమకుఁ గోపమువచ్చునేమో యని వెంటవెళ్ళి వారిని మాత్రి

మడిగి పరీక్షింపలేదు.

య—హా! పద్మినీ! నీవు శకునపక్షి వైతివిసుమా!

ప—నాథా! మాటవరుసకు ట్లంటిని గాని, అశుభమును సూచించి మీమనసు ఖేదపెట్టుటకుఁ గాదు.

అయ్యో! ఎప్పుడు నెవ్వరికి, నాకైనను, నీయని యాయనర్ఘపాత్రిలో నేలకులు గలిపినదివ్యఫలపానకము పోసియదియాదారకునిచేత నేల పెట్టితిరి?

య—అతనిమనోహరాకారమున కర్హమగుపాత్రిలోఁ బానీయ మీయవలె నని పెట్టెమూల నున్నదానిఁ బైకిఁ దీసి యట్లుచేసితిని. మఱి గతి ననుసరించి యుండును. అయిన, నట్టిమారసుందరుఁ డిట్టి చోరకృత్యము చేయునా?

ప—చేయఁడనియే నేను ననుకొనుచున్నాను. ఏమో! యెవ రెఱుఁగుదురు!

య—ప్రాణేశ్వరీ! పాత్ర పోయినదనుమాట వినుటతోడనే నాగుండె లటుక్కుమన్నది. నేను గదలలేను. నీవు వెళ్ళి సేవకుల నందఱను బిలిపించి విమర్శించి భవనభాగములు, పెట్టెలు, పఱుపులు, సర్వపదార్థములు గాలించి వెదకి, పోయినప్రాణపదమగుపాత్రి తిరుగఁ గనఁబడునేమో చూడవలెను.

ప—చిత్తము. (సేవకునితో నిష్క్రమించును.)

య— గీ. చిరసమార్జిత మద్యశ ♦ శ్శ్రీ సువర్ణ
రత్నమయ మయి యావన ♦ ప్రాణ మగుచు
నింతకాలము సంతుష్టి ♦ నిడుచు నాకు,
నింట వసియించి యిపుడెట ♦ కేగె నొక్కొ!

దారకుఁడే దానిని దస్కరించి యుండునా? వెళ్ళి యెంతసేపో కాలేదు. భటులఁ బంపించి యిప్పుడే పట్టి తెప్పించెదను. ఎవరక్కడ?

(సేవకుఁడు వచ్చును.)

ఇప్పు డక్కఱలేదు పొమ్ము. (వెళ్లును.) అతఁడు తీయని యెడల నెంతయుపకీర్తి పాలౌదును! పట్టితీసికొనిరాక యూరక పిలుచుకొనివచ్చిన నేమి బాధ? సేవకా!

సే—చిత్తము.

య—వెళ్ళుము. కావలసినప్పుడు మరలఁ బిలిచెదను. (వెళ్ళును.)

అయ్యో! యశోభాగా! యెంతపని చేయఁబూనుకొంటివి?

చ. చపలుఁడు తస్కరించెఁ గల ♦ శంబనుకొన్నను, వానిఁ దెచ్చి దు
ర్గపఁ బుఁదగ్జసంబులనో ♦ లాలనచేతనో పానపాత్రి వెం
డిపడయ, నొక్కఁగిన్నెకయి ♦ డిల్లపడెన్ బ్రిథితాన్నదాత యం
చపయశ మానుషుల్నుడివి ♦ యాఁ జిడి పెట్టరె నిన్ను నందఱున్.

పెట్టకపోవు టెట్లగును? పరస్తుతులకుబ్బి దూషణములకు వెఱచువాని బ్రతుకు కష్టడిల్లే! యశస్కమనిసుఖము కేవలము పరాధీనముగదా! తక్కినయిహసౌఖ్యములవలె యశస్సౌఖ్యమును బుద్బుదప్రాయము, దుఃఖమిశ్రము!

సీ. అజ్ఞానతిమిరార్కుఁ ♦ డైన శ్రీకృష్ణుఁడు
జారచోరగణంబుఁ ♦ జేరు టయ్యె
నవతారపూరుషుఁ ♦ డైన శ్రీరాముఁడు
ప్రజలనోటను వెత్తి ♦ రాముఁ డయ్యె
హరిగానసుధను ని ♦ త్యము గ్రోలు నారద
మస్కరి జగడాల ♦ మారి యయ్యె
భూతదయాపూర్ణ ♦ పూతుఁడౌ బుద్ధుఁడు
కలుషనాస్తికనామ ♦ కలితుఁ డయ్యె

గీ. దాత కర్ణుఁడు సూతపుత్రి • సూతి యయ్యెఁ
గల్లరీఁ డయ్యె ధర్మజ • క్ష్మావిభుండు
పూర్ణయశ మిట నెవ్వరు • పొందినారు ?
ఖ్యాతికై ప్రాఁకులాట వెం • గలితనంబు.

యశమో ! అపయశమో ! మనయాత్మ సంతసించునది చేసి సుఖపడుట మంచిది.

పద్మినీ ! నీయుపదేశములు సమంజసములు.

కష్టార్జితము ఖర్చుపెట్టి ఖ్యాతిసంపాదింపుకొనవలయుఁ గాని పరవిత్తము పాడుచేసి భార్యాదులభావిగతి యాలోచింపక సందేహాస్పదమైన జనస్తుతికై దేవులాటతగదు. సోమరుల మేపువాఁడు వట్టిపామరుఁడు. అపాత్రదాన మనర్థదాయకము.

గీ. జగతిని బరోపకారంబు • స్వగృహమునను
బుట్టి క్రమముగ వ్యాపించుఁ • జుట్టములకుఁ
దక్కుజనులకు స్వభూ • తంబులకును,
గుంట నిండక నీర మె • ట్లంటు బయలు.

గీ. విత్తమును జాగరూకత • వృద్ధిచేసి
నైదు పాళ్లింటివారికై • వ్యయము చేసి
నియమమున రెండువంతులు • నిలువ చేసి
వంతుదాన మొసర్తు డం • బంబు విడిచి.

శాంతస్వాంతముతోఁ బోయి సతికినాకృతజ్ఞతను దెల్పెదను. పాత్రిపట్టుకపోయి పావకదారకులు నాకు మహోపకారమే చేసినారు.

(నిష్క్రమించును.)

శ్రీ

రామచంద్రా.

వ న వా సి.

చతుర్థాంకము.

ప్రదేశము—మరుపురవీథి.

ప్రవేశము—పావకుఁడు, దారకుఁడు.

పా— సీ. సాంద్రనీలాభ్రపుం • జంబు భీకరవర్మ
ఖేటకధరభట • ఝూటముగను
గర్ణపాటనమేఘ • గర్జితపెళపెళ
ధ్వనులు రణాభీల • రవములుగను
జటులసౌదామనీ • పటలద్యుతులు వీర
కరకృపాణకరాళ • కాంతులుగను
విద్యుత్ప్రభాదీప్త • వృష్టిధారలు యోధ
తతి తనుగళదస్ర • ధారలుగను

గీ. పంచభూతకుశీలవ • పాళి యిచటఁ
జెలఁగి చకితాస్మదంగము • ల్జలదరింపఁ
బటుభయానకరసపుష్ట • భావకలిత
నాటకం బాడుచున్నట్లు • నాకుఁ దోఁచు.

దా— సీ. కారుమొగుళ్లుం జీం ♦ కటులు నాటకశాల్ల
విర్థియ్యంబాఱెడుమేలి ♦ తెరలు గాంగ
నెడనెడం బైఁబడు ♦ నడగండ్లవిస్తరులు
చల్లని పూవుటం ♦ జలులు గాంగ
నుఱుములు ఖండితా ♦ యువతి, తప్పులుసేయు
పతిం బెట్టుగట్టిచీ ♦ వాట్లు గాంగ
మెఱుములు బిత్తరి ♦ తరుణికుల్కు లుగుల్కు
తతిం జిల్కుమైతళ ♦ తళలు గాంగ
గీ. బంచభూతకుశీలవ ♦ ప్రకర మిచటం
గన్నెహువారలమేనులు ♦ గగుర్పొడువ
లలితశృంగారరససుధా ♦ కలితమైన
నాటకం బాడుచున్నట్లు ♦ నాకుం దోంచు

పా—(స్వ) నన్నధిక్షేపణము కాంబోలు. అటు గాం కావయాన్నలోనీరఘుల ఝూమారుతమును బ్రళయకాలవర్షమును బ్రణయినీస్మారణము కేహో ! యావనమంతయు యోగాభ్యాసముతోం గడపిననా కది యెట్లు తెలియును? ఎంతయోగాభ్యాసము చేసినను, ఈచలిబాధయు వర్షబాధయు భరింపలేకున్నాను. తలయు గడ్డముం గావిగుడ్డలు సర్వము తడిసి నీళ్లు గాఱుచున్నవి. శరీరము వడవడ వడఁకుచున్నది. అవశములై పండ్లికపటనాటకమునకుం దోడుగా టకటక చిఱుతాళములు వేయుచున్నవి.

ఈదారకసాంగత్యము మహాభాగ్య మనుకొంటిని గాని చర్యలు చూచిన మహాసహ్యములుగా నున్నవి. రక్షించిన వాని భక్షించుకృతఘ్నుండైనాఁడు. ఆమహానుభావుఁడు రాజభోగ్యములతో బాలిథ్యము జరప్పి

నాఁడు. ఇట్టిపని చేసినాఁ డేమి? అతిథికల్పక మగునతనియమాల్య పానపాత్రి యెత్తుకొనివచ్చినాఁడు. వీని కింక గతు లుండునా?

అహో! యితనికృత్యము నాసందేహములను బలపఱచుచున్నది. ఇతనితో మాటాడుటకైనను మనను రాకున్నది. కలిసి పోవునప్పుడు మాటాడక ట్లుండఁగలను?

ఓరిదుష్టబాలకా! తిన్నయింటికి గన్నె దొంగిలించినా వేమిరా! యని గద్దించి యడుగుటకైన నాకు నోరు రాకున్న దదెందుచేతనో! మాయామంత్ర మేమైన నున్నదేమొ !

గీ. మేనిపై బట్టు గాఱెడు ♦ వానసీళ్ల
యందుం దనుదీప్తి కలశర ♦ త్నాభ లడరం
పీఁచు గాన్పించు మణితోడి ♦ కోడశ్రాంచు
మాండ్కి వన్నెలవులిపిల్ల ♦ మాడ్కి నిపుడు.

డా—యతీశ్వరా! పావకా! నాతో మాటలాడవా!

పా—మాటాడుట కేమున్నది?

డా—రాత్రియైనది. ఏదో యూరు వచ్చితిమి. వర్షములోం దడిసినాము. తలదాచుకొనుట కేకాంతపయైనఁ జూచుకొనవలదా! క్షుత్పిపాసానివారణమున కేదైన దారి తోంకవలదా?

పా—చూచుట కీగాఢాంధకారములోం గన్నులయుపయోగము లేకున్నది. పిపాసాబాధ యీవర్షముచేం బూర్తిగాం దీఱియున్నది—గాని, తిండికే దేవులాడవలసియున్నది. అహో! సుఖకర మగునాగువా వదలి యీ కోలతి విస్మరుచుంటిని !

డా—వచ్చినకార్యము సంపూర్ణముగా నెఱవేర్చుకొని మఱి గుహకేరవలయు నంటివే!

పా—అది నీవు చక్కఁగానే నెఱవేర్చుచున్నావు.

డా—ఇక్కడ నేదో యొకపెద్దగోడలయిల్లు మసకగాం గానిపించుచున్నది.

పోయి యాతిథ్యమడుగుదమా?

పా—(స్వ) ఎత్తికొనిపోవుటకుఁ బుత్తడిగిన్నె లున్నగృహ మౌనో కాదో చూచుకొని మఱి ప్రవేశింపుము. (ప్ర) మంచిది.

దా—తలుపులు మూసియున్నవి. అబ్బా!—ఎంత పెద్దతలుపులు!—మందమైనయినుపతలుపులువలె నున్నవి.

(గుద్దుచు)

ఎవరయ్యా! ధర్మాత్ములు. ఇద్దఱు బాటసారుల కీరాత్రికిఁ బండుకొనుటకుఁ గాసంత పంచయిచ్చి, తినుటకుఁ బట్టెడన్నము పెట్టెదరా?

జవాబు లేదు.

పా—(గుద్దుచు) ఓ! గృహమేధీ! తలుపు దీసి యిద్దఱుపథికుల కించుకంత పాడిప్రదేశమిమ్ము. నీకుఁ జాలఁ బుణ్యము వచ్చును. మాఱుమాట లేదు. తలుపులే కావు—ఈయింటివా రెవరో వారిచెవులుఁ జిత్తములుఁ గూడ నినుపవి యట్లున్నవి.

దా—(గుద్దుచు) పురుషునికంటె స్త్రీకి దయ యెక్కువందురు. ఓ పుణ్యాత్మురాలా! అన్నపూర్ణాదేవీ! తల్లీ! తలుపు దీసి రెండుప్రాణములు రక్షింపుము. వర్షములోఁ దడిసి నానిపోవుచున్నాము. చలిచేఁ జచ్చిపోవుచున్నాము. ఆఁకలి అగ్నిజ్వాలవలె దహించుచున్నది. ఇద్దఱకంటె నెక్కువ లేము. ఒకఁడు వృద్ధుఁడు. ఒకఁడు బాలుఁడు. మేము దొంగలమని భయపడకుము.

పా—(స్వ) అదిమాత్ర మబద్ధము. (ప్ర) దొంగలకైన క్షుద్బాధ యుండక పోదు, అమ్మా! అడవిమృగములకైన నాతిథ్య మీయఁదగినరాత్రి యిది. అఱవలేకున్నాము. గొంతుకలు బ్రద్దలగుచున్నవి. దయ లేదా! తల్లీ! తలుపు తీయింపుము. ప్రత్యుత్తరమైనఁ బ్రసాదింపుము. అబ్బా! ఈదిక్కుమాలినగాలిహోరు! వినువారికైన విననీయదు. అబ్బబ్బా! నోరుమూసికొనుఁడని కాఁబోలు నీజల్లు, వడగండ్లలెంపకాయలు గొట్టుచున్నది. ఇంకొకచోటికిఁ బోదమా?

దా—ఇంకొక చోటమాత్ర మీగాలివానలో నింతకంటె నెక్కువ చేయువారుందురన్న ధైర్యమేమున్నది? చేయుప్రయత్నము లేవో యిక్కడనే చేయుదము! మీరుకూడ రెండుచేతులతో నాతోఁ గలిసి తలుపు గ్రుద్దుఁడు! ఏయితరసాహాయ్యము లేకపోయినను మనచేతులు నోళ్ళకు సహాయమై వానికి విశ్రాంతి నైన నిచ్చును.

(ఉభయు లట్లు చేయుదురు.)

దా—ఉండుఁడు. ఏదోమాట వినఁబడుచున్నది.

(లోపలినుండి) ఎవరు వారు! ఈకటికచీఁకటిలోఁ దలు పట్లు బ్రద్దలు కొట్టుచున్నారు!

పా—అమ్మ! బ్రతికినాము. అయ్యో! మేము పరదేశవాసులము. మార్గాయాసమున నిటు వచ్చి యఱగంటనుండి యఱచుచున్నాము. తలుపు దీయుము.

(లోపలినుండి) ఆయాసముతో నున్నవారు నోరుమూసికొందురు గాని, అఱచి మఱింత యాయాసపడుదురా? మాయజమానుని సెలవు లేకుండఁ దలుపు దీయుటకు వీలుపడదు.

దా—బాబూ! బాబూ! దయయుంచి తలుపుమాత్రము తీయుము! లోపలి పంచనుందుము. మీయజమానుని సెల వైననే యింటిలోనికి వత్తుము. తిండిమాట దేవుఁ డెఱుఁగును. ఈచలిబాధయైనఁ గొంచెము పోవును.

(లోపలినుండి) అర్ధాహారముతోఁ గాలము గడుపునీసేవకుని కిప్పుడును లేనియీయతిథులబాధ యేమియిప్పుడు? ఊ! అల్లేలీ సెదను. చెవిగోసిన మేఁకలవలె నఱవక నోరుమూసికొని మాత్రముండుఁడు. కదల్చియిట్టె తెఱచుటకు సామాన్యకవాటము లనుకొంటిరా యేమి? మావిభునివిత్తపాపభారమంతయు నీతలుపులమీఁదనే యున్నది.

(తెఱచుచుండును.)

పా—అట్లనుచున్నాఁ డేమి?

దా—ద్వారపాలకుఁడే యిట్లుండ అగారపాలకుఁ డెట్లుండునో!

పా—ఓరి నారాయన! ఇవి కృతయుగములో వెత్తించి యూసి కలియుగములోఁ గదలించుచున్న తలఁపులుగాఁ గాన్పించుచున్నవి. ఉప్రవృత్తి తిరుగ నడుచున్నవి.

క. శయ్యాసుషుప్తి సుఖుఁ డగు
కొయ్యమనుజుఁ గొట్టి లేపఁ గూర్కు విడువఁగా
నియ్యకొనక మార్గము గతిఁ
గుయ్యో! మొఱ్ఱో! యటంచుఁ గూసెడుఁ దలఁపుల్.

డా—ఇంతసేపటికిఁ బ్రోవ తెలిసి యైనదా! నాయనా! నీకే లేమి? అమినుకుమినుకుమను దీప మొక సారి యటు తెమ్ము.

ద్వా—సుందుఁడా. మీవని మీ కయినప్పుడు నా పేరిబోలి మీ కేల? ఎవరు వీరు? వానలోఁ దడిసి వచ్చినభోళ్ళుగొట్టు—కాదు—జడలు ల్లై—ఇయొకటియు—ఎట్లిలే లొకటియునా? లోపలికి రండు.

పా—బాబూ! మాయవస్థ మీయజమానునితో మనవిచేసి వచ్చెదవా?

సుం—శ్రాద్ధభుక్త మిచ్చినను నేనిప్పుడు వెళ్లలేను. అతఁగారు ప్రభు వెవరితోనో మాటలాడుచున్నాఁడు. చేతులు బొబ్బలెక్కినవి. అబ్బలు పోటుపెట్టుచున్నవి. కొంచెము సేపు నే నట విశ్రమించి తరువాతఁ బోయెదను.

డా—అట్లే చేయుము.

సుం—గుడ్డలు పిడుచుకొని మాఱుగుడ్డ లున్నఁ గట్టుకొనుఁడు. తేనెయొకల ఈదీపము పట్టుకొని వచ్చెదను. కాని నా లేనికొనుఁడు.

పా—దీప మట్టే పెట్టుము. నీ ప్రయత్నము—నీవు పోయి విశ్రమింపుము. విటకు నతఁ దటుకఁ బోయి బట్టలు పిడుచుకొని కట్టుకొందుము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

రామచంద్రో

వనవాసి.

పంచమాంకము.

ప్రదేశము—తుపాదుని భవనము.

ప్రవేశము—తుపాదుఁడు, నారాయణశర్మ.

తు—నన్ను నెపపెట్టెదవేల? నాకు రావలసినది యిమ్మంటిని గాని, నీసొమ్మిమ్మనుట లేదే!

నా—నాలుగువేలిచ్చి, తొమ్మిదివేల కాక్కవగాఁ దెమ్మనుచున్నావు. దయ లేదా!

తు—నాలుగేండ్లనుండి, యొకటి గాదు రెండు గాదు—నాకప్పగింత మైన నాలుగువేలు వాడుకొనుచుంటివి. తిరుగ నిమ్మన్నఁ బ్రాణములు పీకుచున్న వేమి?

నా—ఊరక యీయలేదే! నూటికి నెలకు రెండువొప్పున వడ్డి యిమ్మంటివి. చక్రవృద్ధికి షరతు వ్రాయించుకొంటివి.

తు—వ్రాయించుకొంటి నేమి? చేయిపట్టి బలవంతముగా వ్రాయించుకొంటినిగాఁబోలు! అప్పులవాండ్రు పీకుకొని తినుచున్నారు. మర్యాదతో మడి మాన్యములు పోనున్నవి. కుటుంబికుఁడను. నాలుగువేలిచ్చి నామానప్రాణములు కాపాడుమని కన్నీళ్లు పెట్టుకొనుటచేఁ గాదా జాలిపడి కావలసినధన మిచ్చితిని. యోగము చేటంత చేసికొని, వంగి వంగి సలాములు చేసి వెళ్లితివే అప్పుడు?

నా—అప్పుడు పుస్తకము పట్టి వచ్చినమాట వాస్తవమే. ఇప్పటికైనను నా గూర్చి చెప్పుకొనుచున్నాను. నే నమితవ్యయము చేయలేదు. దూబరిండిని గాను. నలుగురు కొడుకులు—నలుగురు కూఁతులు. పాలు పోయుట అతిజాగ్రత్తతోఁ గాలక్షేపము చేసినప్పటికిని నాలుగువేలకంటె నెక్కువ మిగులలేదు. అంతయు నిప్పు డీయలేను.

తు—పోనీ నిగారూడల పెద్దికిచ్చిన నాలుగువేలను చెల్లింపుము. శేషించిన నీకుమీఁదనప్పు డీయవచ్చును.

నా—హరి, హరీ! తదన్న తదర్థములతో నాలుగేండ్లు కాలము గడుపుకొన్నను ఋణభారము హెచ్చినది గాని తగ్గలేదే! అప్పుడు నాలుగువేలఋణము. ఇప్పు డైదువేలకు మించినఋణము.

తు—తప్పెవరిది—నాదా? నీదా? సంతానముతో ఋణము హెచ్చు గాదా? అప్పుడు నలుగురు, ఇప్పు డెనమండ్రైరి. గంజి పోతుకు తినుచున్నను గాంతకాంత తగ్గదయ్యెను! ఋణముతీర్చవలసినవాఁడవైనను సంతానపరంపర కొంచెము నిదానించి సృష్టించుకొనరాదా! బిడ్డలఁ గనుట వ్యాపారము నీదియు, వారికొరకు నన్నవస్త్రాదుల నవసరంభాతను ఋణమిచ్చువారిదియు గాక యేమి న్యాయముగ నున్నది?

నా—నను మ్రుక్కఁ బోషించుభారము నిమీఁదఁ బెట్టను. నా ఋణభారము కొంత మాత్రము తగ్గించుటకు సహాయుఁడ వగుము. అసలులో నీవు నాలుగువేలను చెల్లింపుము. మిగిలినవడ్డికి వడ్డి కట్టుకము. అట్లు నేను చేసినయెడల, ధర్మస్సిద్ధి కట్టుము. పతితుడనై పడి, బ్రతికియున్నరోజుల, నిక నా యొక్కోదరములో శేషఋణము తీర్చుకొనెదను.

తు—వ్యవహారమునకు శాస్త్రీయమునకు జాలదూర మున్నది—"బ్రతికియున్న రోజులలో" అని నీవు చెప్పుచున్నమాట దూష్యులోకే! నాఋణ మపహరింప నెంచి ప్రయత్నించుచున్నావు కాఁబోలు!

నా—నారాయణా! అపహరింపవలెనని యున్నచో, నీకాళ్లువేలు నిప్పుడేల చెప్పి యుందును? ఋణము తీర్చుకొనలేక యాత్మహత్య చేసికొనవలెనంటివి

బుద్ధిహీనుఁడను గాను. అట్టిదురవస్థ యున్నయెడల నీయప్పు తీర్చుటకు కొఱకు? తనఖాపత్రము తనయాలకు దండించదగినదియంటివి! తీర్చుకొనక తప్పదే!

దేహము అశాశ్వతము లని గనుక నట్లంటివి గాని మతిపోయి కాలగ [illegible] గాదు.

తు—అహా! ఆధ్యాత్మికోపదేశము! ఉత్తమజ్ఞాని పోలికతో మమవిషయము పోయి నొచుకొంటివా!

క. క్షణభంగురములు తనువులు
క్షణభంగురములు కళత్ర • సంతానంబుల్
క్షణికంబు సర్వ మగుచో
ఋణము న్నాదయొద్దఁ జేసి • తేలోకా! కర్మా!
ఈ. పెండ్లియాడుతటిని • బిడ్డలఁ గనుతటి
వేశ్మసుఖము లనుభ • వించుతటిని
నిత్యము లని భోగ • నిరతిని బడితివో!
క్షణికబుద్ధి నట్లు • సల్పినావా?

పరవి త్తము తిరుగ నీయవలసినప్పుడు పరమవేదాంతి వగుచున్నావా?

నా—కువాదప్రతివాదములతోఁ బ్రయోజనమేమి? నేను గోరినసాహాయ్యము చేసెదవా? చేయవా?

తు—చేయనని యిదివఱకే చెప్పితిని.

నా—ఏసాహాయ్యమైనఁ జేసెదవా?

తు—నీ క్లిష్టదిశలాభము లాడుచున్నావు గనుక నొకటి చేసెదను.

నా—ఏది?

తు—అసలును వడ్డియు నొక్కమాటే తీర్చవలెనని పత్రములో వ్రాయుచున్నను, నీ విప్పుడు తెచ్చినవాలుగువేలను పుచ్చుకొని వడ్డిలోఁ జెల్లువెట్టుట

కొప్పకొనెదమా.

నా—అది వెనుకటిమాటయేనే? క్రొత్తదేమున్నది?

తు—లేదు. అదియే పెద్దసాహాయ్యముని గ్రహించుకొనలేని మందబుద్ధివి గనుక ద్విరుక్తి చెప్పవలసివచ్చినది.

నా—తుంపాడా! విత్తహీనుఁ డొకమందబుద్ధియే కాఁడు. విశ్వములో నుండు సమస్తదుర్గుణగణములకు నాకర మగుచున్నాఁడు.

గీ. కలుషభూయిష్ఠ మగుకలి • కాలమందు
జనవశీకరణైకసా • ధనము ధనము
గాని, బుద్ధియుఁ గులము యో • గ్యతయుఁ గావు
ధరను ధనమొండె ప్రత్యక్ష • దైవతంబు.

గీ. దేవురించుచుఁ గై మోడ్చి • కావు మనుచు
వృథగఁ బ్రార్థించి నీచేత • నెదను దూసి
కొనిచనెనుమాటలను బలు • మనుచువ్రాసి
నట్టివిధిఁ దిట్టుదును గాని • తిట్ట నిన్ను.

తు—ఎవరిని దిట్టినను నోరు నొప్పిపెట్టును గాని యేమి లాభము? గాలిలోఁ బెట్టినదీప మారిపోయిన దని దేవుని దూఱనేల? విధి నిన్ను మితవ్యయము చేసికొనవలదన్నాఁడా? ధనము కూడఁ బెట్టుకొఁ గూడ దన్నాఁడా? తల విరియఁబోసికొని దానములు చేయుమన్నాఁడా? పొలమునుండి వచ్చినదంతయు భోజనమునకే వినియోగపఱచుకొను మన్నాఁడా!

నా—రామ! రామా! నే నట్లు చేయలేదు. దానము లున్నను దానము లని చెప్పుటకుఁ దగినవి కావు. తాను దినక యొకరికిఁ బెట్టక కొనువఁ డైన ధనము తనతోఁ గూడఁ గట్టుకొనిపోవునా! నమలి మ్రింగునా?

తు—శరీరము కూడవచ్చునా? రాదని దానిని బోషించుకొనకుండ మానినావా?

భార్య వెంటవచ్చునా! రాదని పరిత్యజించినావా? ధనము నమలి మ్రింగునది కాదు కాని, నమలి మ్రింగునవన్నియు ధనమువలననే వచ్చును.

క. ఎల్లపదార్థపరంపర
లెల్లుకొనుచుఁ బంచభూత • వికృతంబైన
ట్టెల్లయుపభోగవస్తువు
లల్లధనముచేత నే స • మార్జితము లగుఁ.

గీ. క్షున్ని వారణ మన్నంబుఁ • దృణ్ణివార
ణంబు నీరంబు, రుగ్వార • ణములు మందు
లవని నైకైకబాధాప • హంబు లన్ని
యర్థ మొక్కటె సర్వబా • ధాపహంబు.

నా—అర్థపరు లైనతమ కన్యపురుషార్థ మేముండును?

తు—అభావవైరాగ్యముచే నట్లనుచున్నావుగాని యర్థపరులుగానివా రెవరున్నారు? ధనమక్కఱలేనిమనుజాని ధన మక్కఱలేనికర్మమును నీ వెందైనఁ జూచినావా?

సీ. పరిణయమును ధ్రువ • పఱచుట కర్థంబు
పెండ్లాడుకొనుటకు • విత్తగరిమ,
పిదప గర్భాధాన • విధికి విత్తము, పుర
టికి నామకరణంబు • నకును డబ్బు,
బిడ్డకుఁ జదువు చె • ప్పించుటకర్థంబు,
పెంచి పెద్దను జేయ విత్తరాశి,

క్రతువుల నర్థంబు, • వ్రతముల విడిముడి,
సన్న్యాసిభిక్షుకు • స్వాపతేయ,
గీ. మపరకర్మంబులను ద్రవ్య, • మవల మాసి
కాబ్దికావళులను హిర • ణ్యంబు గాదె
నెవ్వటకు నెప్పటకు ద్రవి • ణంబు వలయు
బ్రహ్మముట్టిసర్వవ్యాపి • వసువు శర్మ!

ధనపరిభావమును గూర్చి యింకొక పరమరహస్యము చెప్పెదను వినుము. అనుభవ మంతగా లేకపోయినను, కల్పతరుకామధేనువులయొద్ద నున్న వేల్పులకువలెఁ గాంతాసన్నిధి నున్న కాంతునకువలె ధనము దగ్గఱ నున్న ధన్యునకు నిత్యతుష్టి, నిత్యపుష్టి. మహిమమునకుఁ దిన్నపుష్టి, మనుజున కన్నతుష్టి, యనులోకోక్తిలో నీరహస్య మిమిడియున్నది.

నా—మతి రెండుబహుమానములు మఱచిపోయినావు. ఖజానా కావలివానికివలె- ఖజానా కొట్టునకువలె- అని చెప్పవలసినది. అర్ధరాత్రమున నే నర్థసంగ్రహమంత్రోపదేశమునకై రాలేదు. నీ తెచ్చినధనము పుచ్చుకొని నీయిష్టము వచ్చినట్లు చెల్లుబెట్టుకొనుము. నే నింక సెలవు దీసికొని నాపాట్లు నే బడెదను. లెక్క పెట్టుకొని రసీదు తరువాతఁ బంపవచ్చును. (నిష్క్రమించును.)

తు—అర్ధరాత్రము మాకు మట్టమధ్యాహ్నము. నిజమే.

క. అందఱిరాత్రులు దివసము
లందఱిదివసములు రాత్రు • లగు జ్ఞానికి నా,
కందఱు భార్యలతో నిదు
రందునిశీథమున ననిమి • షాకృతి నుందున్.

(వసుంధర ప్రవేశించును.)

వ—ప్రాణేశ్వరా! పామరులు ప్రమత్తులై యుండువిషయమున జాగరూకులై, వారు జాగరూకులై యుండువిషయముల నప్రమత్తులై యుండుట గనుక జ్ఞానులఁ గూర్చి గీతాశ్లోక మట్లు చెప్పినది కాని యదిమీకెట్లు పొసఁగును?

తు—పొసఁగ కేమి? ఇటు వచ్చి కూర్చుండుము. బుద్ధిహీనులు ప్రమత్తులై యుండువిషయము ధనము. అట్టినాకు జాగరూకత. వారు జాగరూకులై యుండువిషయములు భోగపదార్థములు. అట్టినాకు నిస్పృహత్వము.

వ—కనుక నిస్పృహులఁ బెట్టవట్టునిర్భాగ్యవనితలతో నే నొకతెను గాఁబోలు!

తు—(నవ్వుచు) ఎంతమాటంటివి! ఎనిమిదిలక్షలతొంబదివేలధనము గలవాని మిటారిల్లాలు నిర్భాగ్యురాలా! నీ విటకు వచ్చితివి గాని యీరాత్రి మనమహాలక్ష్మిని దిరుగఁ దర్శింపఁదలఁచుకొంటిని. పెరిగి యుండును గాని తఱుఁగదు. అదృష్టవంతురాలవైన నీచుట్టుపట్ల నున్నయొడల నీవు గాక మఱియెవరు? ఇదంతయు వరలక్ష్మీప్రసాదము.

వ—ఆ దొక్కటే నాచేఁ జేయించువ్రతము. నాఁడు కొన్నబట్టయే యేఁడంతయు భార్యకుఁ గట్టఁబెట్టిజరిపితిరలు.

తు—వరలక్ష్మి ప్రత్యక్షదేవత. అది యొక్కటే 'వ్రతానాముత్తమవ్రత' మనుటకుఁ దగినది. తక్కినవ్రతము లేమి, శుభాశుభకర్మము లేమి, మోసగాండ్రు కల్పించినధనాకర్షణతంత్రములు- దానిలో నైనను నీమెడకుఁ గొత్తగా నొకటియు, లోఁదలోఁదమని పూజచేయించి కథాకల్పములు చెప్పఁబోటోపిటమాటి పురోహితున కిచ్చుదక్షిణ యొకటియు వ్యర్థవ్యయములు. అతల్లిని మనమ్మనతో నిశ్చలభక్తితోఁ బ్రార్థింపవలెను. అట్లైన మన కేఁటేఁట ధనాభివృద్ధి, యిప్పటివలె నేఁటివలె కాక, యింక నెక్కువగానుండును

వ—ఎంత యున్న నేమి? కుక్షి మాడుచుకొని కొట్టునిండ ధనము పోసికొనుటయే కాదా!

తు— సీ. నరుఁడు జాగ్రత్తతో భోజ ♦ నంబు సేయ
వలయు, నటు సేయకున్న రు ♦ క్పటల మంటి
యాయు, రారోగ్య, తనుపుష్టి, ♦ వాదులెల్ల
క్షీణములఁ జేసి బాధించుఁ ♦ జిగురుఁబోఁడి!

వ—చిగురుఁబోఁడినా! చిన్నప్పుడు పుట్టినింట నున్నప్పుడట్లే- ఇప్పుడు చప్పికూడలచావడు-నిరాహారనిర్వసననిరాభరణ యగుమీయర్ధాంగలక్ష్మిని.

తు—

ఉ. ఒప్పులకుప్ప! నీవెఱుఁగ ♦ వో?యలకాఁకరకాయ కాంతియున్
జిప్పిలులోనిసారమును ♦ చిక్కి యొకించుక వాడియున్న నే
చొప్పుమభోజనంబునకుఁ ♦ జూచుట; కెక్కువమెక్కుచున్న నీ
గుప్పిటఁ బట్టలేఁగవును ♦ కొండయి రూపము మాపివేయదే!

వ—కాఁ నొక్కటేకాదు, కాయమంతయు మీకన్నులపండువుగా గగనసంకాశమగుచున్నది. నిత్యము కత్తిపీఁట కెదురు దిరుగు పెరటిముదురు బెండకే కాని, కమ్మని లేఁతకాయలకూరకు మొగమువాఁచితిని గదా!

తు—కావలసినన్ని కూరగాయలు పెరటిలోఁ బెరుఁగుచుండఁగా దబ్బిచ్చి బజాఱులో నుండి యవి యివి తెప్పించుకొన నేల? ముదురు ముదురని మూల్గుచుందువు గదా, లేఁతవి ముందు కోసికొని తినుచున్నచో ముందు దవి మఱియు ముదిరి పాడైపోవా?

వ—అందుచేతనే యీయవస్థ. ముదురుకాయలు మ్రింగియున్నప్పటికి లేఁతకాయలు ముదిరి దంతములతో ద్వంద్వయుద్ధమునకుఁ దయారుగా నుండును. కనుకఁ బ్రతిదినము మనకు శిలాశాకభక్షణమే సంప్రాప్తమగుచున్నది. బాగుగా నుడుకుట కెప్పుడు పులలకైన ననుజ్ఞ లేకయున్నను.

తు—ఆయుర్విత్తగృహచ్ఛిద్రాదు లంతరంగములో డాఁచుకొనవలసిన దైన నట్టు గట్టు సేసికొనుట్టాఁగ వైతివి గదా యని చింతిల్లుచున్నాను. పోనీ! పాత్రికకాలమునవిక్రయము కైనయింటిముందరనుండి పోవుకూరలకానల్లు కనులారఁ జూచి సంతోషింపరాదా! సుఖదుఃఖము లనుభవించుట మనస్సుతోఁ గాని శరీరముతోఁ గాదుకదా!

వ—సంతోషింతునా! లేవని సంతాపింతునా!

తు—సంతాపించుట జ్ఞానహీనతాసూచకము

గీ. లాలలూరును దినుసన్ని, ♦ మేలిభుక్తి
విపులసుఖ మబ్బు భావనా ♦ వీథి; ననుభ
వుల కపరిపక్వతాజీర్ణ ♦ భూతబాధ
లుండవచ్చును గాని,నీ ♦ కుండ వవ్వి.

సంతోషించి చంకలు గొట్టుకొనవలెను గాని యిట సంతాపకారణమేదియు లేదు.

వ—ఆహా! ఏమి తత్త్వోపదేశము! వెదకి వెదకి న న్నిట్టిపరమలుబ్ధాగ్రేసరచక్రవర్తి పాలుసేసిన దల్లిదండ్రుల ననవలెను గాని మి మ్మేమియు ననఁగూడదు. మీరు మహావివేకవంతులు.

తు—ఆ! నేను వివేకసంపన్నుఁడనే- చూడు.

గీ. గాసులుగ దవ్వులను దామ్రి ♦ రజతకనక
ఖండములు నేఁడు బోయుఁడ ♦ ద్గళసజనిత
మంద్రమధ్యమతారసూ ♦ క్ష్మతమరటన
భేద మెఱుఁగుటకంటె వి ♦ వేక మేది?

వ—ఓభగవానుఁడా! ఇంట కేమియు లేక యీయిలలో నిల్లాండ్రు కొంతకొట్టులపడుదురు. కాని యర్థసమృద్ధి గలయింట నన్నుఁ బడవేసి—అలంకారముల కేమి— అన్నవస్త్రములకుఁ గూడ నిట్టియిబ్బందు

పెట్టుచున్నావేమి తండ్రీ! ఈవిపరీతతర్కమునకు విరామమూ లేదేమి నాయనా!

తు—అట్లు కన్నుల నీరు పెట్టుకొనకు. ఇటు చూడు. వస్త్రాలంకారము లెవరి సంతోషముకొఱకు ధరించుకొనియెదో చెప్పుము. నాకంటి కింపుగా నుండుటకే కదా! పక్షిప్రీతికంటె పక్షికి గావలసిన దేమియు లేదు గదా! రొట్ట పెరుగని చెట్టువలె—చాలు లేనిచీరవలె—పక్షి లేని పగవలె—నీరదచ్ఛన్నము గానినిర్మలాకాశమువలె నున్న నీసహజసౌందర్యము నాకు బరమానందకరముగా నుండగా పన్నెలవలువలతోను వంకరనగలతోను బని యేమి? ధరించుకొన్నను నీనైసర్గికాంగరామణీయకము వాని కలంకార మగును కాని, యవి నీకలంకారము లెన్నటికిని కావు.

వ—అయ్యో! ఏడుపులో నవ్వువచ్చుచున్నది. పంగవరుగవలె పదరి పలుకుచున్నవారి యొడలికి నైసర్గికరామణీయకము మిమ్ము దక్క నెవరికి? మీకృపవలన గృత్రిమకృశత్వమే నానాటికి వృద్ధి యగుచున్నది గదా? అన్నగతప్రాణులయుంగ సొమ్ము మర్మగతప్రాణులపోషణమున కెన్నాళ్లుండగలదు?

తు—సరే! తోపికే వచ్చితివి. కాయలుగ్రోలుకు నరుగులబ్రోలుకు గాసంత సంపాదించి చూచుకొందము. కుండలో బెట్టినకాయ గిట్టె పుల్లినా వను. వరుగ లెప్పటికి చట్టి యుండును. పచ్చికాయ లపథ్యములు. వరుగు పథ్యపదార్థము. మూడురు కాయ లని మాటి మాటికి విసిచితివి. ఇప్పుడు వానియుపయోగము మనమున కెక్కెనదా?

వ—ఏమి లోకవిలక్షణమైనవ్యక్తి! రోగము వచ్చినప్పుడు కదా పథ్యపదార్థముల యావశ్యకతలు? రక్తమాంసములకు గదా రోగభయము? ఇట విశ్వపవాసములును నిత్యలంఘనములును—వానిని హరించి రోగమును కేమాత్రము తావీయకున్నవి.

తు—ప్రాణప్రియా! నేను చెప్పవలసినకారణము నీవే చెప్పినావు. సహాయురాల వైతివి.

గీ. కలికి! నే నిట నున్నంత • కాల మింత
నజుడు వ్రాసిన నిటలాయు • రక్షరములు
చెఱిపి వేయుట, వైద్యుల • చెనఁటినోట
మట్టిగొట్టుటయును, నియా • మముగ జరుగు.

వ—ఔ నట్టే నిస్సంశయముగా జరుగును. శరీరధారులకు స్వాభావికముగా నెప్పుడో వచ్చుచావు కడుపు కాల్చి యిప్పుడే కలిగించుటచే బ్రహ్మవ్రాత భగ్నమగును. గ్రంథస్థామయసమవాయములో జేరని యనశనరోగములవలన భోజ్యవర్గమున కకాలనిర్యాణము సమగ్రహించుటచే జికిత్సకులజీవనమునకు భంగము కలుగును.

మనపరిసంగము నవుకర్లు విన్న నవ్వుకొందురు. ఈరెండుమూటలచేతి పందనము లందుకొని యింక దిక్కట్టి పెట్టుదురు. చేయుటకు బనియు బదార్థములు లేనప్పు డీసేవకుల నేల పెట్టినారు! గ్రహచారము!

తు—ఈపాటిసంసారరహస్య మెఱుఁగనిదానవు గృహకృత్యము లెట్లు నిర్వహించుకొనగలవో తెలియదు. పదార్థముల మనుసర్థము లేదా? అవి కాచుకొనుటకు గొందఱు నవుకర్లుండవలెను గదా? కుడ్యబలమునకు గవాటబలమునకు సేవకబల మింతుక తోడు. కాలములు వ్యత్యస్తముగా నున్నవి.

సాధ్యమైనంత మెల్లకువతోనే పరిజనమును గుదిర్చితిని. కతమంత కాదని సేవకులకు మనతోపాటు—అనగా మనవవుకర్లకు దగినట్లు—అన్నవస్త్రము లిచ్చు నేర్పాటులు చేసితిని. ఇచ్చి పుచ్చుకొనువ్యాపారము దక్కినంతగా మనకు బాహ్యప్రపంచముతో బనిలేదు. కనుక వారికట్టుబట్టలలో గవాక్షము లున్నవులోపలిసొమ్ము లుండునేమో కాని పైసొమ్ములు లంతగా లేవు. ఏలి దీర్ఘాజీర్ణరోగులను దీసికొనుటచే నెట్టకదన్న పేరు మనకు రాకుండ నాహారవ్యయము మిక్కిలి తక్కువ.

ఇది గాక యజీర్ణమునకు, దరిద్రునకు నతిసన్నిహితబాంధవ్యము. పో
వలె నన్నను నిద్ర రామిచే రాత్రులందు సేవకులు పాలుమాలిక లేక పని
చేయుచుందురు. మనను పోషించు నైనుగురు—జీతము బత్తెము నడు
గనివారీయజీర్ణరోగము లైదు—వెరసి పదిమంది, దేహమునకు దశేంద్రి
యములవలె మనగేహమునకు నిత్యపరిచారకులుగా నున్నారు. మన యా
దృష్ట మేమని చెప్పుదును? అందులో నుందుఁ డతివిశ్వాసపాత్రుఁడు.
కనుక నే వానిఁ గవాటరక్షకునిగా నేర్పఱిచితిని.

(నుందుఁడు ప్రవేశించును.)

నుం—బాబూ! ఎవ్వరో యిద్దఱు బాటసారులాతిథ్యార్థము వచ్చి తమదర్శన
మునకై లోగుమ్మముకడ వేచి యున్నారు. ఏమి సెలవు?

తు—సిగ్గులేక సెలవునకై వచ్చితివా? బాటమీఁద నుండవలసిన బాటసారులు
లోపలి కెట్లు వచ్చిరి? అతిథిసర్పగారుడ మగుమాయింట నర్ధరాత్రమున
నాతిథ్య మేమి నీపిండము? ఊరఁ బేరెఱుఁగనియుచిపిగొట్టులకు నా
సెలవు లేకుండఁ దలుపెట్లు తెఱచితివి? బుద్ధి పోయినదా? హాగరుఁ
బోతుఁదనము షోడచూపుచున్నదా?

నుం—(స్వ) నీకోపము నాకు మహాప్రసాదము. మండిపడుము. నా కేమియు
భయము లేదు, చచ్చుటకు బ్రతుకుటకుఁ గూడ సరిపడనిసగము చ
చ్చిపడిలిండితో నీసేవ యిఁక జేయలేను. నీయుద్యోగము నుండి తప్పిం
చుకొనునవసరమున కెదురు చూచుచున్నాను. దైవానుగ్రహమువలన
నది యిప్పుడు తటస్థింపవచ్చును. (ప్ర) స్వామీ! వర్షములోఁ దడిసి
చలిచే వడఁకుచు గొంతులు బ్రద్దలగునట్లఱచినపిమ్మట విని, వారిబాధ
సహింపలేక చేతులు బొబ్బలెక్కినను లెక్క సేయక బ్రహ్మభేద్యము
లగుతలుపులు దీసి యించుక త్రోవచేసితిని. మీ సెలవు లేకుండ లో
గుమ్మము దాఁటి లోపలికి రామని వారు ప్రమాణము చేసినారు. భ
యము లేదు.

తు—భయమున్నదో లేదో కానిసముండకొడుకున కేమి తెలియును? నీ

వంత శ్రమపడి నాకొంప కాయుటకు నేమి పుట్టినది నీఁగినది?

నుం—మాటలు తిన్నగా రానిండు. ఉప్పుపులుసు దిని చిరకాల మైనను మా
నాభిమానము లింకను జావలేదు. మనుష్యమాత్రుఁ డెవ్వఁడు వారిస్థి
తిఁ జూచి జాలిపడకుండలేఁడు. తమవంటినిష్కృపహృదయు లైనను వా
స్థితిలోఁ దలుపు తెఱచి యుందురనియే నాయభిప్రాయము. వాది
నేర మైనయెడల నింతటినుండి తమసేవనుండి నాకు విడుదల దయచేయ
వచ్చును. అందుకై నా కావంతచింతయు లేదు.

తు—(అప—వా) నుందునినోటనుండి యెన్నఁడు రానిమాటలు వచ్చుచున్నవి.
నామాటలచే మనసు నొచ్చినది కాఁబోలు. వీఁడు పోయిన వీనికి బ
దులుగా నింత చౌకగా నింతవిశ్వాసయోగ్యముగాఁ బనిచేయుభృత్యుఁడు
దొరకఁడు. బెదరింపుమాటలు సరిరావు గనుక లాలనవాక్యముల
తో వ్యవహారము సాగింపవలెను. ఏమనెదవు?

నుం—(అప—తు) మీ యిష్టము వచ్చినట్లు చేయుఁడు. భాగ్యమునకు విమోచనో
పాయములు లేకున్నను బానిసీని కనేకము లున్నవి.

తు—నుందా! ఇంతదాని కింతమాటంటివి? బిడ్డను దండ్రి కూఁకలు వేయఁ
డా? నీజాగ్రత్త హెచ్చుచేయుటకట్లంటిని కాని నీపై నా కేమైనఁ
గ్రోధమున్నదా? మంచియో చెడ్డయో చిరకాలమునుండి తలిదండ్రు
లవలె మే మున్నాము. బిడ్డవలె నీవు మెలఁగుచున్నావు. నీవు
వెళ్ళిన మాకు మఱియొక సేవకుఁడు దొరకక పోఁడు. నీకుఁ బనిదొరకక
పోదు. కాని చిరానుబంధము చిత్తమును బాధించును. ధనేషణము
కంటెను భృత్యైషణము చంపుకొనుట కష్టము. చూడు! నీచేతులు
బొబ్బలెక్కిన వంటివే! ఆమాటవినుటతోడనే నామనస్సు చివుక్కు
మన్నది సుమా. పరిచారకునిబాధ ప్రభువు నంటదా! మాతోపాటు
కలియో గంజియో నీవును ద్రాగుచున్నావు కాని కేవలము పస్తుండుట
లేదు కదా! నీకు మాయొద్ద నేమి బాధ యున్నది?

నుం—మరణము శీఘ్రముగ రాదేమి భగవంతుఁడా! యనుబాధ యొక్కటిద

కర్తవ్యమేదియు లేదు.

కడుపు వెన్నంటుకొనిపోవుచున్నది. అన్నభుక్తిలేని యజీర్ణరోగము. నిద్ర లేదు. ఇచ్చినొకకట్టుబట్టయు నయ్యవారలకి సడ్డించు చిల్లియు వ్వడపుజల్లెడ చింపి గదా! ఈబాధకంటె నరక బాధయైనను మేలు గాదా! ప్రజలమొగము చూచి పదేండ్లయినది. ద్వారముదగ్గఱఁ బ్రాఁతిన చేతనస్తంభమువలె నుంటిని.

ఈబాధలు చాలక దగ్గుబాధ యొకటి క్రొత్తగా వచ్చినది. ఎంత ప్రార్థించినను మందిప్పింపరైతిరి. వచ్చినదేదో మ్రింగఁదమన్నా జీతము లేదయ్యెను. ఇల్లుదాఁటిపోవుట యెంతకంటె లేకర్యెను. చేరము లేని చెఱసాల తటస్థించెను. నాయవస్థ పరమశత్రువునకైన వలదని భగవంతుని బ్రార్థించుచున్నాను.

తు— అయ్యో! ఎంతవెఱ్ఱివాఁడ వగుచున్నావు—నడచి యావలికిఁ బోవుట యొంటి లేకున్న నవ్వకరాని కంతనయము గాదా! బైటికిఁ బోనవసరము లేనప్పుడు ప్రాఁతచింపులైన నేమి పట్టువస్త్రములైన నేమి? కనువారు కన్నులు మూసికొనకుండఁ గాసంత యాచ్ఛాదనము మాత్రమే కావలయును.

ఇఁక దగ్గుమాట—శరీరమని యొకటి యున్నప్పుడేదో యొక యస్వస్థత రాకమానదు. వచ్చినప్పుడు మాత్రము తొందరపడి యాది యాది మ్రింగఁగూడదు. రోగపడుట శరీరమునకెట్లు స్వాభావికమో తనయంతటఁ దాను కుదుర్చుకొనుటయు నట్లే స్వాభావికము. ఔషధములు ప్రకృతిమార్గమున కవరోధకములుగాని సహకారులుగావు. అన్నపానములు కొంచెము తగ్గించుకొనియు, నెనరిమనుజుల వారు కొంచె మెక్కువగాఁ జేసి దేహమునకు వ్యాయామ మిచ్చియు, మన మాప్రకృతి వైద్యునికిఁ దోడ్పడవలెను. అందుచేతనే నీదగ్గుఁగూర్చి యుదాసీనుఁడనై యుంటిని గాని, మందిప్పింపలేక గాదు.

ఒకవేళ నీవు మందు పుచ్చుకొనక తప్పదన్న, వామందు మనపెరటి

లోనే సమృద్ధముగ నున్నది. అది కాసమునకు మంచి పరమహంసక్రియ. ఇతరులకు మాత్రము చెప్పకుము. ఈరహస్యము మనమిద్దఱిలోనే యుండవలయును. చూడు! నిత్యము ప్రాతఃకాలమున లేచి—నీకు నిద్ర పట్టుట లేదు కనుక లేచుటకుఁ బ్రయత్నమే యక్కఱ లేదు. పెరటిలోనికి వెళ్ళి యట నడవిలాగున బెరుఁగుచున్న చెముడుచివుళ్ళు మూఁడు వ్రేళ్ళకు లొంగినన్ని త్రుంచి, పాడుమపట్టంత యుప్పుతో—చవుడైనను బాధలేదులే—కలిపి కసపిస నమిలి మ్రింగుము. ఇట్లుమూఁడుగోజులు చేసిన, సుస్పాతికనువ్విసము రోగము తగ్గును. శేషించినది పైపథ్యమునఁ బోవును. పథ్యము మాత్రము కఠినముగాఁ జేయవలెను. లంఘన ముత్తమము. లంఘనము చేయలేనియెడల గొంచెము గంజితోఁ గాలక్షేపము చేయవలెను. మంచినీళ్ళు మాత్రము కావలసినన్ని త్రాగవచ్చును. ఈపరమహంసక్రియ జిహ్వకుఁ గూడఁ జాల నింపుగానుండును. ఎట్టిదైనను బ్రకృతిచికిత్సకుఁ దరువాతిది. వ్యాధి ప్రకృతికి వదలిపెట్టుటయే ప్రథమపక్షము.

తు—(అప—తు) ఈసావలి చదువు లన్నియుఁ గొలువుకాఁడగునందునని యెదుట నేల చదివెదరు? మన యుభయులు మున్నప్పుడిట్టి పంచాంగములు విప్పవచ్చును. అతఁడు వచ్చినపని యేదో చూచి పంపివేయుఁడు. (ప్ర) సుందా! ఇఁక బ్రతికినన్నినాళ్ళు బ్రతుకవు. కష్టమో సుఖమో, ఈ న్నకొలువులోనే యుండి శేషకాలము గడపుకొనుమని యయ్యగారియభిప్రాయము. నాకు నట్లే తోఁచుచున్నది.

సుం—చిత్తమమ్మా! వేసఁగిలో పీవనవలెఁ దయయాదరణ ముండుటచేతనే యింతకాల మగ్గిపంటి యయ్యగారికొలువులో నుండఁగలిగితిని. అతిథుల మాట యేమనెదరో?

తు—సుందా! నామీఁదఁ గోప మింకను బోలేదా? ఆప్రశ్న నన్నే యడుగరాదా? మనభోజనములైనవి కదా! వృథాగాఁ బాఱవేయుటేల యని సరిగా సరిపోవునదే వండుకొందుము గదా! ఇఁక నతిథుల కన్న

మెక్కడిది? నోటితో లేదనక మిగిలిన దేదో పడవేసి నేతితో లేదనుట
మన్న వాఁడు గాక పిశాచభిక్షుకులవలె నిద్దుఱ వచ్చి పైఁబడిరా
రని చెప్పుచుంటివి. ఏమిచేయుటకుఁ దోఁచుటలేదు

సుం—ఈవిషయములో అమ్మగారి యాలోచన పుచ్చుకొని మఱిచేదనుట మంచి
దని నామనవి. ఒకఁడు వృద్ధుఁడు, రెండవవాఁడు సుకుమారుఁ డగు
బాలుఁడు.

తు—అందుచేతనే మఱింతచిత్తాందోళనము—కయరికిఁగాకు ముందువెనుకలు
స్థూలము లైనట్లు, లాయములో కీచివర నాచివర నాఁకలి యత్యధికము
గా నుండును. వృద్ధుఁడు బోసినోటివలె నమలకుండ మ్రింగును. బా
లుఁ డినుక నేలవలెఁ గనఁబడకుండ నున్నదానినెల్లఁ దీర్చివేయును.
(ఆలోచించి) వీలుపడదు పొండని చెప్పలేక పోయినావా?

సుం—ఆమాత్రపు టుపాయము మీ సేవకులకు స్ఫురింపకుండునా? చెప్పినాను.
ఆమాట మీనోటనే యనిపించుకొని కాని వెళ్ళమని వారు చెప్పినారు.

తు—ఏమి? మహామూర్ఖులవలెనున్నారే?

వ—నాథా! నేను గాఁపురమునకు వచ్చినప్పటినుండియు, నవకరులబంటి వేఱు
గనుక, మాఱువిస్తరి చూచుచ్చట తీఱలేదు. ఆకోరిక యిప్పుడు
సఫలము చేసుకొనవలెను. అన్నము సరిపోయినను దిమయాజ్ఞ యైనచో
ముఱల వండి పెట్టెదను. నాకేమియు శ్రమలేదు.

తు—(స్వ) తిన్నగా నన్న వస్త్రము లిచ్చుట లేదని నన్ను దెప్పినప్పుడే నా
బుడిబుడికన్నీళ్ళకు బొల్లుశరీములను! ఈవేళ భార్యయు భృత్యుఁడు
గలిసి పాయిల్లు గుల్లచేసి, నట్టేటఁ బెట్టఁదలఁచుకొన్నారు. నే నేమి
చేయుదును? వలదన్న సుందుఁడు కొలువుమానుకొని పోవునేమో!
పెండ్లాము, పోలేదు గాని, పెదవులు విఱుచుచుఁ బాగ్యవశూలపై
యుండును. (ప్ర) భార్యయుచ్చటఁ దీర్చుటకంటెఁ బతికిఁ గావలసి
నదేది? నీవు శ్రమపడి వండనక్కఱలేదు, వడ్డింపనక్కఱలేదు.

అతురున నెందో కొంత యుండక పోదు. సుందుఁడు వారిని దీసికొని
వెళ్ళి పానభోజనపురవిలోఁ బ్రవేశపెట్టి యూగాలఁ గావలియుండును.
పదినిమిషములసంతకు నాకక్కడఁ బచనపాత్రలలో శేషించినదంతయు
యాత్రేచ్ఛగా భుజించి నీరుపాత్రలలోని మంచినీరు కడుపునిండఁ ద్రావి
పనునొకంచినినిమిషముల నీరాకికి రావలెను. సుందుఁడు వారిని నాల్గు
నిమిషములు జాగ్రత్తగాఁ బరీక్షించి పనిలేదనివిషయమున వాకిటిపైకి
సాగనంపి, తలుపులు పదిలముగా వేసి, పదియాఱవనిమిషమున జరిగిన
దంతయు నాకు విన్నవించుకొనవలెను. ఇంతే నే బాగుగా నాలోచిం
చి విధించుశిక్ష నాసేవయాజ్ఞ. అది మార్చుటకు వీలులేదు. మీ కి
వని నోరెత్తఁగూడదు.

వ—ప్రాణేశా! రాత్రి వచనాగారములో నన్నపాత్రలఁ గనుగొని, విస్తళ్ళు
వేసికొని, యున్నగోడల నన్నము కూర గ్రుమ్మికొని, పెట్టుకొని, తిని
పదినిమిషములలో నీరాకికి మనుష్యమాత్రు లైన క్రొత్తవారు రాఁగలరా?

తు—మాటాడఁగూడ దనుచున్నప్పుడు మాటాడెద వేల? చీమలకుఁ బిల్లులకుఁ
గుక్కలకు సాధ్యముగనిది మనుష్యులకు సాధ్యముగా కేమి? అదృష్ట
మున్నంతే యన్నమునుండును. అందులోఁ బెట్టిపుట్టినంత పొట్టలలోఁ
బడును. ఊరక పొమ్మనక. యీన్న దేమో పెట్టినానని సంతోషించి
పోరా? అట్లు చేయనిగోడల నాతిథ్యమున కనర్హులు. అనర్హులై
నచో నపాత్రదానఫలమున నన్ను మిమ్ము నంటి నరకమునఁ బడఁద్రో
యును.

సుం—అమ్మా! ఇంతవఱకు అవచ్చినవారును మనము సదృష్టవంతులమే. అయ్యా
గారి సెలవుప్రకారము చేసెదను వారిని దర్శనమునకుఁ దీసికొనిరనా?

తు—తీసికొనివచ్చు టెందులకు? దర్శనమునకుఁ బూర్వమే వారిరాకే నేతి
లోఁ బడినది. అభీష్టసిద్ధి యైనది.

సుం—(స్వ) అట్టి సమయము కన్న మున్నయెదు. (ప్ర) మీదర్శనము చేయకుండ
వెళ్ళమని పట్టుపట్టినారు.

సు—ఊఁ—పట్టు దగ్గిరమనోరమునిఁ జెప్ప—పట్టు—వక్షేమి? దాఁచి పెట్టి నా యం కాఁ బోయు—పో—(కనుగొని) ఇగాఁ చికొనిరా!—

(పోయి తీసికొనివచ్చును).

సు—(అప—వ) అగ్నోయ్యి! చింబోతుపద్యాదీ! గద్దపుకర్తృదుల నమ్మకాము కాదు. ఓహో! వీ రెవరు? కాకిబంగారునా! కనకపుపెన్నవారా! అది పైమెఱుఁగుఁబట్టి యెట్లు తెలియును? కాని యితనిఁ జూచుటకో డని నా కేదో యొక మనోవికారము గలుగుచున్నది. చూచితివా యితని సోయగము!—అపురూపమైనదను. అగ్నిసాన్నిధ్యము నవెన్న ద్రవించునట్లితని తేజముచేత నామనసు కరఁగుచున్నట్లున్నది.

వ—(అప—వ) ఇది శుభసూచకమే నాథా! అమ్ముద్దుబిడ్డ యెంతయాఁకటిబాధతో నున్నాఁడో!

సు—(అప—వ) సఖీ! ఇట్టిస్థితిలో సంసారుల మనస్సు కట్టిపెట్టుకొనవలెను, గాని పైపైనెన్నలనే బేలుపడఁగూడదు. ఆకసాక్షిత మవ్వలఁ బాఱవేసిన, నిను మనిశ్చయమైకొనందును. ఇతనిని వేగ సాగనంపవలెను. (పైకి) బాబూ! నీ పేరేమి?

దా—దాకుఁడు?

సు—అతనిపేరు?

పా—నా పేరు పావకుఁడు.

దా—క్షుద్బాధచే వచ్చితిమి. శీతబాధయు వర్షబాధయు మీ వ్యాగపాతకునిప్పుడు యని పోయెను. ఆఁకటిబాధ తమయనుగ్రహముచేఁ బోవలెను. మనవి చేసికొనఁదలఁచుకొన్న దంతయు సంగ్రహముగా మనవిచేసికొంటిని.

వ—బిడ్డా! బడలి యున్నావు కాఁబోలు. విస్తరించి చెప్పనక్కఱ లేదు.

దా—తల్లీ! అడుగనిదే యమ్మయైనను బెట్టదని యీమాత్రమైనను జెప్పవలసి వచ్చినది. నాబడలిక కేమి గాని, యీయతిశ్వరుఁడెంతో బడలియు

న్నాఁడు. ఇఁక క్షుద్బాధ భరింపలేఁడు.

సు—దారకా! మీ కోసఁగునాతిథ్యము ను గూర్చి మీ రిక్కడకు రాకముందే మందునితో వివరముగాఁ జెప్పి యున్నాము. అతఁడు చెప్పినట్లు చేసి మీరు మీ దారిని బోవచ్చును. (స్వ) మతి యొకసారి యితనిఁ గనఁబడుమఁదునా? చూడనకొలఁది మనస్సైర్యము సడలును గాన, నట్లు చేయఁగూడదు.

(సుగ్గురు నిష్క్రమింతురు.)

సు—వసుంధరా! పాధ్యాయముఁబడి యట్లు చిత్రరువ్రలవలె నెంతసేపుంటిమో చెప్పఁగలవా?

వ—చెప్ప లేను. కాలజ్ఞ మగకోటి కుఁ తవంశ బానస్త్రులీఁ బడసితిమి గాని లేనిచో నట్లే యుండి యుందుము.

సు—ఒకటి యూహింపఁగలను. వారు వెళ్ళియింకను బదినిమిషములు గాలేదని మాత్రము చెప్పవచ్చును. కాలబోధనసాధనము నందుని యొద్ద నున్నది గాదా?

వ—ఔను. మీ ధ్యానవిషయ మేదో సెలవిచ్చెదరా?

సు— గీ. పాండిడికాసులపైఁ బాఱు • స్వాంత మిపుడు
కారణంబేమొ తెలియదు! • కనకశోభ
గ్రక్కు చానంద మొసఁగుదా • దకునిముద్దు
మొగముపై వ్రాలి యట నిల్చె • వగిడిరాదు.

ఈటపకాంతి పడినప్పుడా నుదకాంకురనాల్యముకులింబ మెట్లు కొతళలాడెనో చూచితివా? భర్తనుకంటెను దర్శనీయమై పావనము దకని మలగుసద్భావము లేవహింపచమునఁ గొన్ని యూఁదవచ్చును. నీమన సెక్కడకుఁ బోయినదో చెప్పెదవా! వసుంధరా!

వ—చిత్తము. బొంది యిం దున్నది కాని మన సాయతిథులతోఁ బోయి పో

కళాలలో వారితోఁ బ్రాహ్మలకై తెవనకొనుచు నాహారము గోఁకకొను చుఁ జాలక పోయెఁగదా యని జలజలఁ గన్నీళ్ళు రాల్చుచు నర్థభుక్తి చేసెనత్యాయూప మనుచున్నది పాపము! వారిగతి యేమైనదో సుం డుఁడు వచ్చి చెప్పినఁగాని తెలియదు.

(సుముఁడు ప్రవేశించును).

తు—ఏమి? అట్లు రోఁజుచు వచ్చినావు?

సుం—బాబూ! ఒకటి గాదు, కారణములు మూడు.

తు—అవి యేవి?

సుం—శరీరవ్యాయామముచే దగ్గు తగ్గునంటిరి కాని, యీసేవాశ్రమించే కాసము హెచ్చయి రోఁజు పుట్టినది. ఇది ప్రథమకారణము.

తమకు పనియేమనిమిషములు గడుపొసంగితిరి. అల్పకాలములోఁ దమకిప్పటి తాతీర్థ్యానుశాసనమంత్రార్థ మాయిద్దఱకు విప్పి చెప్పుట—అతిథులను ఉపమించి లోపలికిఁ బంపుట—వారు లేకిమెతుకు తేజినోటఁ బడవేసికొనుట—ఈతలికి వచ్చుట—హరి నామాదమస్తకము వరిక్షించుట—అవలికి సాగనంపుట—అంకవ్మలంతలల పుల్ల దీసి తిరుగ మూసి గడియవేయుట—ప్యాససానను విన్నవించుకొనుట కిటుకువచ్చుట—ఇన్నియు గడుపు గడవకముందు కావలెను గదా. ఈమన్నకేళి మాత్రము ద్వితీయకారణము:

తు—మూడవ కారణము?

సుం—అదియే ముఖ్యమైనది. మనసు కుదురుపఱుచుకొని మనవి చేసికొనెదను.

తు—తొందరకప్పునండి తొంగి చూచుచు ప్రతిబింబము వలె నీబట్టమాటునుండి నిగనిగలాడుచున్నదది యేమి?

సుం—అదే మూడవ కారణము. (స్వ) హిరణ్యమును బహిపట్టుటలో నిట్టివేటకుఁ దక్కలేదు.

వ—తృణగ్రసప్రసాదనిముఖమి మిపునే యనేకాసముతోఁ గప్పబడుచున్నది. నేను మిమ్ము తెకొలాభ మున్నది.

సుం—ఏలాభము లేకుండఁ దేగులుగొంటునో రీతులు తెగించి వాఁగలేదు. చా చారకున కిన్నఁడు లేనిపద్యరచనాసామర్థ్యము కలుగట ప్రభువునకుఁ బరమానందదాయక మగుపద్యార్థము లభించునని యింకొక శుభసూచన.

వ—ఏదీ! ఏదీ! ఆపద్యము!

సుం—

చ. నలుపుగొలంది రుద్రజట ♦ నాసిక కింపగు తావి గొల్పు; గొ
డ్డలిగొని కొట్టుహంతకే, ద ♦ డంబుగఁ గొట్టుకొలంది సౌరభం
బొలుకుఁ బటీరభూజ; మని ♦ యుర్విఁ బ్రసిద్ధముగాఁగ, గట్టిదె
బ్బలు దినిపుష్టివెట్టుటయుఁ ♦ బస్తుపరుస్వభావమానమిచ్చుటన్.

తు—సుందా! శాఖాచంక్రమణము మాని జరిగిన దేదో చెప్పవఁ జెప్పరాదా? ఇక్కడ దెబ్బలు గొట్టి పస్తుపెట్టిన వారెవరు? ముద్దుపెట్టి బహుమాన మిచ్చిన వారెవరు?

సుం—తమయాజ్ఞానుసారముగ జరుగవలసినదంతయుఁ బావుగంటలోనే జరిగినది. ఒకనిమిషమైన నెక్కువకాలేదు.

వారు లోపలఁ బ్రవేశించిరి. గడియారము గంటలుకొట్టునట్లు నా గొంతుక యీవలనుండి నిమిషములు గొట్టినది. ఇద్దఱకుఁ గాదు కదా! ఒక శిశువునకైన సరిపడినయాహారము దొరకదట. ఉన్న కాసంత యన్నము పావనునకుఁ బెట్టి దారకుఁడు నీరముతోనే కడుపు నిండించు కొన్నాఁడట.

వ—హరి హరీ! ఇఁక రెండవభాగమునకుఁ బ్రత్యుత్తరమిమ్ము.

సుం—అది ప్రభువుతోనే మనవిచేసికొనెదను. నీరాహారబాధయు విరళవస్త్ర బాధయు నొక్కటేకనుక నిదే పస్తని చెప్పవచ్చును. పస్తు గావించుట కడుపుమీఁద దెబ్బగొట్టుట కనుక దేవరవారే యాదెబ్బలు గొట్టి వస్తున్నారు.

తు—(స్వ) ఎంతపని చేసితిని? వసుంధర వండిపెట్టెద నన్నప్పుడు నుంచి దవ

పిలుపించవచ్చు. [illegible]. (ప్ర) మాధవా! గద్దించినా రవయు? భయమున్నదా యేమి?

సుం—ఓపిక పట్టుడు. అన్నియుఁ జెప్పెదను.

జాలిపడవలసినదేమీ లేదు. వెనుకటికన్న ముద్దు. పాప! మా ద్వారకకుఁ జనుదెంచినప్పుడు [illegible] ప్రమోదభరితాత్ము లమై వచ్చితిమి! [illegible] నాగరక యా [illegible], [illegible] ప్రమాణాన్ని [illegible] దిగులు బాపినమహానుభావుఁడు [illegible] సువర్ణమయమగు [illegible] కన్న [illegible] చెప్పి [illegible] నారాయణ [illegible] యిచ్చి [illegible] తప్పించుకొన్న [illegible] బరుగున [illegible] చేసెను. [illegible] బహుమానరూపముంబనను—ద్వారకయందే యుంచుకొనుఁడు (ఇచ్చును)

వసు—[illegible] ధరా! నేను మాతృమూర్తినా? [illegible] జేసినది పుణ్యమా? [illegible] వరిహాసమునకు [illegible] అగునట్లు దారకు [illegible] ప్రసాదమునకు నాకు [illegible] ప్రాణములు [illegible] దుఃఖించి [illegible] తల్లికి సంతోషించి కృతజ్ఞత చూపినాఁడు. [illegible] పాత్ర [illegible] నా [illegible] నావలసినవారు [illegible] వచ్చుచున్నది.

సు—(స్వ) [illegible] మిత్రుఁడు, నాకు, మనవరిచారకులకుఁ గూడ [illegible] యమః—రము.

వసు—అయ్యో! ఏంత యాఁపికొంద మన్నను [illegible] నన్ను మించి [illegible]. ద్వారకా బాలకా!

గీ. కాళికేనియుఁ జాలని • కణము లేటి
మిత్రునకుఁ జెక్కి నీ వొక • మొత్తమునఁ దినక
బ్రహ్మజాతిరత్నంబుల • నర్పణాక
కృపణునకుఁ గాక, దాఁ బంపి • తెలిసినావె?

[illegible] మొత్తములకే [illegible] బంగారు [illegible] చేసితి విగదా! [illegible] కూడ పెట్టిన [illegible] యుండునో?

సుం—మాధవా! [illegible] కాంచోటు! [illegible]
[illegible] కాని [illegible]—

వసు—వసుంధరా! [illegible] నిన్ను—[illegible] మెట్టు [illegible] చెప్పవా?

వ—నాథా! మీ [illegible] నను, [illegible] మనసిచ్చిన దొరకదే! [illegible] ?

సు—(ప్రాణప్రియా! [illegible] చెప్పుదును. ఇప్పుడు [illegible] వినుచున్నను.

గీ. చక్షురానందమిచ్చువ • జ్వాలికవలు
కనుపుకొఁ బశి [illegible] • కర్ణిక [illegible]
నంపదయు [illegible] • [illegible]
[illegible] దూరితకలిగింపు • [illegible].

సు—(స్వ) [illegible] [illegible] [illegible] స్వరూపము [illegible] సత్వాత్మకి [illegible]
(ప్ర) ప్రాణేశ్వరా! అంత [illegible] కరుణించి [illegible] [illegible]

ము లేదు కదా!

తు—నీనిశ్చయము చే నే నొనర్చిన నిరంకుశ దురాచారతా సత్కారము చే నిగనిగలాడు నీకాంచనమాణిక్య పాత్రి లభించుట చూచి యంతఃకరణశుద్ధిగా నతిథుల కును భ్యాగతులకు నాశ్యాయోగ్యముగా నన్నము పెట్టిన నెంతయానంద ము నాకుఁ గలుగునో యిప్పుడు తెలియుచున్నది. అర్థసంపత్తి సమృద్ధముగ నుండియు సత్పాత్రమ్యా కార్య మొకటియైనఁ జేయలేక పోయితిని కదా యని చిత్తము చిచ్చులోఁ బడ్డశలభమువలెఁ గొట్టుకొని పరితపించుచున్నది. హా! దారకా! అమూల్యరత్న కాంచనశక్తితో నంతర్గంగము న మ్మాడిచివేయుచున్నావు సుమా— తీయనివిషపానకము గిన్నెతో ప్రాణములు తీయుచున్నావు సుమా!

సుం—మహాప్రభూ! దారకుఁడు చేసినది యుపకారమా యపకారమా!

తు—ఉపకారమేల! అయిననేమి? శస్త్రవైద్యునిచికిత్సవలెఁ దాత్కాలికబాధ విశేషముగా నున్నది.

ధు—విధి చేసిన నానాదుర్విధముని యానవపాపభాగ్యనికృపచే మీకుఁ దోఁచుచున్నదో యది వెంటనే చేయు ప్రయత్నములు చేసిన మీదుఃఖము—దానితో నాదుఃఖము—పోవునని నాయభిప్రాయము. యథాపూర్వముగా వాదములోనికి మాత్రము దిగితి రేని వాయిమూసికొనుట దక్క మఱేమియుఁ జేయలేను.

తు—ఆపని నేనే చేసెదను. వాదముతో నాకికఁ బనిలేదు.

గీ. బుద్ధినైశిత్య మున్నట్టి ♦ పూరుషుండు
తనకు నెయ్యది యిష్టమో ♦ దాని వాద
మున ప్రతివాదివక్త్రంబు ♦ మూసి నిలుపు
నంతమాత్రాన నది ధర్మ ♦ మనఁగరాదు.

గీ. గ్రంథ మొక్కటి కర్తయై ♦ కన్నుచు, దాని
నుండి ద్వైతము ద్వైతము ♦ నొండు మతము

ల్లు లాగఁగఁజాలిరె ♦ కల్పితపదులు
స్వప్రియార్థావబోధన ♦ వ్యాఖ్యఁ గాక.

గీ. లబ్ధమయె నంచిదని నాకు ♦ లోఁచె దోఁచ
దానిఁ బోషింప నగుయుక్తి ♦ తతులుఁ దోఁచె
వసుసుఖాధికసుఖము చూ ♦ పట్టఁ గాని
పూర్వవాదంబు లన్నియుఁ ♦ బొల్లులయ్యె

ధు—శుభమస్తు—కాని నే నొకసంగతి మనవిచేసికొనెదను. దయతో నాకు క్షమింపవలెను.

తు—అది యేమో యథేచ్ఛముగాఁ జెప్పవచ్చును. నాకీమణి! నాకిది క్రొత్త జన్మము సుమా!

ధు—వల్లభా! దీర్ఘశోకములు తీరుగుటతోడనే దయ్యాపుటాకలి పుట్టుట స్వభావము. అట్లే యర్థశోధ మతిరంజఁగానే యతివ్యయామయ మంకురింపవచ్చును. జాగ్రత్తగాఁ బ్రవర్తింపవలెను. అమితత్వము సర్వదా సర్వథా వర్జనీయము.

తు—నీయిష్టమువచ్చినట్లు చేయుము. అంధునివడపుసట్లు వచ్చిన సంసార కృత్యములలో నీవు గదా నడపవలసినదానవు. నీవు బోధమదేశికురాలవు. దారకుఁడు రెండవగురువు. ఉదయము తెల తెలఁ బోవుచున్నది. తెల్లవారుచున్నది కాఁబోలు. మనము పోయి ప్రాతఃకాలకృత్యములు నిర్వర్తించుకొని తగినయేర్పాటులు చేసికొందము. నుతుఁడు పోయినపితకువలెనా కెంత యేడ్పు వచ్చెను. ఇప్పుడెంతదుఃఖము వచ్చినదో యిఁక నంతసంతోషపడెదను.

సీ. పగలు రాత్రియు రాత్రి ♦ పగలుగా నీ వింకఁ
గాలమూ! తెల్లకిందు ♦ గాకు మమ్మ

వ్యర్థంబుగా నున్న • యర్థమా! నీవింకఁ
బరపీడఁ బాపఁగా • నరుగుమమ్మ
చిక్కఁ జేద్పుచుందు • సేవకులార! జీ
వింపుఁడీ యింకఁ బుష్టి • విపులతుష్టి
స్రుక్కఁ గల్యంబైన • సుదతిరో! నీ వింకఁ
బూవినతంగేసు • పోల్కి నుండు
గీ. మోతుపాదుఁడ! నీ విఁక • నుర్విఁ జోర
భయరహితచిత్తశాంతిని • బ్రతుకుమయ్య!
పేదప్రాణులకష్టంబు • లేమికోలఁది
నీకుఁ జిత్తప్రమోదంబు • నెగడు నింక!
ఆ. నిధనవేళ ధనము • నే నెట్లు డిగనాడి
పోవఁగలనొ యంచుఁ • బొగులుచుంటి
నింతవఱకు; నింక • నిలఁ గల్గువివిధార్త
జనమె ప్రాణబంధు • చయము నాకు.

వడ్డి యక్కఱలే, దసలంతయు నీ విచ్చితివి గనుక ఋణము తీఱినదని యిప్పుడే నారాయణశర్మ కుగ్గడము వ్రాసి ఋణపత్రముతోఁ బంపెదను.

—నాకుఁ బరమానందముగ నున్నది.

(అందఱు నిష్క్రమింతురు.)

శ్రీ

రామచంద్రాయ

వ న వా సి.

షష్ఠాంకము.

ప్రదేశము—తంతిపురసన్నివేశము.

ప్రవేశము—నముచి, దుందుభుఁడు.

న—దుందుభా! చిరకాలము మనప్రభువుగారికొలువులో నున్న మనకుఁ బెద్దవిపత్తే వచ్చినది.

దుం—మనకు విపత్తేమి?

న—ప్రభుప్రకష్టము భృత్యులది కాదా? తల పగిలిన దక్కినయంగములు బ్రతుకఁ గలవా?

ఆ. లేక లేక ముదిమి • నేకపుత్త్రుఁడు కల్గి
మురువుమురిపెములను • మూఁడువత్స
రములు తల్లిఁ దండ్రి • రంజించి దుఃఖాబ్ధి
వారి ముంచి రాత్రి • జాఱిపోయె.

దుం—విత్తుదర్శనము, శిశ్వస్తాదర్శనము, బిడాలదర్శనము చేసితోడనే కార్యము గూడదని పెద్దలు చెప్పుదురు. భయపడినట్లే యిమాకు క్షేమము కలిగినది.

న—అరెండవవాఁడు—దాతకుఁడు—శిశ్వస్త కాఁడే! మాపాపాఁగుఁ దైవకాలుఁడే.

దుం—వానికేమి లే. విశ్వస్తకాకపోయిన బిడాలజాతివాఁడు. వసిఁడిపిల్లి.

వ—కాకతాళీయన్యాయముగాఁ గలిగినయాపదకు వారు కారకు లెట్లగుదురు?

దుం—మనము శ్రద్ధగా నెంతభక్తిశ్రద్ధలతో నెంతవినయవిధేయతలతో వారి కాతిథ్యము జరిపినారు! అంతయు బూడిదలోఁ బోసినపన్నీరైపోయినది. యతి, సేవనకు బదులుగా శాప మిచ్చినట్లు జరిగినది. కీడు నోటితోఁ జెప్పి చేతితోఁ జేయవలెనా యేమి? ఉత్తరకార్యమునకుఁ బూర్వము జరిగినది కారణ మందురు. కానీ, కాకపోనీ!

వ—పిల్లి పిట్టఁ బట్టుకొని పిలుకుమార్చినట్లు జన్నిపట్టుకొని జాడించి చక్కనిచిల్లవానిఁ జంపివేసినది.

దుం—సరే, యది యత్యంతిక కారణము. దూరకారణ మప్రత్యక్షమై వేఱుగా నుండవచ్చును.

వ—మనకొల్లి, ముజ్జానాతిసతిభక్తియు నతిథిపూజయు నైన ప్రామాణ్యదంపతుల నాచరియుండి కావలెకపోయినవి వైభవాభిజాత్యములఁ బరికింపక యన్నపానాదు లిచ్చుటలో నాదరణముతో నన్నము పెట్టుటలో నే యుకొన్నలకోను వేయినేతులకోను మెండుగన దా యిల్లాలు, పాపము!

దుం—సరే కాని, పుత్రజనన మైనకొలుపాకఁ బ్రభువుగారికిఁ దత్పూర్వ మున్నశోకపకారపరాయణత్వము, దాతృత్వము, పరమార్థచింతయు, దేశాభిమానశక్తి, యున్నట్లఁగపడుట లేదుసుమా!

వ—అగపడకపోవుట యంత యాశ్చర్యము గాదు.

గీ. హృదయకాసారమున నున్న • ప్రేమరసము
పాఱి తనపుట కొనఁ డెక్కు • వగను బుట్టె;
దాన నన్యులపైఁ బ్రేమ • తగ్గిపోయె,
విరివి పెరిఁగిన నిమ్నత • తఱుఁగుఁ గాదె!

దుం—అన్ని పట్ల సమానమైనకోఁ గున్న నీవు చెప్పినట్లనుకొనవచ్చును గాని యున్న ప్రేమయంతయు నుదయించినసుతునిపైకే ప్రసరించుచుండెను.

ఆ. చిఱుచిటుకు సన్న • శిశు వేమి యయ్యెనో
యనుచుఁ బరువువెట్టు • నతనికడకు
స్వప్నభాషణముల • జాగ్రదవస్థను
బిడ్డచింత దక్క • వేఱు లేదు.

ఒకనాఁడు "బాబూ! మీ సౌఖ్యము మీరు చూచుకొనుట లేదు. పట్టిపైనింత వ్యామోహ ముంచుకొనకుఁ" డని జడియుచు జడియుచు నే నననఁగా, "దుండుకా! గొడ్డునకు బిడ్డనేమి తెలియును? నీకీజోలి యేలనే? సీవని నీవు చూచుకొనరాదా" యని నన్నుఁ గసరినాఁడు.

వ—ఏమైన నేమి, కడుపుతీపునే నిప్పుడు భార్యాభర్తలు ఫలపించుచున్నారు. పుత్రుఁడు పరవశతుల్యుఁడైనాఁడు.

దుం—సూక్తిసూక్తులు చేయుచుపలి బాఁపనయ్య లామాట లున్నశ్లోకమునే పూర్వము మన్యాగాదియొదుటఁ జదువుచుండెడివారు. సంతానము గలిగి సతరునాత మాత్రమదిమాని యపుత్రకులు నరకప్రాప్తులనియుఁ బాత్రవంతులు పుణ్యాత్ములనియు నేమేమో చెప్పిరి. ఇప్పుడు పాపము! పరామర్శవాక్యములకు వెనుకటిశ్లోకమే యుపయోగపడునని తోఁచుచున్నది.

వ—దుండుకా! ప్రభువుగారు యతిద్వయమును వీడుకొలుపునపుడు దిక్కు-దిక్కుటడవిమార్గములలో వారికిఁ గావలసినతోడ చూపి యేఱు దాఁటించి రమ్మని నీ కాజ్ఞయిచ్చిరి కదా నీ వింక నిక్కడ నేయున్నావేమి?

దుం—వారు చెఱువుదగ్గఱఁ బ్రాతఃకాలకృత్యములు తీర్చుకొనుటకుఁ గొంచెము సేపాఁగుదు మనుటచే నీతో మాటలాడుటకై నే నిక్కడకువచ్చితిని. ఇప్పుడే పోయి వారిఁ గలిసికొనెదను.

వ—పాపము! వారి కాలస్యము కానేల? ఇంతకంటెఁ గ్రొత్తసమాచారము లేమియు లేవుగనుక మన మిఁకఁ బోవుదమా?

దుం—నేను వచ్చినదని చెప్పకొనకే లేదు. తొందరపడుచున్నట్లున్నావు.
మీ యిద్దరి పొత్తుకాన్య మేటియూ లేదు కద?

వ—ఏమియూ లేదు. నీవని యేల చెప్పము.

దుం—ఎన్నికాలము మనకీ కొలువు?

వ—నేను గ్రహించినకాలము. వచ్చియుండి నిర్వాహింతునా.

దుం—ఆ మాట మొక్కలు చెప్పదగినది లేదు. తొలి కాలదినముల కాలము దొ
క్కుచుండును యేనా? ముందుమార్గము చూచుకొనుట యున్నదా?

వ—భాగ్యవశమైన యిప్పటి సుఖము నేటికొనవు! ఇంతకాలము తానక సేరికొను
మా నాథునకును వచ్చియుండుచుండగా మున్ముందు మార్గము చూచుకొనుట.

దుం—నెల కొక మారైనా గుచ్చి చెప్పని నలువ జేసికొనిన, దేవాలయములకు కట్ట
యగుదు?

వ—తీండి నాను కొను మానెదవా నేమి?

దుం—పెద్ద మానులన్న మురికిగను చూచునేనా.

వ—కాక నేమి నే ఘూము నెదవు? ఈనంగిలిగిమాటలు మాని లోకుల నున్నదే
మొప్పెక వాలుగ్రకులను.

దుం—ఇద్దరు గున్నమాదల నేల చెప్పినట్లు చేయవచ్చును. లేనిచో నిక్కడ
జాగ్రత్తగ మంత్రము "నావాయన్నలోనే మాటుకుచేద" నని
యాచేతిలో చేయివేసిన మాదల చెప్పెదను.

వ—అట్లే—చెప్పను. (చేతిలో చేయి వేయును).

దుం—ముక్కాకృతము, మంచావాడియు ముసలివాడైనాడో, కాలోచితముగా
నేకదా!

వ—కొను.

దుం—నా కివిశేషమైనమూర్తి యింట్లో యున్నది కదా!

వ—ఉన్నది.

దుం—ఎవరికోస మాయమూర్తి ఇంతయు దినముగా పడవలెనో యామెక్క
దినము వెన్నరాత్రి పదమువరకు నకు తెంచేస్తిగదా!

వ—ఔను, పాపము!

దుం—ఆయమూర్తి యమునవిరించుటకు బిడ్డలకునారి భృత్యులే కదా కావ
దాయెను!

వ—ఏమో! అది ప్రభువుల గ్రహము పట్టియుండును.

దుం—ప్రభుచిత్త మాత్రోవ పట్టకున్న?

వ—ఊరకుండవలెను. ఉండ లేకపోయిన ప్రభువుతో మనస్సు పడిన
యాగమా మనవి చేసికొనవలెను.

దుం—మనవి చేసికొనిన మర్యాద దక్కునా?

వ—దక్కకేమి? అతడు సామాన్యుడై మనల నాదరించి పాలించుచు
న్నాడే! అనిసేవ మనకు సుఖకరముగా నున్నది గాని కష్టకరముగా
లేదే.

దుం—మనుష్యునివలన స్త్రీలకాల మొకరీతిగా నుండునా? ధనికుల మనమునకు
నామరానకైన జలగునకు నిలుకడ లేక్కడిది? సంతానమునకై యా
గ్రామమున్ను, సంతానవంతుడైనపిదప ఇక్కకిన్నాను చూచుచున్నాడా?

వ—పాప! నిన్నదాని దుద్దు లేదు గాదా?

దుం—అది నకలోయిన మతియొకటి కావచ్చును. శ్రేయముల కనేకవి
ఘ్నములు.

వ—కనక.

దుం—ఆశనియు ప్రాణప్రదముతో బ్రతికి లేకుండ మనయుద్దమును తిర్పుకొన
వలెను.

వ—నీయుప మునును. ఏరీతిగా?

దుం—చోరకృత్యము చేసి.

వ—ఛీ! ఛీ! పాపము శమించునుగాక! తినిపించుచేయి తెగకొట్టుకొను
చూచుచున్నావు. యజమానిని మోసపుచ్చుట మహాపాపము గాదా!

దుం—పాపమే కావచ్చును గాని మాట తిరుగుటంతపాపము గాదు. ఒట్టుమాట
మరచితివో లేదుకద.

వ—లేదు.

ధుం—ఇదంతయు వచనినవమేనా?

వ—ఆతనిది కాక పోయిన వానికింకెవరితోతలదే కాదా?

ధుం—కనుక నన్నేమను బాలిత్తాపహగ్రమే?

వ—(స్వ) ఇంతకాలమునుండి, నమ్మకస్థుడవై వకరుణతో నటించుచు, కౌగలిస్తూ వ పొట్టలోఁ బాము దాఁచి పెట్టికొనుచున్నట్టి ద్రోహచింతను హృదయములో నుంచుకొనుచున్నాఁడు! (ప్ర) పరులలోఁ దారతమ్యము లేదా! ఇట్టివారని యితరులని భేదము సర్వసామాన్యముగా నున్నదే!

ధుం—ఈయునన్ను శిశువులనెత్తు హరించుటయు సర్వసామాన్యముగా జరుగుచున్న పనియే!

వ—సరే! నీవు చేయునని యతనికిఁ దెలిసినయెడల నుపయోగము లేకపోవుటే కాక యున్న మాటింటిలో దుమ్ము పోసికొనుట తటస్థించునే!

ధుం—తెలిసికొనుటకు యజమాను లున్న సాధ్యము యుండును. హరింపఁదలఁచుకొన్న దొకయర్థమే కాదు. అర్థప్రాణములు గూడను దీసికొనవలెను.

వ—(చెవులు మూసికొని) హా! హా! యెంతమాటంటివి! ఎట్టిమాటనినోటినుండి వింటిని! కంచెయే చేను మేయఁదలఁచుకొనుచున్నదే! కృపాత్ముఁడై ప్రాణపదముగాఁ బెట్టుకొని పోషించుచుండిన ప్రభువునా యువ్విత్తములు హరింపఁజూచుచున్నారే! ఏమి దుష్కాలము వచ్చినది!

ధుంపకా! కనుపడఁ గనలేదు గాని మనలను వారు తోడుదుట్టిల కంటె యెక్కువప్రేమతోఁ బెంచుచున్నారే! అట్టివారిఁ జంపుటకుఁ జంకించుటకు నీచేతులుఁ జిత్తము నెట్లొప్పుకొనును? నేనేమనుచునో యని వేగాకోళము లాడుచున్నావు గాని యిట్టికుత్సితపాపచింతలు నిజముగా నీకుండునా?

ధుం—నిజముగానే, నా కట్టికోరికయు కలిగినది. క్షణకాలము కృతజ్ఞతా యాదాక్షిణ్యములు గట్టిపెట్టుకొన్న యెడల శాశ్వతముగా ననేకులు

సేవకావృత్తి మాని సకలసంపద లనుభవింపవచ్చును.

కావలయునేర్పాటు లన్నియు నీవఱకే చేసియుంచితిని. ఈరాత్రియే యాపనులు జరుగవలసి యున్నవి. ఎనుబదిమందిని మాటలాడి యుంచినాను. నేనుతిరుగ వచ్చి వారిని దీసికొనివచ్చుటయే తరువాయి.

వ—(స్వ) పరాత్పరా! వీఁడు తిరుగ రాకుండ నుపాయ మేదైనఁ గల్పింపవా! సర్వరక్షకుఁడవు సాధుసత్త్వముల రక్షింపవా!

ధుం—నన్ను లోపలఁ దిట్టుకొనుచున్నావు కాఁబోలు. ఏమైనను సరే!

ఈపనికి మనవారిలో ముఖ్యులందఱు నొప్పుకొన్నారు. నీవొకఁడవు మిగిలినావని, నీపైజ మెఱిఁగియు సాహసించి నీయొద్దకువచ్చితిని. రాఁబోవుమహాఫలములో నీవు కూడఁ బాలుగొని పుత్రపౌత్రపారంపర్యముగా సుఖపడెదవా, మానవేషములు లెక్కపెట్టుకొనుచుఁ, బితి పందవై వేఱుగా నుండి ముష్టిమెతుకులు తినుచుందువా?

వ—నన్నుఁ జంపి పిమ్మటఁ బ్రభుమారణము చేయుము.

ధుం—తోఁటకూరమొక్క పీఁకిన నోటికి విందుగాని దూలగొండి పెఱికినఁ బ్రయోజన మేమి? ద్రవిణపూర్ణులమరణమువలన వచ్చులాభము దరిద్రుల మగునిన్ను నన్నుఁ జంపిన నెట్లు కలుగును?

వ—అయ్యయ్యో! పార్వతీపరమేశ్వరులవంటి ప్రభువును బ్రభుపత్నిని నీవు చంపఁగలవా? వారిమరణబాధ చూచి యోర్వఁగలవా? నీలో నేదో పిశాచము ప్రవేశించి యిట్లు ప్రేలించుచున్నది.

ధుం—ఔను! ధనాశాపిశాచము. పార్వతీపరమేశ్వరు లుండవలసినలోక మిది గాదు, కైలాసము. కనుక శీఘ్రముగా వారి నక్కడకే ప్రయాణము గట్టించుట మంచిది.

ఒకనిమిషమే మరణబాధ. దానితో సమస్త బాధలు సమాప్తము లగును. సంసారబాధలు, వార్ధకశరీరబాధలు, పుత్రశోకము. ఇంక మన మెఱుఁగనియనేకేతరబాధలు— కనుకఁ జేయఁదలఁచుకొన్నది వారికిఁ గూడ సౌఖ్యదాయకమే.

న—ఉంచుకా! శవములమీఁదియశనము జీర్ణము గాదు! హత్యలు చేసి సంపాదించినయర్థ మనుభవమునకు రాదు. నామాట విని యీదుశ్శీలము మానివేయుము.

ఉం—మానివేయుట కిటకు రాలేదు. లేనివాని కవి కలిగించుటకు వచ్చినాను. అర్థ మెఱుఁగ దేమి? మన ప్రభువున కెట్లు జరుగుచున్నదో? అశనిపాత్యు, లెందఱ వలవల యేడిపించి యింతధనము సంపాదించినారో?

గీ. పుడమి మూర్ధాభిషిక్తుల • పూర్వవృత్త
మరసి చూచినఁ దెలియు న • త్యంబు నముచి!
బహుజనక్రూరమారణ • పటిమలబ్ధ
మైనవే సుమ్మి రాజ్యవి • త్తాదు లెల్ల.

చక్రవర్తులు, సామాన్యక్ష్మాపతులు, విత్తవిభవాభిజాత్యయశస్సంపన్నులు—వీరివంశవృక్షములు పరీక్షించి చూచినఁ, బూర్వులు పురముల బూడిద చేసినవారో, కొంపలు గూల్చినవారో, సమరభూమిని శతసహస్రజనరక్తప్రవాహములతోఁ దడిపినవారో, ఘోరచౌర్యకలనాప్రవీణులై పల్లెలఁ గొల్లగొని దారులు గొట్టి దోఁచుకొనినవారో, వినిన నొడలు జల్లుమను దుర్మరణాద్యధర్మకర్మాచరణపాటవమున ననేకాన్యకుటుంబనాశనము గావించినవారో యైయుందురు.

అయిన నేమి! వారిమనుమలో, మునిమనుమలో, తదనంతరపువారో, యిప్పుడు హాయిగా దేవాంశసంభూతులవలె నాకాశగంగాసంకాశయశస్సాంద్రులై యున్నారు.

అన్యాయార్జితవిత్తము వారి కటిగినప్పుడు మనకుమాత్ర మేల యటు గకుండును? మన మిప్పుడు నిందార్హులమైనను మనతరువాతివారు మంచి కీర్తిసంపన్నులగుదురు.

కాలయాపన మగుచున్నది. నీ కీధనసంగ్రహసాధన యేమాత్ర మిష్టము గాదన్నమాటయే కదా!

న—ముమ్మాటికి నట్లే. ప్రపంచములోనిదారిద్ర్యాదికష్టము లన్నియు నే నొక్కఁడనే యనుభవింపవలసివచ్చినను నట్లుచేసెదను, గాని లోభములు ధనప్రాణములు గొనజెంచుమహాపాతకులలోఁ జేరను.

ఉం—ప్రమాణము జ్ఞప్తిలో నున్నదా! మఱల జ్ఞాపకము గావలెనా?

న—అక్కఱలేదు! ప్రభువుతో నీపాతాళహోమమంతయుఁ జెప్పి వారిప్రాణములు ధనమును రక్షించుట నాకుఁ బరమధర్మమే. కాని యిదివఱకెన్నఁడు మాటయిచ్చి మఱొకలాగునఁ జేయలేదు. ఇఁకను జేయఁ దలఁచుకొనలేదు.

ఉం—నీస్వభావ మెఱిఁగియే గుట్టంతయు బయలుపఱిచితిని. మాలోఁ గలియక పోవుట నీదురదృష్టము—నే నేమి చేయుదును? ఆలస్య మగుచున్నది. నే నిఁక వారిని సాగనంపఁబోయెదను.

(నిష్క్రమించును.)

న—భగవంతుఁ డింక నిన్నీప్రపంచమునుండి సాగనంపిన బాగుగ నుండును.

గీ. ఘోరసత్యవ్రతాసక్తిఁ • గ్రూరహత్య
మాన్పఁ గల్గియు నక్కటా! • మాన్పలేను;
ధర్మసంరక్షకుఁడ వగు • తండ్రి! దేవ!
చేయఁదగు సాయమును నీవె • చేయుమయ్య!

మహాదుఃఖార్తినుగ్నులై యున్న మంజువాణీముక్తవర్మలారా! ఒకరోజు వెనుకఁ బ్రయాణమై మీరు మీపిత్రుపుత్రిని గలసికొనఁబోవుచున్నారా! ఎంతకష్ట మెంతకష్టము!

ఆదుష్టునిగుట్టు మీకుఁ దెలుపుట దక్కఁ జేయఁగలశక్తినయావత్సాహాయ్యము దగ్గఱనుండి చేసెదను. అవశ్యకమైనయెడల నసువులు గూడ నర్పించెదను.

Saraswata Niketanam

గీ. చేదువస్తువులందు ము ♦ సిండి యెట్లొ,
పడెడుబాధలలో శూల ♦ బాధ యెట్లొ,
[illegible]సర్వములం దాశ్రించు ♦ బా[illegible]ట్లొ,
కృతఘ్నతా ♦ పాప మట్లు.

(నిష్క్రమించును.)

ప్రదేశము—ముక్తవర్మభవనము.

ప్రవేశము—ముక్తవర్మ, మంజువాణి.

ము—మంజువాణీ! ఒకరాత్రిలో గట్టివార పెట్టివార మైతిమి! ఆహా! భగవ ద్విలాసము!

సీ. దేవాలయంబులు ♦ తృప్తిగా సేవించి
పుణ్యతీర్థంబుల ♦ మునిఁగి మునిఁగి
శ్రద్ధ సర్వోపవా ♦ సంబులు గావించి
సకలసువ్రతములు ♦ సలిపి చలిపి
ధన్యసాధుస్తోమ ♦ దర్శన మొనరించి
చెప్పినదానము ♦ ల్చేసిచేసి
పగలు రాత్రియు నాక ♦ ప్రార్థన లర్పించి
గోబ్రాహ్మణుల భక్తిఁ ♦ గొల్చి కొల్చి

గీ. నాకు నేఁబది, నలువది ♦ నీకుఁ జనిన
పిదప శ్రీహరిదయ ముద్ద ♦ బిడ్డఁ బడసి
హాళి మూఁడేండ్లు మోదాబ్ధి ♦ నోలలాడి
తుదకు వచ్చితి మతివరో! ♦ తొంటిస్థితికె!

ఈజన్మముననో యేజన్మముననో మన మొకయఘము గనిని దేవహత్య ముండతికంచమో లాగివేసి క్షోభపెట్టితిమి. అది యిప్పుడు కట్టికుడుపుమన్నది.

ము—పరమేశ్వరా! భక్తవత్సలా! ఈజన్మములో బుద్ధివచ్చినతరువాత మే మట్టిపనులు చేయలే దనుటకు సర్వసాక్షి వగునీవే సాక్షివి.

పూర్వభవములం దేమి చేసితిమో యెఱుంగము. ఎఱుంగని నేరము లకై చెప్పకుండ శిక్షించితివా? జపిక్కిఁ దెచ్చియుంటివేని కాళ్లుకడుపు పట్టుకొని మాతొంటలు వాయించుకొని క్షమింపుమని ప్రార్థించి యీ కపుత్రవియోగబాధ నేకుఁడఁ జేసికొనియుందు మేమో! తండ్రీ!

అది గాక, పాపాత్ములు నగు నేఁ జేసినపాపము లున్న వన్నఁ జంపి తీసికొనిపోవలెను గాని, అయ్యయ్యో! పాపపుణ్యము లెఱుంగని యీపసిపాప నేల తీసికొనిపోయితివి? పరమాత్మా! నీచేఁతలు దుర్నిరీక్ష్యములుగా నున్నవే! ఈదుఃఖ మీవయస్సులో మేము భరింపఁగల మనుకొంటివా?

మం— గీ. కన్నులార్తుక యుఱ్ఱూటఁ ♦ గాంచు మబల!
పాటలోఁ బడ్డక్షీరము ♦ ఁగ్రోల రావు
వంశమే లేక గిట్టఁగా ♦ వలయువారి
కట్టి సుందరబాలకుఁ ♦ డెట్టు దక్కు!

నాయనా! జయంతా! మాకుఁ గలుగకుండ నుండకపోయితివా! కని నను గలిగించితోడనే యీపాడుగ చేయకపోయితివా! మూడేండ్లు

ముద్దుమురిపెములు చూపి మోసపుచ్చి పోయి మామానసముల నిట్లు మంటలలోఁ బెట్టి వేఁచి మలమల మాఁడించినఁగాని నీకసి దీఱలేదా?

మం—అయ్యో! నాథా! జలావర్తములోఁబడి చచ్చుచున్నదానిని సాహసించి సంరక్షింపఁబోయి తానుగూడ నందులోఁబడి మునుఁగు పరోపకారపరాయణుని వలె నన్నోదార్పఁబోయి మీరును మితిలేనిదుఃఖములోఁబడుచున్నారు. మనస్సుకూడఁ జలించుచున్నట్లున్నది. దుఃఖములోఁ గోరినవాక్యములు వచ్చుచున్నవి. మీరును నావలె నాక్రందించి బాష్పములు గుమ్మరించిన శోకభారము తగ్గి మనసించుక కుదురుపడునేమో యట్లు చేయుఁడు. సుతుఁడు నీఁగిపోయి, పతి భ్రష్టమతియైన నాకు గతి యేమున్నది? నాకు దుఃఖోపశాంతి చేయువారెవరు?

ము—నాయనా! నీమీఁదఁ గోపపడి నిన్నుఁ దిట్టుచున్నానా! ఎంత క్రూరుఁడనైన తండ్రి నైతిని?

గజ్జెలు ఘల్లుఘల్లు మన నాయొద్దకు రాఁగానే చేతులు సాఁచి నిన్నెత్తుకొనకున్నఁ, గినిసి గిఱుక్కున మళ్లి మా యమ్మయొద్దకే పోదునని పోయెడువాఁడవే. అట్లు చేయరాదా! యిప్పుడు? అయ్యో! ఎట్లు చేయఁగలవు?

ఆ. పొంచి పొంచియుండి ♦ పులి మేఁకపిల్లను
గొంచుఁ బోయినట్లు ♦ కోమలాంగ!
యరిగె నిన్ను నోటఁ ♦ గఱచుక మృత్యువు, విం
కెట్లు తల్లికడకు ♦ నేగఁగలవు?

(ఏడ్చును.)

మం—బిడ్డా! నీకేపేరుపెట్టిన బాగుగ నుండునని నేనును మీనాయనగారు నాలోచించుకొనుచున్నప్పుడు, రూపమునకుఁ దగినపే రుండవలెను. 'మదనుఁ' డని పిలుతమంటిని. అప్పుడు మీతండ్రిగారు "ఛీ! అట్లనకు.

శివునిచే నతనికి ముప్పువచ్చినది. అన్వర్థనామము గదా నీకుఁ గావలసినది. జయంతుఁ డను పేరు పెట్టుద" మని ప్రేమతోఁ జేతిలో శిరీషపుష్పముల మృదుశరీరమునిమిరి, యశుభసంహారార్థము "దీర్ఘాయుష్యముతో, శ్రీహరి కృపను జిరంజీవివై యుండు" మని దీవించి నీచిట్టిచేతులతో శ్రీహరికి జోతలు పెట్టించినారు. ఎంతచేసినను జివరకు పాపిష్ఠపునోటిమాటయే ఫలించి మరణదేవతచే నీమంజులరూపము మాపించినదిరా! తండ్రీ!

జయంతా! జయంతా! నిన్నరాత్రివఱ కొక్క పిలుపునకే 'ఉ' అని నవ్వుచుఁ బుడుగుపరుగున వచ్చువాఁడ వెంతయఱచి యెన్నిపిలుపులు పిలిచినను రావేమిరా! తండ్రీ!

ము—

శా. రాలేకున్న జయంత! మంజులశరీ ♦ రా! నన్నుఁ గొంపోక నీ
వేలోకంబున కేగితో చెపుము తం ♦ డ్రీ! వత్తు నీవెంట; నీ
డోలాశయ్యలు దుస్తులున్ నగలు కా ♦ టుల్వోయె నాభీలమ
త్కాలవ్యాళము లిట్లుమాఁడఁగ; నశో ♦ క్యంబింక జీవింపఁగన్.

మం—ప్రాణనాథా! ఇంతస్వార్థపరులైనా రేమి? మనజయంతుని జూచుటకు నన్ను వదలిపెట్టి మీ రొక్కరే వెళ్ళెదరా! నన్నుఁ గూడఁ దీసికొని పొండు. నామకరణమహోత్సవమున కన్నప్రాశనమునకుఁ బిమ్మట బిడ్డకాయుర్వృద్ధికై చేసినయన్నివ్రతములకుఁ బీటపై మీ ప్రక్కఁగూరుచుండెడిదానను గానా! మీధర్మపత్నినిగానా! పుత్త్రపునర్దర్శనమహోత్సవమునందు మాత్రము నన్నెట్లెడఁబాయఁగలరు? నాయనా! జయంతా! నీవెక్కడనున్నావో! అమ్మను జూడకుండ మిమ్ముఁ జూడనని మీతండ్రిగారితో గట్టిగాఁ జెప్పుము. పక్షపాతివి మాత్రము గాకుము.

సు—

చ. ఎవఁడు నిరంతరంబు గన • దృగ్జలజంబుల కబ్జమిత్రుఁడై
భవనమునందు మూఁడుశుభ • వర్షము లెన్నఁడు దా వెలింగె, నా
యవిరళతేజుఁ డస్తమితుఁ • డయ్యె నిఁక స్మరనేల యింతిరో!
ద్రవిణము క్షేత్రహర్మ్యములు • ధాన్యపురాసులు సేవకావళుల్.

సుం—నిజమే! రాజుపట్టము కనన్నియు నెందులకు? నాన మైనను ఈపుత్ర శోకమునాత్రఁబడి యెన్నాళ్ళు బ్రతుకఁగలను? మనకుఁ గావలసినదోమా ఉంచి, సేవకులు బిడ్డలకు నాత బిడ్డలవంటివారు గనుక మిగిలిన యావత్సంపదయు వారికిఁ బంచిపెట్టుఁడు.

(నముచి ప్రవేశించును)

న—మహాప్రభూ! తల్లీ! ఎంత యడలినను శేయి జాతి పోయినశిశువు మరల రాఁడు. చెప్పుటకు నేఁ దగను గాని సాధ్యమైనంతవఱకు గుండె బము డుపుకొని నాలుగు మెతుకులు లోపలఁ బడవేసికొనుఁ డని ప్రార్థించుచున్నాను. ఇప్పుడు నాలుగుగంట లైనది.

సు—నీవు చెప్పుటకుఁ దగ కేమి? నీకంటె మాయెక్కువ యేమున్నది నముచీ! దగ్గఱకు గమ్ము. ఇవన్నియు మన్మథేపనములు గాని యందఱము మొదటఁ దల్లిపెద్దాంధకారగర్భగోళమునుండి పుట్టి భూమిమీఁద దిగంబరులమై పడినవారమే సుమా! చచ్చువేళను సమానులమే!

గీ. ధర్మపోలల నదించు • వారు, నేలఁ
గూర్చువారును, శ్రీయుతు • లూర్కలివాండ్రు
పరమసుందరులును, కురూ • పంబువారు
నంత్యశయ్యకు నొకచోటి • కరుగువారె!

చూచితివా! నముచీ! నిన్నరాత్రివఱకు బాగాయున్నఁడుటయున్నాలలో నిద్రించుమా తండ్రి, జయంతుఁ డిప్పు డెచట నున్నాఁడో!

అన్యాయము! దుఃఖములో మఱచిపోయితిని! నముచీ! అతఁడు భూస్థాపితుఁ డైనచోట (మాటాడలేక కించుక నిలిచి) పాలరాతితోఁ గోట కట్టించి యందులోఁ దులసిమొక్క యొక్కటియు మల్లెమొక్క యొక్కటియు నాటి రమ్మంటి నట్లు చేసితివా?

న—(కన్నులొత్తుకొని)—చిత్తము—ఎప్పుడును దేవరవారియాజ్ఞ శిరసావహించి నియమితకాలములో నెఱవేర్పఁడ నిశ్చితకాలములో నన్యథా చేయను. (స్వ) దుండగా! చండాలా! పరమపాపి! ఇట్టివారిని రాత్రి వీరాత్రి చంపఁదలఁచుకొంటివి! సత్యమునకేమి! జరిగిన దేదో మనవి చేయుదునా! వలదు, వలదు! సత్యవ్రతభంగము చేసికొనకుమని చిత్తములోఁ దూఱి యెవఁడో చెవిలోఁ జెప్పినట్లు చెప్పుచున్నాఁడు. అబ్బా! చెప్పకుండట యెంతకష్టముగా నున్నది!
(ప్ర) అమ్మా! తల్లీ! జననీ! నాలుగుగంటలు దాఁటినవి మరల మనవిచేసికొనుచున్నాను. పోయినవారితోఁ బోరాదా! పెదవు లెండుకొనిపోవుచున్నవి. భోజనమునకు లెమ్మని మ్రొక్కి వేఁడుకొనుచున్నాను.

సు—నీకుఁ బిచ్చియెత్తినదా యేమి? సంతతబాష్పధారలతోఁ దడియుచున్న మా పెదవు లెట్లాఱిపోఁగలవు?

ఆ. ఒక్క ముద్దుబిడ్డ • యసువులు వాయుటచేఁ
గలిగినట్టి దుఃఖ • కన్యశాన్న
భుక్తి నిండి పొంగెఁ • బొట్ట; లింక నొకమెతు
కంటఁ బోఁగలేదు • నందు నముచి!

న—అమ్మా! మీరు లేచిన నయ్యగారును లేరు.

సుం—ఏమి యెక్కడకు?

న—అమ్మా! భోజనశాలకు.

సుం—నీవో, భోజనము చేసితివా?

వ—తల్లీ! లేదు—పోయిన జయంతునిగారికి బ్రతికి యున్నమాటను దలిదం డ్రులకుగా రుభయులు నిట్లు వెక్కి వెక్కి విలపించుచు నిన్నరాత్రి నుండియు నిద్రాహారములు లేక యుండ, మాకు లోపలికి నీరాహా రము లెట్లు పోవును?

సు—వసుమతీ! మేము తినకగాని నీవు తినవుకదే! బిడ్డ తినకగాని మే మెట్లు తినఁగలము? సమర్థుఁడవైన ఓసికొనిపోయినజయంతుని మరల దీసికొనిరమ్ము. అశక్తుఁడనైన మాటాడక యూరకుందుము.

సు—[illegible]!

ఆ. కాల మెంతొ కడపి • కడుపారఁ గని చేతు
లారఁ బెంచి సుందరా • కారుఁ డైన
మనుమని నాగ్రహింపి • మహిమ కడిలిమి బలి
యింతకఁ దలఁచి సముచి • యెట్లు తెమలు?

సు—లేక పోయిన, నో వసుమతీ! యువరాజు సుక్షత్రియమహారాజులు, య థాపూర్వముగా, నతఁ డిప్పు డున్నకోటయొద్దకే గొనిపోయి యతనికిఁ బట్టముగట్టిరన్న యట్లు నేటివాని వచ్చి చెప్పినతరువాత మేము భోజనము చేయుము. (ఏడ్చుచు) అతఁడు నిత్యము పాలుఁ ద్రాగు, రక్షింబొయనిగిన్నె మూఁడుపూటల బెట్టుకొని పడితి వెళ్లును. దానిలోఁ గాని యతఁడు పాలుఁ ద్రాగఁడు.

వ—(ఏడ్చుచు) అమ్మా! ఇప్పుడు త్రిప్పుకొని గుప్పుకొని క్రమ్ముక్రమ్మి తెలలు తె లుగా దుఃఖించుచున్నా. మీ ప్రజలను సంతోషపెట్టుటకే యిగురును. (స్వ) ఓరీ! దానవాధమా! దుండగా! నీవు చేయఁదలఁచినపని నీవు రాకముందే వీరి దుఃఖసముద్రమున వేయుచున్నది.

మం—నాథా! మీరు తల్లిదండ్రుల కుచితముగాని యొక కృత్యము చేసినారు!

సు—ఏమి చేసితిని? అట్టి పిల్లయిచ్చి నింతకాల మిట్లు జీవించుచుంటిమేమో!

మం—కాదు—బిడ్డకు భారముగనుక విశేషముగా నలంకారములు పెట్టవలదు.

మృగయాశీలము నొక్కటి క్రొంగొత్తనముగ నిక్కడ నాగరికతోఁ జే యింపఁ దలఁచిరి అనఘులవారు గదా! యిప్పుడా పాపాత్ముఁ డీవన్న దానివాని కేల కట్టించినారు! నగలు మోయలేనివాఁడు దంతభారము సహింపఁగలఁ డా! అయ్యో! క్రింద నెంత బాధపడుచు వసకొని యేడ్చుచు న్నాఁడో కదా!

వ—అమ్మా! ప్రభువర్యులే నిట్లు దుఃఖపడుచున్న మీకు దుఃఖమును నే యోచించు ను. నా బలము చాలకున్నది గనుక రక్కసునికడ్డ నందఁను రక్షించి మీ కొప్పగించి దుఃఖోపశాంతి గావింపఁ బ్రయత్నము చేసి దను. దుండగుఁడు దక్కఁడు రక్కసునిగారిది తిరుగుడనేయు గ్నారు.

సు—దుండగుఁ డేమైనాఁడు?

వ—మంచిదిరా? అతినఁలనిద్దరను సాగనంపి గమ్మని పంపినారు కాద?

మం—ఔను నాథా! యమునకు గష్టము వచ్చినది. వారి కన్నబిడ్డ యిటకు దెబువలెనే యుండుగా. దుండగుఁ డేల పుట్టెనో" యని నే నన గా, నా తీక్ష్ణాస్త్రములు పూర్తిగా దెబ్బతిన్నవి. పంపక తప్పదని పంపినారు.

సు—ఔనౌను. జ్ఞప్తికి వచ్చినది. మనజయంతుఁడు తిరిగి పెద్దవాఁడైన యెడల దానవు దంతముండగా దౌనంటిరి కదా? ఎంతలో నెంత జరిగినది?

మం—ఆకస్మికముగా నాదిక్కు, మాకీవరెక్కి యొక్క మూర్ఖుఁ డయి వచ్చి బిడ్డను— అతనితో మనసౌఖ్యములను లాగికొనిపోయెను గాని, నే నన్నట్లే కావలసినది. జయంతా! జయంతా!

వ—మరలఁ బూర్వస్థితికే వచ్చుచున్నట్లున్నారు?

సు—ఇంకను రాలేదు. వచ్చుప్రయత్నములు చేయుచున్నాను. (నవ్వుచు)

జయంతా! నన్ను నేనే మఱచునట్లు చేసితివా?

మం—అట్లు చూచుచున్నా రేమి? దుఃఖములో నట్లు నవ్వుచున్నా రేమి? అనవ్వులు, ఆచూపులు నాకు భయోత్పాదకములుగా నున్నవి.

ము—హా! దీనమణీ! నిన్నటి మనుపథములో బూర్వమునుడి. భయంకరమగు స్థితిలోనికి వచ్చితివి. మరల బూర్వస్థితికి వచ్చుటకు మనసులో నూహించుకొనుచుండగా, నీచూపులు నవ్వులు వచ్చినవి. అందుకై యానందింపవలెనుగాని భయపడుట యేల? మఱచిన దొక దుంతుని బాపురే కాదు. అనేకములు విస్మృతిలో బడినవి.

మా—నా కేమియు బోధపడకున్నది.

ము—విప్పి చెప్పెదను. వినుము. నీవు దుఃఖోపశాంతి గదా కావలసినది.

మా—ఔను.

ము—దుఃఖమును దెచ్చినవాడు మిత్రుడా శత్రుడా?

మా—శత్రుడే యనక తప్పదు.

ము—మన కీదుఃఖ మెవనివలన వచ్చినది?

మా—సుగుణివలన! కాదు, కాదు. హా! హా! యతఁ డేమి చేసినాడు!—సుగుణాకరుని వలన—

ము—సుగుణివలననే యనుము. సుఖము లేనిచోనుదల దస్మరణ మెట్లు సంభవింపఁ గలదు? కనుక నతఁడు శత్రుఁ డన్నమాట.

మా—అయ్యో! నాథా! పెదవోర్చిననుఁ బలుకుచున్నారు. శత్రువ్యక్తికి సంతోషింతురు గాని మనవలె తలపింతురా?

ము—అదే మననెత్తికెనను.

మా—బిడ్డల మైన నతఁడు కడుపుఁ బడుటకై యంత తహతహ యేల పడితిమి?

ము—ఈగతికి నతుని తెలిసికొనుట కప్పుడు బుద్ధిలేక—అది నెత్తికొక్క ప్రథమాగ్న— నేకా—

సీ. పూర్వదేవాలయ ♦ పోషణములు సేయు
చుంటినే యిప్పుడు నేఁ ♦ దొంటిమాడ్కి

భక్తితో శ్రీహరిఁ ♦ బాడి యాశలు గాల్చు
చుంటినే యిప్పుడు నేఁ ♦ దొంటిమాడ్కి
బహుమేశుబిడ్డలే ♦ ప్రజ లంచు అనుకొను
చుంటినే యిప్పుడు నేఁ ♦ దొంటి మాడ్కి
నన్యోపకారంబు ♦ లహంకృతిని జేయు
చుంటినే యిప్పుడు నేఁ ♦ దొంటిమాడ్కి

గీ. నార్త జనగణబాధల ♦ నడఁచుకొఱకు
స్వాభిమానంబులను దుష్టి ♦ నలుపుకొఱకు
వేసరక నాదుధనధాన్య ♦ రాసు లిచ్చు
చుంటినే యిప్డు నముచి! నేఁ ♦ దొంటిమాడ్కి?

నముచి! ముఖ్యశీలక చెప్పక యాతనుద్దిగాఁ జెప్పుము. నాప్రవర్తనము మునుపటివలె నున్నదా! జయంతుఁడు—ఆయింద్రజాలికుఁడు—వచ్చి కనుకట్టుకట్టి యాతనుఁ దాలుపవలు చేయలేదా? హాయిగా నున్న తపోనరుపై నిష్కారణాగ్రహమున నున్నవానిని బట్టి లాగి తలలాటపుగుంటికిగుంటలో బడవేయలేదా! సుకర్మను దుస్సంహారకృత్యముగా సక్తవర్తనము జేయలేదా! ఇంతయేల? అమటువాయలాఁడు మాయింటఁ బుట్టినతరువాత మీకష్టసుఖములు—మహోన్నతఁ కొన్ని నవ్వకగులకష్టసుఖములు—మునుపటివలె నరయుచుంటిమా?

న—(ఏడ్చుచు) ప్రభుకులోత్తంసమా! తమరు సెలవిచ్చినది కొంతవఱకు యథార్థముగానే కనఁబడుచున్నది.

మా—మాజానకీ! భృత్యుఁడు ప్రభువు ప్రమత్తతకొంతవఱకు నిజమని ప్రార్థసమ్ముఖమునవనే చెప్పినప్పు డది కొంతవఱకు నిజమో కనుఁగొనలేవా?

ము—విచిత్రము. మనజయంతు నే మాయముచేసినారా?

మ—అయ్యో! వెఱ్ఱివెలఁదీ!

మ. చటులప్రౌఢియుజయంతుఁడీ మనకు ◆ జన్మించి మూఁడేఁడులున్
దటిదాభాయుతుఁడై వెలింగి చనెని ◆ న్నన్నేప్పలోఁదింపి, తా
పటము న్నెఁగదఱసూనుఁడై జనకమః◆ ఖాపాదకుండయ్యెనో!
కట! యిం కెండఱ కుద్భవించివనరం ◆ గాఁజేయునో వారలన్.

"మన" జయంతుఁ డెట్లగును? జన్మపరంపరకుఁ దగ దం డెక్కడ? జయంతుఁడు మనవాఁడే యని యప్పు డుప్పొంగి యిప్పు డేడ్చు చువిశ కులమైనాము. మూఁడేండ్లసుచ్చాటకు నీవు చెప్పిన ట్లన్ని బాములుపడి శద్దినము గొనితెచ్చుకొన్నాము. అయిన నేమి?

గీ. సూనశయ్యను గుసుకఁగా ◆ మేను ప్రాల్చి
కలను గని యందుఁ గల్లదుః◆ ఖంబు నంది
యంత మేల్గాంచి నవ్వి, య◆ థార్థసుఖము
మఱలఁ గాంచెడునరుపోల్కి ◆ మనుద మింక!

మంజువాణీ! అట్లు సందేహించుచున్నా వేమి?

మం—అతఁడు గలుగక ముందుకంటెఁ గలిగినతరువాత నే యెక్కువయానందము కలిగెనే మనకు?

మ—ఆభాససుఖ మట్లే కానిపించును. నే నొకప్రశ్న వేసెదను. నిదానించి చెప్పుము.

మం—చిత్తము.

మ—అప్పటిసంతోషము, తత్పూర్వానందముకంటె నధికమంటివి కదా! ఇప్పటిదుఃఖ మప్పటిసుఖముకంటె నెక్కువా! తక్కువా!

మం—ఎక్కువగానే యున్నది. అయ్యో! కడుపు దరికొనిపోవుచున్నది—

మ—(నవ్వుచు) కనుకఁ గాంతామణీ! జయంతుఁడు జనించుటచేఁ దుదకు నీకు మిగిలినది దుఃఖమా! సుఖమా!

మం—దుఃఖమే యనక తప్పదు.

మ—సర్వజనసామాన్యసాంసారిక లక్ష్యము నిప్పుడు చెప్పెదు నున్నది. వాని మాట కేమిలే! మన మపుత్త్రికుల మై యుండి భక్తిగీతములు పాడుకొనుచుఁ బరమార్థచింతన సేయుచుఁ బరోపకారకృత్యము లాచరించుచున్నప్పుడు సుఖపడుచుంటిమే! దానిలో దుఃఖభాగ మేమైన నుండెనా?

మం—లేదు, నాథా! లేదు—అప్పుడు కనులవెంబడి నీళ్లు వచ్చెడివి కాని, యన్నియు నానందబాష్పములే?

మ—కాక యెట్లుండును? ఎవరిని ప్రేమించుచుంటిమో యాప్రేమసాగర, మా శ్రీహరి! ఆచిదానందమూర్తి! మనజయంతునివలె మోసపుచ్చి యెన్నఁటికిని బోవువాఁడు గాఁడయ్యెను. సతతసత్సంగసుఖమే కాని, వియోగభీతి లేదయ్యెను. ఇఁక దుఃఖమున కవకాశ మెక్కడిది?

మం—మీరు చెప్పినదంతయు నిజమే కాని, యీప్రపంచములోఁ బూర్ణచంద్రుఁడు, పద్మములు, పక్వబింబములు, చిగురుటాకులు—ఇవి యున్నంతకాలము, మనజయంతుని ముద్దుమోము, అర్ధనేత్రములు, చెదవికెంపులు, మృణాలపాణులు, కోమలపదములు, మఱవఁగలరా! అతఁడు ఉయ్యాలలో నిద్రించుచుండఁగా మన మిరువురము, చెక్కుచెక్కుటునట్లు కలిసి వంగి చూచుచున్నప్పుడు గాఢసుషుప్తిలో నుండియే, పాలు త్రాగుచున్నట్లు, లేమోవి కదల్చి, మొలకనవ్వులు నవ్వెడువాఁడు. ఆ పువ్వునవ్వులు మనము బ్రతికి యుండఁగా మఱపునకు వచ్చునా మహాత్మా?

మ—రాకేమి? నీకు రాదేమో కాని. నాకుఁ దప్పక వచ్చును. కోపపడకుము. నీవు నాసహధర్మచారిణివి గనుక నే నెట్లు చేసిన నట్లు చేసి, పామరత్వము వదలి పరమానంద మనుభవింపుము.

సీ. కొడుకుఁ గాంచి సుఖంబు ◆ నొందెదు కనులార!
నైరంతరవిభుని నైఁ ◆ బడ్వఁ డిఁకఁ

బుతుఁ గౌఁగిటఁ జేర్చి ♦ పొంగిన దేహమా!
యక్షుని హారిఁ జేర్చి ♦ యలరు మింక
శిశువు సేవనుబద్ధ ♦ చేతులారా! దైత్య
హారుసేవ చేయఁగా ♦ నగుగుఁ డింక
సుతకాంక్ష నితరంబు ♦ చూడని చిత్తమా!
శ్రీపతి ధ్యానించి ♦ చెలఁగు మింకఁ

గీ. బుత్రుఁడే సర్వ మనుకొన్న ♦ ముక్తనక్ర!
క్షణికసుఖముల కేగక ♦ శాశ్వతంబు
దుఃఖవిరహిత మైనసు ♦ తోషము కై
ప్రాకులాడను పుట్టువు ♦ భంగి నింక.

మంజువాణీ! నాతో వచ్చెదవా? నీకొడుకకడకే పోయెదవా?

మం—ఇంతలో మనకొడుకు నాకొడుకయ్యెనా? హా! జగన్మాతా! గర్భబా
ధను మీనాయనగారి కైతె పుత్రులెట్లు నే దీసుకొనవలెను
న్నామురా! తండ్రీ!

ము—మాటలు గన్నిట్లేనా? ప్రాణేశ్వరీ! నావెన్నకు బరిహాసమునకు తె
దేమి?

మం—ఇదిగో? ఇచ్చుచున్నాను. తప్పు క్షమింపవలెను. నాదుర్దృష్టము
చే నతినిష్ఠురమును దొరకిన, నతనికడకే పోయెదను. అదృష్టహీన
నై యాచంద్రతారక మిట్టే నిలిచిన మీ పెలత్రుపకారము మీతోనె వచ్చి
పట్టి మీ సేవ చేయుదును.

ము—నా సేవ యనకుము. మనమిద్దఱము గలసి మృదుభక్తి పాశములతో మ
నమొక్కరుగ బరమేశ్వరుని పాదారవిందములకుఁ గట్టిపెట్టి శేష
కాలము సుఖముగాఁ గడపి పిదప జననమరణ రహిత మగుశాశ్వతపా

యుజ్యానందపదవిని బొందుదము.

మం—చిత్తము.

ము—మంజువాణీ! మనయాస్తి యంతయుఁ బాత్రులగు సేవకులకుఁ బంచి
పెట్టుమని కాదా చెప్పితివి.

మం—ఔను.

ము—క్షణికానకైశ్వర్యమో శాశ్వతవైరాగ్యమో కొంతకాలము పరీక్షించుకొని
యట్లే చేయుదము. ఇప్పటికి మృతబాలకునినగలు, దుస్తులు, యావ
త్తీర్థాదాపదార్థములు మనసేవకులకు సమముగాఁ బంచిపెట్టె యున్నా.

ము—చిత్తము.

వ—తల్లిదండ్రులారా! అంతధనము మాకిచ్చి మమ్ముఁ గుబేరులను జేసిన నా
కస్మికైశ్వర్యగర్వముచేఁ జెడిపోదుము. మాపేలు గొరువారైన నా
ధర్మమాణిక్యాకారము లైనయలంకారము లన్నియు మీయొద్ద నే యుం
చి, కొంచెము కొంచెముగా నిచ్చి, మామనోవికారములు పరీక్షించి, య
ప్పుడెట్లు చేయవలెనో యట్లు చేయుఁడు. అడ్డు చెప్పినందులకు క్ష
మింపవలెను. (స్వ) ఓహో! దుండుకా! జంబుకవంశసంజాతా! మాను
షాదా! కృతఘ్నకులశేఖరా! నీవిచట నున్నగోడల నీమహాత్ములగు
విరాగవదాన్యతిలకములమాటలు శూలములై నీమనసులోఁ దూరి వేధిం
పవురా? వేధింపవేమో! వేధింపఁ బడుట కంతరంగమే లేదేమో!

ము—నమూచీ! అట్లనకుము.

ఆ. మంచి చేయుతలఁపు ♦ మదినుదయించిన,
దానిఁ జేయవలయుఁ ♦ దక్షణంబ
యాలసింపఁ జిత్త ♦ మట్లుండు, నన్యథా
యరుగ దన్న నిశ్చ ♦ యంబు లేదు.

ఆ. ఓగు చేయుచింత ♦ యుదయించినప్పుడు
మాత్ర మెంతమాత్ర ♦ మాత్రపడక
వాదపటిమఁ బూర్వ ♦ పక్షసిద్ధాంతముల్
జరిపి వెనుకఁ బనులు ♦ సలుపవలయు

శ—మహాప్రభూ! గృహాదీపము నిన్ననే కదా యారిపోయినది! రేపు తమ చిత్తానుసారము చేయింపవచ్చును. ఇంతలో మించిపోవున దేమియును లేదు.

మా—మార్జాలా! సమాచి చెప్పినట్లే రే పావని చేయుము—ఇంతలోఁ గా వక దారకుల సాగనంపఁబోయిన సుంటుకుఁడు కూడఁ దిరుగవచ్చును.

మనము లేచి మరల స్నానము చేయుదము—ఒడలు చల్లఁబడిన మనసును జల్లఁబడును.

(అందఱు నిష్క్రమింతురు).

శ్రీ

రామచంద్రా

వనవాసి.

సప్తమాంకము.

ప్రదేశము—అరణ్యమార్గము.

ప్రవేశము—పావకుఁడు, దారకుఁడు.

పా—(స్వ) అరయ్యో! అయ్యో! ఈదుఃఖము నీకోపము నీకసాఁధికోనేలేను. నోరు మూసికొని యింక నూరకుండలేను. శరీర మాపాదమస్తకపర్యంతము బగ్గున మండుకొనిపోవుచున్నది!

గీ. శమదమాభ్యాసపటుఁ డగు ♦ సంయమీంద్రు
కునకు మితియున్న ; దది దాఁటెఁగాదె యిపుడు!
వీని శిక్షింతు, శిక్షింప ♦ నేని రెచ్చి
యింక నెందఱినో పాపి! ♦ యేఁచి చంపు.

గీ. బిరడ, మితి మీఱి, గట్టిగా ♦ బిగియఁ ద్రిప్పి,
తంతిఁ, దంబుఱసుతి కాఁచు, ♦ తగనిబాధఁ
బట్టనే, నెంతజడమైన, ♦ బెడిసి కసలి
తెగిపడదె కంటిమీఁదను ♦ మొగముమీఁద?

ఇఁక నుపేక్షచేయుట యుచితము గాదు. పంచతంత్రకథలోని తోడేలు, "గొంతుక కడ్డుపడిన యెముక యూడఁ బెఱుకునప్పుడు నీ పెద్ద తలఁ గొఱుకకుండుటయే బహుమాన" మని చెప్పినది కాని ప్రాణరక్ష

కష్టమైనకొండ్ర దగొంతు కోయుకలేదు. ఈపుత్రుని రక్షించినవారిని దక్షిణమే భక్షించుచున్నాను. ఒకటి గాదు, రెండుఘోరహత్యలు! శిశుహత్య, సేవకహత్య! రెండు న్యాయవ్యాజాధిక్యము చూపిన మహానుభావుఁ డగుముక్తవర్మకే యుప్పనఁ గష్టనష్టములు? ఈయిలా పరిపాలన మేడిచిన ట్లున్నది? పాపకర్మలకు బహుమానములు! పుణ్యాత్ములకుఁ బూర్ణమైనవిపత్తులు! ఇఁక నాసంశయములు నిశ్శేషముగాఁ దీఱినవి. అనఁగాఁ బ్రజావాక్యములే యథార్థములు, గ్రంథోక్తులు కల్లలని స్థిరమైనది.

నాతావునకు మరల నేఁ బోకముందు నాలాతపుఁ గొయ్యతో వీనిబుజ్జ పగులఁగొట్టి పరితపించుచున్న చిత్తము నించుక చల్లార్చెదను. రెండు ప్రాణములకొకపాపిమైనఁ బుచ్చుకొనవలదా?

దొంగపోటుగాఁ గాక నాలుగుమాటలు మొగముముందఱ నని, చెప్పి, మఱి యాపని చేయుట మంచిది—వానిపే రుచ్చరించునంత మాత్రమునఁ బంచమహాపాతకములు పైఁబడునని భయ మగుచున్నది. ఓరీ! దారకా?

దా—చిత్తము. ఎంతసేపటికి నాక్యామ్మత మీవలి కూడిపడినది?

పా—చిత్తమా! ఛీ! ఛీ! నీచనిషాదబాలకా! గోముఖవ్యాఘ్రమా! పయోముఖవిషకుంభమా! సానుజనదుర్మారణపరాయణా!

సీ. ఎదురుగా వచ్చి నీ • పదములు గడిగి యా
తెలివచెలఁగుచ నో • త్తించెఁ గాదె
లోనికిఁ గొంపోయి • లోపము ల్గమియింపు
మని పెద్దపీటపై • నునిచెఁ గాదె
యుంచి సత్కారపఱా • కోపేతమృష్టాన్న
దధిదుగ్ధముల నిన్నుఁ • దనిపెఁ గాదె

యెవ్వరిఁ డీవన • లెట్టివో మాబిడ్డఁ
జూచి పొందని భక్తిఁ • జూపెఁ గాదె
గీ. శిశువు పిగతాను సైయుండఁ • బక్కు జారిఁ
జిక్కి పమదువు నీ వని • చెంతనున్న
సేవకుని, మంమకుని, నీకుఁ • ద్రోవఁ జూపఁ
బరమ దయఁ జూపి నీవెంటఁ • బంపెఁ గాదె?

అంతచేసినముక్తవర్మకు నీ వింతకఁడవై ద్రోహము గావించితిరా? పరమపాపి! పసిబిడ్డనా? సిద్ధుండై యున్నవానిఁ జంపినావా? నీ కన్యాయమంతయు నిట్లే యున్నది?

గీ. వార్ధకంబున గలిగిన • పాపనొకని
నున్నులను సుఖసుప్తిలో • నున్నవాని
నెట్లు చంపఁగ నీచేతు! • లెట్లు గొంతు
పిసిక యిరువురిలోఁ బుచ్చ • నెట్లు నావు.

అది చాలక క్రిందఁ బాతాళమువలె హోరుమని ప్రవహించుచుండు నేటిమీఁద కేసినయొక్క బ్రాఁకనైన గుంజుకొనుచుము జాగ్రత్త! జాగ్రత్త! యనుచు వెనుక నన్నుమనల నడిపించుచు డగ్గఱఁ బాప! మారుండుకు నందులో విసరి కూల్చి త్రోసితివి గదా? నిన్నుఁ దిట్టుటకుఁ దగినతిట్టు గ్రంథములలోను ఏనాటను లేదుగదా? మహాపాతకీ! కటకటా! పీనుఁగు చూచిన బిడ్డనికిఁ జిడకలును వచ్చినట్లు, నా కాదుష్కృత్యమిప్పటికిఁ గన్నులఁ గట్టినట్లున్నది!

గీ. మంమకుం డంమఁగూలి బు • టుకున మునిఁగి
మరలఁ దేలఁగ వానితో • నరిగె నెటకొ

వసిగఁ బాత్రమునేఁజు, క • ష్టఁ గొనినోటఁ
బరుగుపరుగునఁ బరువిడు • పాముపగిది.

నీవు చచ్చిపోయినపిదప నీనివాసమున కొక్రొత్తనరకము భగవంతుఁడు సృష్టింపవలెఁ గాని, యున్నరౌరవాదినరకములు చాలవురా? సర్వలోకకంటకా?

దా—స్వాంతకలుషములన్నియు వచోవమనములలోఁ బోయినవా? ఇంకనేమైన మిగిలినవా?

శా—ఇంక నొక్కటిమాత్రము మిగిలినది. ఈకత్తితో నీబుఱ్ఱ శతసహస్ర ఖండములుగాఁ బగులఁగొట్టుట. (చేతిలోని కత్తి యెత్తును).

దా—(నవ్వుచు)

ఆ. గాలి నడక, వహ్నిఁ • గాల్పంగ, నిసుకను
బిసికి ముద్దసేయ, • వీలుపడిన
నపుడు నన్నుఁ బావ • కా! నీదులాతాము
తోడ నెత్తిఁగొట్టి • దోర్వఁగలవు.

ఇ టొకసారి చూచి మఱి మాటలు రానిమ్ము.

శా—(ఆశ్చర్యముతో) ఓహో! ఓహో! ఓహోహో!

ఆ. అయుతసూర్యవిమ్య • దాభాసవ్యక్తప్ర
భాత్మకాంగసమితి, • యఖిలసుమసు
వాసనలను డెసలఁ • బఱపెడు; నీతఁ డె
వ్వండొ యెఱుఁగ, దార • కుండు గాఁడు.

దా—ఎఱుఁగలేకపోయిన నేఁ జెప్పెదను వినుము.

ఆ. తనకుఁ దక్కువైన • తనుధారులను జూచి
తానె ఘనుఁ డటంచు • ధరణి నరుఁడు

విఱ్ఱవీఁగు నితర • విష్టపములు జీవు
లధికమైన వున్న • వని యెఱుఁగక.

ఉన్నవా? లేవా? యన్నసందేహము నన్నుఁ జూచిననీకుండఁగూడదు.

ఆ. నీతపంబు చూచి • నీవినుతింపఁబైన
చరిత మరసి యెంతొ • సంతసించి
నిన్ను బాధపెట్టు • నిఖిలసంశయములు
వాపఁ దండ్రి నన్నుఁ • బంపినాఁడు.

శా—నాసంశయాకులాత్మను జక్కఁబఱచుటకు సర్వేశ్వరుఁడు దయతోఁ బంపినదేవదూతవా? నాయనా! నిన్ను నోటికి రానిమాటలాడి మహాపచారము చేసితిని. ఈనిందనము గాని, నీతల పగులఁగొట్టనెత్తినయీగొడ్డండముతో నాతలఁ బగులఁగొట్టుము. అంతే చేసినఁగాని యీమహాపాతకము పోదు. (మ్రొక్కును.)

దా—మ్రొక్కుఁ గొనుట కానొక్కఁడే యర్హుఁడు. మనమందఱము దేవదూతలమే! ఆత్మాధికభేద మన్న నేమి?

నీకిరవుగ భిన్నము చేయుట కిటకు రాలేదు. శిష్టసంశయవిచ్ఛిత్తికై వచ్చినాను. వచ్చినపని చేసికొనిపోయెదను. వృథాకాలవిలంబన మేల? మనప్రయాణములో జరిగినవిషయములందు నీకుఁ గలిగినసందేహములు నివర్తించినసర్వసందేహములు నివారితము లగును.

మొదటినుండి చివరకు రానా? చివరనుండి మొదటికిఁ బోనా?

శా—(నమస్కరించి) మీచిత్తమువచ్చినట్లు చేయుఁడు.

దా—నాబుఱ్ఱ బ్రద్దలుగొట్టింప నీచే నెత్తించినదుండుకవ్యవహారము ముందు చెప్పెదను.

ఆ. నేఁటిరాత్రి చోర • నికరముఁ గొంపోయి
ధర్మమూర్తి ముక్త • వర్మ యిల్లు

గుల్లచేసి వాని • నిల్లాలిఁ బొరిగొనఁ
దలఁచె దుష్టకుంతు • తపసిరాయ!
ఆ. కాన వానిఁ జంపి • కాపాడితిని వారి
ప్రాణములును గొప్ప • ధర్మ; మవ్వి
తలఁగిపోవ నెన్ని • దాత్మతత్త్వధర్మజ్ఞుల్
ధరను దలఁగి చనునొ • తలఁచి నావె?

పా—దుండగుఁ డట్టివాఁడని నాకిట్లు తెలియును మహాత్మా! కాని మునివృత్తిఁ గ్రహించి మేమునీతు నొచిన మీరు వానిచేత పుత్రరత్నముగాం తెలమతి విచారించినారు?

శా—అవని నాచే జరిగినట్లు నీకొకనికే తెలియును గాని యితరుల కాశిసు వొక యాశ్చర్యకరవ్యాధిచే మరణించినట్లు కనబడెను. నేఁ జంపుటవా రెఱింగినవారు జూచిరా? చూచకపోయినఁ గొట్టిరా? కొట్టకపోయినఁ దట్టతో గృహాము నుండి పొమ్మనిరా?
ఇఁక నానాగరకుందరుఁ డగుకుమారుని మడియించుటకు కారణము చెప్పెదను విను.
గీ. క్రోధమున పుట్టకము నెన్నెంటిలో • గొప్పభక్త
వరుఁ డౌను బరోపకారియౌ • వాఁడు మిడుపఁ
బాపధర్మంబులను భగ • వంతు మఱచి
ప్రాణములు నూనన్నైఁ బెట్టి • పాపమతిని.
గీ. ఎంతియధిక మాకాలఁదిఁ బు • తేషణంబు,
దేవు డు నందూరమై • పోవ్రచుండె;
నగ్నస్నయక సుఖముకా • పామకొలకు
బిడ్డయాస్తను నేఁ గొట్టి • వేయవలసె.

శా—అయ్యో! మహానుభావా! అపని నీచేతితోనే చేయవలసివచ్చెనా? అది యు సత్కార్యమేనా!

వా—పెద్దప్రశ్నయే వేసినావు, విను—
సీ. అన్ని కార్యంబుల • కాదికారణము స
ర్వేశుఁడే; యైన స • ల్లోకపడక
యాతఁడు సర్వభూ • తాళిచర్యలచేతఁ
దనసృష్టికృత్యంబు • లొనరుచుకొనుఁ;
బ్రబలద్వితీయకా • రణము లియ్యవి యని
చక్కఁగా నెఱుఁగుము • సంయమీంద్ర!
యిల నంనటను స్వతం • త్రులఁ జేసియును, దత్త
దఖిలకర్మావళి • నాత్మలోక
పాలనకు నతఁడనుకూల • పఱుచుకొనును.
సజ్జనులకృత్యములుఁ, గూరి • జారచోర
కృతము లౌదుష్క్రియ లేవు • సృష్టికార్య
ములకుఁ దోడ్పడి యుపయుక్త • ము లగునవియె.
అపని చేయుటకుఁ బరమాత్ముఁడు నన్నుఁ బనిముట్టుగా నుపయోగపఱచుకొన్నాఁడు.
ఈసృష్టిమర్మములెల్ల స్వచ్ఛమనోదర్పణములో స్పష్టముగాఁ బ్రతిబింబించి యగపడఁగలవు.

శా—ఆహా! ఈసృష్టినిర్వాహకార్య మెంతదుర్జ్ఞేయముగా నున్నది!

వా—పావకా!
ఉ. పామరుఁ డొక్కఁ డాత్మ్రిమునుఁ బాలనసేయఁ దెలంగెఱుంగఁ; డీ
భూమియు, నట్టిలోకములు, • భూమిని మించుననేక మండల

స్తోత్రము, లెల్ల జీవ్రంబుచు ♦ దృష్టిని బొందగనేలు నాపరం
ధాముని పాలన్నాకలన ♦ తత్త్వము వాంఛను పేఁడె ఖుంగునే?

—పరే! మహాత్మా! ఆకర్షణాంతుడు దేహాలు ఓర్వఁగోరదను. నా
గొంగి మెతుకులు పెట్టి యానాకి నడిపి చి తలపు గూర్చుచినలు జ్ఞా
గ్రోసరు దగుతపామం కు వారిత్న ఉచితమైన సత్పాత్ర యేల బహు
మానముగా నిచ్చితివి? అట్లే యుందల నాదరింపుమని చెప్పటకా?

——కాదు.

అన్న గాలవాటు చేయుఁగా ♦ నగ్నమునకు
నాది గంచిపాయస మిడు ♦ నష్టి వట్టి
పిసికిఁ బరో పకృతి వేస్తి ♦ బసిఁడిరవల
పాత్ర యిచితి నాతఁడ ♦ పాత్రుఁ డైన.

గీ. కించిదాతిథ్యకృతికె యీ ♦ కాంచన గణి
కలశ మిచ్చెను; బూన్నస ♦ కార్యమున కిఁ
కెంత ఫలమబ్బునో యని ♦ యిప్పు డాతఁ
డద్రికల్యాగమయ్యెఁ బు ♦ ణ్యరుచి మరగి.

కొందఱు గొట్టి కొందఱు పెట్టి పిల్లలపరిరంచుకొనుచుండెదరు జగ.
త్ర్యా యొకరి కష్టాలే నునలెనో యట్లు చేసి తనజగత్కుటుంబకార్యముల
నెరవేర్చుకొనును.

—మహాత్మా! అతిగొప్ప యశోభాగునివిక నా! అతనికు మనకు రాజభోగ
ములతో సత్యాతిథ్యకృత్యములు జరిగెనుగదా! అట్టివాని కేల నష్టము
గావించితివి? అతని యమూల్యపాత్ర మేల యపహరించితివి?

— ఆ. చిత్తశుద్ధిఁ బట్టి ♦ చేసినదానముల్
పరిగఁ జూచి ఫలమొ ♦ పంగుఁ దాని

యిావి రీతిఁ జూచి ♦ నైపెవేడబను చూచి
పొంగి యీశ్వరుఁడు ♦ మోసపోఁడు.

గీ. పరులస్తుతిఁ గోరి చేసి ♦ బిగదములకు
ఫలమును వెదచల్లెవి ♦ వేళహీనుఁ;
డతిథిసత్కృతులకు నవ ♦ శ్యంబువలయు
సాత్త్వికవి గ్రంత యటుఁ గాం ♦ చంగలేము.

ఆ. అందుచేత నాతఁ ♦ డెంతు ప్రాణము నెట్టు
కొనిమెలంగ దానిఁ ♦ గొనియెఁ దండ్రి!
దాని డంబమెల్లఁ ♦ దలఁగి యుక్తంబైన
దాన మిప్పుడు మిగిలెఁ ♦ దాపసేంద్ర!

కనుక, బాబా! యశోభాగునిదాతృత్వ మిప్పుడు స్వచ్ఛమైనధారద
తన్నిగాంభీర్యఁ బ్రవహించుచున్నది.

—మహానుభావా! నాసందేహములు పోయినవి. ఈయాశీర్వచనములు
గొని నాయపరాధము క్షమింపుఁడు.

నీవు చేసినయపరాధ మేమియు లేదు. చిత్తమునొప్పించినఁ గాని
చిత్తశాంతి కానేరదు. ఆత్మపరవాదేశన మంతరంగమునకుఁ గలిగినఁ
గాని ప్రబోధోదయము కాజాలదు.

అన్నిసందేహములింక నంతరించపడదు. అనుగ్రహసంశయ మొకటి తీర్పవల
యున్నది.

గీ. ఎల్లకర్మ లుద్రేకంబు ♦ లేవమున్న
సాయుగసు గడియారంబు ♦ చక్రఁ దిరుగ,
సృష్టియంత్రంబు నడపింప ♦ నీశ్వరుండు
సాయపడెనట్లు కొలకుడు ♦ సత్కృతులెల్ల.

దూరదృష్టితోఁ జూచుటను ఎంతదిరర్మ్యమైనది పూర్వ——

బుగ్గిచేసికొనెనో, యంతపశ్చాత్తప్తచిత్తుఁడై యిప్పుడు భక్తివైరాగ్య
ములతో శేషకాలము నీతో గడపుకొని సత్కృపను నొందుటకు నీగు
హద వేచియున్నాఁడు. భగవద్విలాస మెట్లున్నదో చూడు. పూ
ర్వమేకను నొకగుహలోఁ గాఁపురము చేయింపనిశ్చయించినది!

పా—ఆహా! ఎందుకోస మట్లు శ్రీహరి తలపెట్టినాఁడో యెవరి కెఱుక?

వా—మంచికనియే నిశ్చయముగా నమ్ముము.

ఆ. ప్రభువు నన్నునేల ♦ పంపెనో యిటకు నా
పనులు నిర్వహింపఁ ♦ బడియె నెల్లఁ;
జిత్తశాంతితోడఁ ♦ జెచ్చెర నీగుహ
కరిగి మనుము భక్తి ♦ గరిమ నింక.

నేనును బోయెదను. చిదానందా! యని పిలిచితివి గాదా! ఆపన్న
రక్షకుఁ డగు శ్రీసచ్చిదానందమూర్తిచే ననుజ్ఞాతుఁడై నీచిదానందగురు
వే బాలరూపమున వచ్చి మరల నిన్ను నిస్సంశయాత్మకుని జేసి వెళ్ళు
చున్నాఁడు. సుఖీభవ! (అంతర్హితుఁ డగును.)

పా—(చేతులు మోడ్చి)

గీ. వెట్టిసందేహములు మదిఁ ♦ బెట్టుకొనక
యీశు దృఢభక్తిఁ బ్రజలుభ ♦ జింత్రు గాక!
యేది యిష్టమొ నీకదె ♦ యీశ! చేయు
మనెడుమనుములనె యగుఁగాక ♦ ప్రార్థనములు.

క. వందన మానందాత్మక!
వందన మోచిత్స్వరూప! ♦ వందన మభవా!
వందనము భక్తకల్పక!
వందన మఖిలప్రపంచ ♦ పాలక! రామా!

END OF
TITLE